అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

కరీంనగర్
రాజన్న సిరిసిల్ల

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | గురువారం 15 ఆగస్టు 2024 | www.navatelangana.com



నవ వసంతాల విజయపతాక

తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రజల్లో ఎంతో ఆదరణ కలిగిన ప్రజాశక్తి దినపత్రిక నవతెలంగా ణగా అవతరించింది. కార్పొరేట్ లాంటి మేనేజ్‌మెంట్ కాకుండా ఏలాంటి లాభాపేక్ష లేకుండా పోరాటాలకు చిరునామా అయిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సొసైటీగా ఏర్పడి పీడిత ప్రజల పక్షాన నిలబడి వారి గొంతులను వినిపించేందుకు నడుం బిగించింది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం ఇక్కడ శాంతియుత పాలన కొనసాగేందుకు పత్రికలు దోహదం చేయాలనే కోణంలో ముందుకెళ్తున్నాము. సమతుల్యత పాటిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధానంలో కాకుండా వారిని చైతన్య పరుస్తూ పురోగమిస్తున్నాం. పత్రికలు పదవులు, అధికారం లేని పాలకులు అనే స్ఫూర్తితో సమగ్రాభి వృద్ధిని అందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలను నవతెలంగాణ అందుకుంది.

ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ.. పత్రిక పాఠకులు, సిబ్బంది, ఉద్యోగులు అందరికి శుభాకాంక్షలు...

సంకల్పమే విజయానికి వారధి

మనోధైర్యం, సాధిస్తామనే దృఢనిశ్చయం ఉంటే వైకల్యమూ అడ్డుకాదు

- నైపుణ్యంతో కూడిన అభ్యాసనం ఎంతో అవసరం
- డిగ్రీ అయినా, ఇంజినీరింగ్ అయినా అధ్యయనంతో విజ్ఞానం
- పట్టా ఒకటే కాదు.. పోటీ ప్రపంచాన్ని ఎదురీదాలి
- విద్యార్థుల్లో నిత్యఅధ్యయనం, సృజనాత్మకత పెంచుకోవాలి
- శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్.వరప్రసాద్
- 'నవతెలంగాణ'9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ

డాక్టర్ ఎమ్.వరప్రసాద్... ప్రస్తుతం శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారీయన. చిన్నతనంలోనే కంటిచూపు మందగించినా ఆయన సంకల్పమే తన వైకల్యాన్ని జయించి మరీ యూనివర్సిటీ బాధ్యతలు చూసే స్థాయికి తెచ్చింది. పుట్టింది మారుమూల గ్రామం అయినా సరస్వతీపుత్రుడిగా పాఠశాల నుంచి పీహెచ్‌డీ స్థాయివరకూ గురువులచేత శభాష్ అనిపించుకుంటూ అన్ని స్థాయిల్లోనూ మంచి మార్కులూ సాధిస్తూ వచ్చారు. తన కెరీర్‌లో అధ్యాపక వృత్తిని ఎంచుకుని జూనియన్ లెక్చరర్‌గా ప్రస్థానాన్ని ప్రారంభించి వివిధ ప్రాంతాలు, యూనివర్సిటీల్లో పని చేసి చివరగా ఇక్కడి వర్సిటీ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టారు. 'నా అనుభవంలో నాలా ఏదో ఒక వైకల్యం ఉన్న ఎందరో.. అనేక రంగాల్లో రాణిస్తున్న వారిని చూశాను. అలాంటిది అన్ని అవయవాలూ సరిగా ఉండి చదువులోనూ, జీవితంలోనూ వెనుకబడుతున్న వారిని చూస్తుంటే బాధగా ఉంటుంది' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నేటి తరానికి మనోధైర్యం, ఏదైనా సాధిస్తామనే సంకల్ప ఉంటేచాలని చెబుతున్న డాక్టర్ వరప్రసాద్‌తో 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ...

- బండోజు శ్రీకాంత్, నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి



నవతెలంగాణ : మీ బాల్యం, విద్యాభ్యాసం ఎక్కడెక్కడ సాగింది?

రిజిస్ట్రార్ : మా స్వగ్రామం పాత కరీంనగర్ జిల్లా పరిధిలోని కోహెడ మండలం రామచంద్రాపూర్. అక్కడే పాఠశాల విద్యను ప్రారంభించిన నేను కరీంనగర్ సెయింట్‌జాన్స్ స్కూల్‌లో పదోతరగతి వరకు, ఇంటర్మీడియెట్ ఏపీజేఆర్‌సీ నాగర్జునసాగర్, నిజాంకాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ, జేఎన్‌టీయూలో ఎమ్‌ఫిల్ పూర్తి చేశాను. ఆర్టీసీపై ఉస్మానియా వర్సిటీలో పీహెచ్‌డీ చేశాను. ఉస్మానియా యూనివర్సిటీలోనే సెకండ్ ర్యాంక్ సాధిచాను. నాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నవతెలంగాణ : మీ కంటిచూపు సమస్య ఎప్పుడూ అడ్డుకాలేదా?

రిజిస్ట్రార్ : నా కంటి చూపు సమస్య ఇప్పటిది కాదు. నా చిన్నతనం నుంచే ఉంది. అయినా ఎనాడూ నా వైకల్యాన్ని చూసుకుని బాధపడలేదు. పాఠశాల నుంచి డిగ్రీ, పీజీ ఆపై పీహెచ్‌డీ వరకూ నా శక్తిమేర అన్ని పుస్తకాలూ చదివేవాడిని. అధ్యయనం చేసేవాడిని. చదువుపట్ల ఇష్టం, ఏదైనా సాధించాలన్న సంకల్పం, మా తల్లిదండ్రుల ప్రోత్సాహం నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. ముఖ్యంగా ఎస్ఆర్ఆర్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పని చేసి స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌గా ఉద్యోగ విమరణ పొందిన నా తండ్రి మంతెన శంకరయ్య నా కెరీర్‌లో ఎలాంటి అడ్డంకులు వచ్చినా బాసటగా నిలిచారు.

నవతెలంగాణ : ప్రస్తుతం రిజిస్ట్రార్ వరకు మీ ఉద్యోగ ప్రస్థానం..?

రిజిస్ట్రార్ : 2002లో నేను కరీంనగర్ ఆర్ట్స్ కాలేజీలో జూనియన్ లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరాను. 2004లోనే విజయనగరంలోని శృంగవరంకోట డిగ్రీకాలేజీలో అధ్యాపకునిగా చేశాను. అక్కడి నుంచి హైదరాబాద్ సిటీ కాలేజీలో 2006-07వరకు తరువాత 2007లో కాకతీయ యూనివర్సిటీ పీజీ సెంటర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరాను. తరువాత 2008లో ఇక్కడిశాతవాహన యూనివర్సిటీకి వచ్చాను. తరువాత 2009లో వర్సిటీ ప్రిన్సిపాల్‌గా 2017వరకూ పని చేశాను. ప్రస్తుతం రిజిస్ట్రార్‌గా 2021 నుంచి వ్యవహరిస్తున్నాను. మధ్యలో 2018లో ఎకనామిక్ కోఆర్డినేటర్‌గా, 2019లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గానూ పని చేశాను.

నవతెలంగాణ: యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా చేసిన కృషి?

రిజిస్ట్రార్ : శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి కోసం నిరంతరం పరితపిస్తుంటాను. నా హయంలోనే వర్సిటీకి 12(బీ) రావడం ఆనందంగా ఉంది. ముఖ్యంగా ఈ యూనివర్సిటీకి యూజీసీ కోసం 2013లో పదిరోజులపాటు వర్క్‌షాప్ నిర్వహించి మరీ తన సహచర ఉద్యోగుల సహకారంతో ఢిల్లీ నుంచి ఐసీఎఫ్ఆర్ఎస్ఆర్ ఫండ్స్ తీసుకురాగలిగాను. ఇక యూనివర్సిటీ పరిధిలో కొత్త కోర్సుల ప్రవేశం, విద్యార్థుల్లో నైపుణ్య వెలికితీత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. యూనివర్సిటీ పరిధిలో

నవతెలంగాణ: ప్రస్తుతం వర్సిటీ పరిధిలో కాలేజీలు, ఉన్నత విద్య పరిస్థితి ఎలా ఉంది.

రిజిస్ట్రార్ : యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ, ప్రయివేటు పరిధిలోని అండర్‌గ్రాడ్యుయేట్ కాలేజీలు 93, పోస్ట్‌గ్రాడ్యుయేట్ కాలేజీలు 40, బీఈడీ కాలేజీలు 23, ఎంబీఏ కాలేజీలు10, లా, బీఫార్మసీ కాలేజీలు రెండు చొప్పున, ఎమ్ఈడీ, ఎంసీఏ, ఎం.ఫార్మసీ, బీపీఈడీ, హెటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలు ఒక్కొటి చొప్పున ఉన్నాయి. ప్రస్తుత కాలంలో కమర్షియల్, ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలు తగ్గాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్న కోర్సుల్లోనే విద్యార్థులు చేరుతున్నారు. మరోవైపు ఇంటర్మీడియెట్ తరువాత సింహభాగం పిల్లలు ఇంజినీరింగ్ కోర్సులవైపే వెళ్తున్నారు. అక్కడక్కడా డ్రాప్‌ఔట్, ఏదైనా పట్టా ఉండాలని భావించే వారు సహా ఆర్థిక, సామాజిక పరిస్థితులు అడ్డుగా వచ్చిన వారే ఎక్కువగా డిగ్రీ కోర్సుల్లో చేరుతున్నారు. వీరంతా డిగ్రీ కోర్సులనూ సకాలంలో, క్రమశిక్షణతో ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరంఉంది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎంచుకున్న ఏ కోర్సు అయినా నిరంతర, లోతైన అధ్యయనం ఎంతో అసవరం, రోజువారీగా కాలేజీకిహాజరవుతూనే అధ్యాపకుల బోధనతోపాటు రిఫరెన్స్ పుస్తకాలను చదవాలి. . ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్‌లో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా వృద్ధి చేసుకోవాలి.

ఇచ్చేది రూ.698కోట్లు వచ్చేది రూ.700కోట్లు..

- దేశంలోనే ఏకైక విద్యుత్తు సహకార సంస్థ సెస్
- నవతెలంగాణతో సెస్ చైర్మన్ ఇంటర్వ్యూ

నవతెలంగాణ - సిరిసిల్ల



దేశంలోనే తెలంగాణ ప్రాంతంలో ఏకైక విద్యుత్ సహకార సంస్థ సిరిసిల్లలో ఉంది. ఈ సంస్థ గతంలో లాభాల బాటలోనే ఉండేది. ప్రస్తుతం నష్టాల బాటలో నడుస్తున్న సెస్‌పై నవ తెలంగాణ సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతో ఇంటర్వ్యూ చేసింది. దీంట్లో భాగంగా ఆయన మాట్లాడుతూ గతంలో 2007నుంచి 2010వరకు నేను ఈ సెస్ సంస్థకు చైర్మన్ గా ఉన్న సమయంలో ఎన్పీడీసీఈఎల్‌కు ప్రతినెల విద్యుత్ బిల్లు చెల్లించడం జరిగింది. ప్రస్తుతం మాత్రం 2021 కి సంబంధించిన విద్యుత్ బిల్‌ను ఎన్పీడీసీఈఎల్‌కు చెల్లిస్తున్నాం. సెస్ సంస్థ 698కోట్లు బకాయి ఉన్నట్లు చూపిస్తున్నారు. కానీ మాకు ప్రభుత్వం నుంచి వినియోగదారుల నుంచి 700 కోట్లు రావాల్సి ఉంది. ట్రాన్స్ కో తో చర్చించి మూడు రూపాయలు టారిఫ్ చేయాలని కోరడం జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు నవతెలంగాణతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడగా వెల్లడించిన వివరాలు..

సెస్ పరిధిలో లైన్ లాస్ ను మీరు ఎలా అధిగమిస్తారు.

లైన్ లాస్ 15 నుంచి 20 లోపు ఉంది పది లోపు తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేసాం. వర్క్ ఆర్డర్లు గత పాలకవర్గం కు సంబంధించినవి 2023 జనవరి లో బాధ్యతలు తాము స్వీకరించగా 82 కోట్ల నిధులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయలేదు. మా పాలకవర్గం వచ్చిన ఏడాదిలోనే 20 కోట్ల వర్క్ ఆర్డర్లను క్లోజ్ చేయడం జరిగింది .వర్క్ ఆర్డర్లు క్లోజ్ చేయకపోవడానికి ప్రధానంగా అప్పటి పాలకవర్గం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే అని చెప్పవచ్చు. కానీ ఎలాంటి అవకతవకలు మాత్రం జరగలేదు. తాము బాధ్యతలు తీసుకోక ముందు 10 కోట్ల డిమాండ్ మాత్రమే ఉండేది. ఈ ఏడాదిలోనే ఆ డిమాండ్ ను 20 కోట్లకు తీసుకురావడం జరిగింది. పైలెట్ ప్రాజెక్టుగా తంగళ్ళపల్లి ఇల్లంతకుంట మండలాలను తీసుకోవడం జరిగింది.

గతంలో ఎన్పీడీసీఈఎల్ కు ప్రతి నెల విద్యుత్తు చార్జ్ చెల్లించేవారు. మీరు ఎందుకు బకాయి ఉన్నారు.

ఎన్‌పీడీసీఈఎల్‌కు సంస్థ 400కోట్లు బకాయి ఉంది వాస్తవమే. కానీ ఇది గత పాలకవర్గంలో బకాయి మాత్రమే. దానికి 298కోట్లు సర్ చార్జ్ వేశారు. 698కోట్లు బకాయి ఉన్నట్లు చూపిస్తున్నారు. సెస్ సంస్థకు 700కోట్లు రావాల్సి ఉంది. ట్రాన్స్‌కోతో చర్చించి మూడు రూపాయల చార్జీ చేయాలని కోరడం జరిగింది. విద్యుత్ యూనిట్ దర పెరగడానికి కారణం ప్రధానంగా 2018లో అప్పటి ఎండి కుట్రపూరితమైన ఆలోచన అని చెప్పవచ్చు. అతను డిస్కంలో కలిపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు తయారు చేసి తెలంగాణ ఎలక్ట్రిసిటీ నియంత్రణ మండలికి పంపించాడు. గతంలో 90పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వారం ఆయన వల్ల ప్రస్తుతం 4.84పైసలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో 3.96పైసలు యూనిట్కు పెరిగింది.

ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి విద్యుత్ బకాయిలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారు.

ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోంది. దాంట్లో భాగంగానే వారికి సంబంధించిన బకాయిలు వసూలు చేయడం ఆపేయడం జరిగింది. విద్యుత్ బకాయిలు పెరగడానికి మా పాలకవర్గం వైఫల్యం కాదు. గతంలో నేను 2007 నుంచి 2010 వరకు చైర్మన్ గా ఉన్న సమయంలో ఎన్పిడిసిఈఎల్‌కు అడ్వాన్స్‌గా విద్యుత్ బిల్లులు చెల్లించే వారం మధ్యలో వచ్చిన పాలకవర్గం పూర్తి నిర్లక్ష్యం వహించడంతో విద్యుత్ బకాయలు పెరిగిపోయాయి. ప్రస్తుతం 2021 సంవత్సరానికి సంబంధించిన బిల్లులు కడుతున్నాం. సిరిసిల్ల వేములవాడ ప్రాంతాల్లో విద్యుత్తు చౌర్యంతో పాటు బకాయిలు ఎక్కువగా ఉన్నాయి. విద్యుత్ సిబ్బంది వినియోగదారులతో మాట్లాడుతూ బకాయిలు కట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 80 కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. ప్రధానంగా సిరిసిల్లలో ఎస్ఎస్ఐ యూనిట్లు కేటగిరి మూడులో ఉండాలి. కానీ కేటగిరి నాలుగులో నడుస్తున్నాయి.

సెస్ పరిధిలో విద్యుత్ అంతరాయం బాగా పెరిగిపోయింది.

ప్రధానంగా విద్యుత్ వైర్ల కింద హరితహారం మొక్కలు నాటారు. అవి చెట్లుగా పెరిగి విద్యుత్ తీగల తగిలి అనేకసార్లు విద్యుత్ అంతరాయం కలుగుతున్నది. ప్రధానంగా 20ఏళ్ల కింది కండక్టర్లు ఉన్నాయి. వాటిని తొలగించి కొత్తవి వేస్తున్నాం. అండర్ గ్రౌండ్ కేబుల్ వేయడానికి గతంలో ప్రతిపాదనలు వచ్చాయి ప్రస్తుతం అవి ఆగిపోయాయి. అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తే విద్యుత్ అంతరాయం ఉండదు. పాలకవర్గం ఐకమత్యంగా సెస్ అభివృద్ధి కోసం పని చేస్తుంది. కొంతమంది అధికారులు విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిని గాడిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది అయినా వినని వారిపై శాఖాపరమైన చర్యలు తప్ప తప్పడం లేదు.

సెస్ స్టోర్ కు సంబంధించి స్థలం ప్రభుత్వానికి ఎందుకు ఇచ్చారు.

సెస్ స్టోర్‌కు సంబంధించిన స్థలం అప్పటి పాలకులు ఎలా ప్రభుత్వానికి ఇచ్చారో నాకు తెలియదు. కానీ ప్రస్తుతం సెస్ స్టోర్ కోసం స్థలం అద్దెకు తీసుకోవడం జరిగింది. ప్రతి నెలా రూ.80వేల అద్దె చెల్లిస్తున్నాం. ఇది అదనపు భారంగా మారింది. ప్రస్తుతం ప్రభుత్వానికి ఐదెకరాల భూమి ఇవ్వాలని విన్నపం చేయడం జరిగింది. సెస్ పరిధిలోని రుద్రంగి వేములవాడ అర్బన్ తంగళ్ళపల్లి ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలాల్లో 15 గుంటల స్థలం ఇస్తే సెస్ భవనాలు నిర్మాణం చేస్తాం. ప్రభుత్వ విప్ తో పాటు వివిధ మండలాల పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలను 15 నుంచి 18 సబ్ స్టేషన్‌లు అవసరమని చెప్పడం జరిగింది. ఇక వారసత్వ ఉద్యోగాలు మా పాలకవర్గం హయాంలో మరిచిపోవాలి. 2014 నుంచి 2022 నవంబర్ వరకు అక్రమంగా నియామకాలు జరిగాయి. రూల్స్ కు విరుద్ధంగా వచ్చిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం మాత్రం హెల్పర్ నుంచి ఏఈ వరకు జూనియర్ అసిస్టెంట్ నుంచి జేఏవో వరకు 95శాతం నోటిఫికేషన్ వేసి పారదర్శకంగా నియామకాలు జరుపుతాం. పాలకవర్గం మాత్రం ఉద్యోగాలు ఇవ్వదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్ వేయడం జరుగుతుంది.



సూట్‌కేస్ లగేజీతో వచ్చా..
వెళ్లేప్పుడూ అలాగే వెళ్తా..

ప్రలోభాలు, ఒత్తిళ్లను పట్టించుకోను.. ఏ స్థాయి వారైనా నేరం చేస్తే శిక్ష తప్పదు

- అక్రమాలను ఉపేక్షించేది లేదు.. చట్టం దృష్టిలో నేరస్తులందరూ సమానమే...!
- భూకబ్జా, ఆక్రమణలపై ఇప్పటికే మోపిన ఉక్కుపాదం కొనసాగుతోంది..
- ప్రత్యేక 'సిట్' ఏర్పాటుతో బాధితులకు న్యాయం చేకూర్చుతున్నాం
- సైబర్ నేరాలపైనా దృష్టిసారించి రూ.కోటిన్నరకుపైగా బాధితులకు తిరిగి ఇప్పించాం
- డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్ సెల్ ఏర్పాటు
- నార్కోటిక్ జాగిలం(లియో)తో ముమ్మరంగా తనిఖీలు
- స్పెషల్‌టాస్క్‌ఫోర్సుతో ఇసుక, పీడీఎస్‌రైస్ అక్రమరవాణా నియంత్రణ
- కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి

అభిషేక్ మహంతి ఐపీఎస్.. ఇప్పుడీ పేరు కరీంనగర్ జిల్లాలో తెలియనివారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అసెంబ్లీ ఎన్నికల సమంలో కరీంనగర్ పోలీసు కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఈయన ఎన్నికల క్రుతువును విజయవంతంగా నిర్వహించి అనంతరం జిల్లాలో నేరాల నియంత్రణపై తనదైన ముద్ర వేశారు. నకిలీ డాక్యూమెంట్లతో భూమి, ఇంటి ఆక్రమణలకు పాల్పడుతూ, అడ్డువచ్చినవారిపై దాడులు, బెదిరింపులతో బడా నేతల అండదండలతో ఓ నేర సామ్రాజ్యాన్ని సాగించిన భూకబ్జాదారులపై ఉక్కుపాదాన్ని మోపారు. ఏ స్థాయివారినీ వదలకుండా ఎలాంటి ప్రలోభాలు, ఒత్తిళ్లకూ తలొగ్గకుండా ఏకంగా పదుల సంఖ్యలో వైట్‌కాలర్ నేతలను కటకటాలకు పంపించారు. మరోవైపు డ్రగ్స్, సైబర్‌నేరాలపై ప్రత్యేక దృష్టిసారించి సిబ్బంది కొరత ఉన్నా.. శక్తిమేర తనదైన పంథాలో శాంతిభద్రతల బాధ్యతలు నెరవేరుస్తున్నారు. 'నేను రెండు సూట్‌కేసుల దుస్తులతో ఇక్కడికి వచ్చాను. వెళ్లేప్పుడూ వాటితోనే వెళ్తాను. నేరం చేస్తే.. ఏ స్థాయివారినైనా చట్టం పరిధిలో వదిలే ప్రసక్తేలేదు. ఎలాంటి అక్రమాలనూ ఉపేక్షించేది లేదు' అని యంగ్ అండ్ డైనమిక్ ఆఫీసర్ అభిషేక్ మహంతి 'నవతెలంగాణ' 9వ వార్షికోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ విశేషాలివి....

- బండోజు శ్రీకాంత్, నవతెలంగాణ- కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ : భూకబ్జా, ఆక్రమణదారులపై మీరు మోపిన ఉక్కుపాదంతో ధైర్యంగా స్టేషన్‌మెట్లెక్కుతున్న బాధితుల నుంచి ఫిర్యాదులు పెరుగుతున్నాయి. వాటిని ఎలా పరిష్కరిస్తున్నారు?

సీపీ : భూకబ్జా, ఆక్రమణదారులపై ఇప్పటికే ఉక్కుపాదం మోపాం. నకిలీ డాక్యూమెంట్లు, ఫేక్ రిజిస్ట్రర్లతో అమాయకులపై దాడులు చేసి మరీ వారి ఆస్తులు కాజేయాలని చూసిన కేసులు జిల్లాలో పెద్దఎత్తునే ఉన్నాయి. కమిషనరేట్ నుంచి తాము చేపట్టిన చర్యల్లో పలుకుబడి, పేరుమోసిన నేరస్తులనే కటకటాలకు పంపించాం. దీంతో బాధితులు ధైర్యంగా స్టేషన్‌కు వస్తున్నారు. వారి ఫిర్యాదుల సంఖ్య కూడా పెరిగింది. అయినప్పటికీ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'సిట్' కార్యాలయంలో అధికారులు ప్రతి ఫిర్యాదుపైనా సమగ్రంగా దర్యాప్తు చేస్తూ నివేదికలు తయారు చేస్తున్నారు. వాటి ఆధారంగా ఒక్కో కేసులో నిందితులను రిమాండ్ చేస్తూ పురోగతి సాధిస్తున్నాం. బాధితులకు న్యాయం చేకూర్చుతున్నాం. ఇదే సమయంలో రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ద్వారా వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు సైతం ఓపెన్ చేస్తున్నాం.

నవతెలంగాణ : ఇటీవల సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో చేపట్టిన చర్యలు ఏమిటి?

సీపీ : సైబర్ నేరాల నియంత్రణకు పోలీస్ స్టేషన్ల వారీగా సైబర్ వారియర్‌లను నియమించాము. సంబంధిత పోలీస్ స్టేషన్లో సైబర్ నేరం జరిగిందని తెలిసిన వెంటనే వారు స్పందిస్తారు. బాధితులకు సహకరించి 1930కి, ఎన్‌సిఆర్‌బి పోర్టల్‌కి సమాచారం అందిస్తారు. అకనాలెడ్జ్‌ని పొందిన వెంటనే దాని ఆధారంగా పోగొట్టుకున్న సొత్తును తిరిగి తెప్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే జిల్లాలో బ్యాంకు ఖాతాల్లో పోగొట్టుకున్న సుమారు రూ.కోటిన్నరకుపైగా తిరిగి బాధితులకు ఇప్పించగలిగాము.

నవతెలంగాణ : డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలు?

సీపీ : డ్రగ్స్ నియంత్రణ కోసం కరీంనగర్ కమిషనరేట్‌లో నార్కోటిక్ సెల్‌ను ఏర్పాటు చేశాం. నార్కోటిక్ జాగిలం (లియో)ను ప్రత్యేక శిక్షణానంతరం జిల్లాకు తీసుకొచ్చి తనిఖీలు కూడా చేపడుతున్నాం. ఇప్పటికే కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో బస్టాండ్ లోని పార్సెల్ ఆఫీసు,కిరాణా షాపులలో, పాన్ షాప్, హాస్టల్స్, అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి తనిఖీలు చేశాం. ఈ కేసుల్లో దొరికిన సమాచారంతో లోతుగా విచారణ చేసి డ్రగ్స్ విక్రయమూలాలను చేధిస్తూ కట్టడి చేయగలుతున్నాం. ఈ తనిఖీలు ఇక మీదట నిరంతరం కొనసాగుతాయి. పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవు. ఎవరైనా వ్యక్తుల వద్దగానీ, పాన్ షాప్, కిరణాదుకాణాలు, ఇతర మార్గాల్లో నిషేధిత గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే ప్రజలు తమవంతు భాద్యతగా వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకి సమాచారమివ్వాలి.


డ్రగ్స్ మూలాలు గుర్తించేందుకు కరీంనగర్ బస్టాండ్‌లో నార్కోటిక్ జాగిలం (లియో)తో తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ : పోలీసు స్టేషన్ల పనితీరు.. మీ పర్యవేక్షణ?..

సీపీ : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నెలవారీగా నేర సమీక్ష నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా ఈ సమీక్షల్లో అధికారులంతా విసిబుల్ పోలీసింగ్‌కి ప్రాముఖ్యత పెంచాము. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ స్థాయి మొదలు నగరంలో వార్డుల సందర్శనలు పెంచుతున్నాం. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూనే ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా దిశానిర్దేశనం చేస్తున్నాం. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం. ఇదే సమయంలో నూతన క్రిమినల్ చట్టాల అమలుపై ప్రతి అధికారి ప్రత్యేక శ్రద్ధతో, సమస్యలకు తదనుగుణంగా కేసులు నమోదు చేసి వాటిని అమలు పరిచే కృషి చేస్తున్నాం. ఘటనకు అనుకూలంగా నమోదు చేసే సెక్షన్ల విషయంలో సందేహాల నివృత్తి కోసం సీఐడీ విభాగ ఆధీనంలో ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెల్ ఏర్పాటు చేశాం. ప్రధానంగా ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, పేకాటస్థావరాల గుర్తింపు వంటి కేసుల్లో మరింత నిఘా పెంచాం. ఇప్పటికే కొంత తగ్గుముఖమూ పట్టింది.

నవతెలంగాణ : మహిళలపై నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలు ?


సీపీ : జిల్లాలో మహిళలపై నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఈవ్‌టీజింగ్, లైంగికదాడులు, వారిని కించపరుస్తూ నేరాలకు పాల్పడుతున్న వారిని వదిలిపెట్టడం లేదు. ఉమెన్స్ సేఫ్టీవింగ్ రూపొందిన టీసేఫ్ సహా కమిషనరేట్ పరిధిలోని షీ టీం బృందం ఎక్కడైనా మహిళలు, యువతులు ఇబ్బంది పడుతున్నట్టు సమాచారం రాగానే స్పందిస్తున్నారు. మహిళలపై దాడుల నివారణ, వారి భద్రత వంటి విషయాల్లో షీ టీం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి బెదిరింపులకూ భయపడవద్దని పలు అవెర్నెస్ ప్రోగ్రామ్స్‌ను నిర్వహిస్తున్నారు.


తనిఖీల్లో భాగంగా ఎన్నికల విధుల్లో సీపీ అభిషేక్ మహంతి సహా సిబ్బంది (ఫైల్ ఫొటో)

మహంతి ఫ్యామిలీలో ఐపీఎస్‌లు ఎక్కువే!



కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి తండ్రి అజిత్ కుమార్ మహంతి (ఏకే మహంతి) 1975 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఇక అభిషేక్ మహంతి సోదరుడు అవినాష్ మహంతి కూడా 2005 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఈయన ప్రస్తుతం సైబరాబాద్‌లో పరిపాలన విభాగం సంయుక్త పోలీసు కమిషనర్‌గా ఉన్నారు.ఈయన 2018లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కొడంగల్‌లోని రేవంత్ ఇంటిపై పోలీసులు చేసిన దాడి తీవ్ర వివాదాస్పదమైంది. దీన్ని సీరియస్‌గా తీసుకున్న ఎన్నికల సంఘం వికారాబాద్ ఎస్పీ అన్నపూర్ణపై బదిలీ వేటు వేసింది. ఆ స్థానంలో నగర నేర పరిశోధన విభాగంలో (సీసీఎస్) డీసీపీగా పనిచేస్తున్న అవినాష్ మహంతిని నియమించింది. ఎన్నికల క్రతువును విజయవంతంగా పూర్తి చేసిన ఆయన సీసీఎస్‌కే తిరిగి వచ్చారు. ఇక అజిత్‌కుమార్ మహంతి మామ (భార్యతండ్రి) దామోదర్ చోట్రాయ్ తొలి సివిల్ సర్వీసెస్ బ్యాచ్ అయిన 1948 బ్యాచ్ ఒడిషా కేడర్ అధికారిగా పని చేసి తరువాత కాలంలో డీజీపీగా ఉద్యోగ విరమణ చేశారు. అజిత్‌కుమార్ మహంతి బావమరిది పీకే సేనాపతి కూడా 1967 బ్యాచ్ ఐపీఎస్ అధికారియే. ఈయన ఒడిషా కేడర్‌లోనే డీజీపీగా రిటైర్ అయ్యారు. ఇలా తండ్రి, సోదరుడు సహా తండ్రికి సంబంధించిన మామ, బావమరిది కూడా ఐపీఎస్ అధికారులే కావడం మహంతి ఫ్యామిలీలో ఐపీఎస్‌ల సంఖ్య ఎక్కువనే చెప్పవచ్చు.



ముస్తాబాద్ సహకార సంఘం సూపర్

: ముస్తాబాద్ సహకార సంఘం చైర్మన్ రాజేందర్ రెడ్డి



రైతులకు సేవలు అందించడంలో అన్ని రకాలుగా ముస్తాబాద్ సహకార సంఘం ముందు ఉన్నది. సహకార బ్యాంకులో 882 మంది ఉండగా 450మంది రైతులకు మూడు కోట్లకు పైగా రుణమాఫీ అయినట్లు చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి తెలిపారు. రైతులకు వ్యవసాయానికి, కొత్త గహాలు నిర్మించుకోవడానికి, బంగారు ఆభరణాలకు, నూతన వాహనాల కొనుగోలుకు తక్కువ వడ్డీకి రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. సహకార సంఘంలో సీఈవో భార్గవ్ రెడ్డి, సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు డైరెక్టర్లు సిబ్బంది బాధ్యతగా పనిచేస్తున్నారన్నారు. అందుకే ఈ సహకార సంఘం లాభాలలో నడుస్తున్నదని తెలిపారు.

అక్షరాయుధంతో అలుపెరుగని పోరు..



తెలంగాణ ప్రజల ఆదరణ చూరగొన్న ప్రజల పత్రిక నవతెలంగాణ. తొమ్మిదోవ వసంతంలోకి ప్రవేశించిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు . ప్రజలకోసం నిరంతరం అక్షరాయుధంతో అలుపెరుగని పోరాటం చేస్తుంది. నవతెలంగాణ పత్రిక ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్యం చేస్తుంది.

– మ్యాకల రవి, మాజీ జెడ్పీటీసీ, వేములవాడ అర్బన్ మండలం

అనుదినం జనస్వరం నవతెలంగాణ



అనుదినం జనస్వరంగా అనేక రకాల విషయాలను సేకరించి ఎప్పటికప్పుడు ప్రజలకు చెరవేయడంలో నవతెలంగాణ కీలక పాత్ర పోషిస్తుంది. నూతన ఒరవడితో ప్రజల పక్షాన నిలబడి పేదల అక్షరంగా నిలుస్తోన్న నవ తెలంగాణకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

– వెంకటేశ్వర్లు సీఐ,చందుర్తి

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి
- హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి
- నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

నవతెలంగాణ - జమ్మికుంట

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసు శాఖ పనిచేస్తుంది. డివిజన్‌లో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా ఆయనతో ప్రత్యేక ఇంటర్వ్యూ.



నవతెలంగాణ: మీ పరిధిలో ఎన్ని మండలాలు ఉన్నాయి?

ఏసీపీ : హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, కేశవపట్నం మండలాలు ఉన్నాయి.

నవతెలంగాణ: శాంతిభద్రతల గురించి

ఏసీపీ : శాంతిభద్రతలు పరిరక్షణే ధ్యేయంగా తమ పోలీసులు 24 గంటలు పనిచేస్తున్నారు.

నవతెలంగాణ: ఎక్కువగా ఎలాంటి కేసులు వస్తున్నాయి ?

ఏసీపీ : భూ వివాదాలు, భార్యాభర్తల గొడవలు, అప్పులు తిరిగి చెల్లించడం లేదని, తల్లిదండ్రులకు తిండి పెట్టడం లేదని, కొట్టుకున్న పంచాయితీలు.

నవతెలంగాణ: రేషన్ బియ్యం అక్రమ రవాణా, విక్రయాలపై చర్యలు?

ఏసీపీ: తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రజలకు ఒక్కొక్కరికి ఆరు కిలోలు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుంది. కొంతమంది రేషన్ షాపు వారు, మరి కొంతమంది ప్రజలు కిలో బియ్యాన్ని 10 నుండి 12రూపాయలకు అమ్ముతున్నారని ప్రచారం ఉంది. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే వారిని పోలీసులు పట్టుకుంటున్నారు. ఇంకా నిఘా కూడా పెంచుతాం.

నవతెలంగాణ : గంజాయి, మాదకద్రవ్యాలను స్కూల్ లెవెల్ నుండే విద్యార్థులు, యువత వాడుతున్నారని ప్రచారం ఉంది. నివారణకు చర్యలు?

ఏసీపీ : కొంతమంది డబ్బు సంపాదనే ధ్యేయంగా విద్యార్థులకు, యువతకు గంజాయిని అలవాటు చేస్తున్నారు. అటువంటి వారిపై నిఘా పెట్టి ఇప్పటికే కొంతమందిని పట్టుకున్నాం. ఇంకా అలాంటి వారిని పట్టుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం. అలాగే డ్రగ్స్ వల్ల కలిగే నష్టాల గురించి పాఠశాలలు, కళాశాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

నవతెలంగాణ : ఇండ్లు, దేవాలయాల్లో దొంగతనాలపై

ఏసీపీ : అలాంటి దొంగలను కూడా పట్టుకున్నాము. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఒక సీసీ కెమెరా 30 మంది పోలీసులతో సమానం. సీసీ కెమెరా ఉంటే దొంగలను పట్టుకోవడం ఈజీగా ఉంటుంది.

నవతెలంగాణ: జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల్లో రోడ్లపై వాహనాలు పెట్టడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మీరేమంటారు?

ఏసీపీ : రోడ్లపై ఇష్టము వచ్చినట్లు వాహనాలు పెట్టరాదు. అటువంటి వాహనాలను స్టేషన్‌కు తీసుకువచ్చి ఫైన్ వేస్తాం.

నవతెలంగాణ: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు?

ఏసీపీ: త్రిబుల్ రైడ్, హెవీ స్పీడ్‌గా వెళ్లేటువంటి వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌లో పెట్టి అవగాహన కల్పించాం. ఇక ముందు ఆ విధంగా చేస్తే కేసులు నమోదు చేస్తాం. మైనర్స్‌కి వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఇప్పటికే పలుమార్లు అవగాహన కల్పించాం.

నవతెలంగాణ: నెంబరు లేని వాహనాల గురించి

ఏసీపీ : నెంబర్ లేని వాహనాలను ఎట్టి పరిస్థితిలో నడపకూడదు. నడిపితే ఫైన్‌తో పాటు కేసులు నమోదు చేస్తాం.

నవతెలంగాణ: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు?

ఏసీపీ : ఎట్టి పరిస్థితిలో మద్యం తాగి వాహనాలు నడపవద్దు. ప్రతి వారానికి రెండుసార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నాం. ఇప్పటికే చాలామంది కోర్టుకు వెళ్లి ఫైన్ కట్టారు. మూడు రోజులపాటు జైల్లో ఉండాల్సిందే.

నవతెలంగాణ: పేకాట స్థావరాలపై?

ఏసీపీ : పేకాట స్థావరాలను గుర్తించాము. ఆడుతున్న సమయంలో మాకు ఫోన్ చేస్తే వెంటనే వారిని అరెస్టు చేసి జైలుకు పంపిస్తున్నాం.

నవతెలంగాణ: ఈవ్ టీజింగ్ నివారణ?

ఏసీపీ : మన దగ్గర ఈవ్ టీజింగ్ తక్కువ, దీని గురించి ప్రత్యేకంగా షీ టీంలు ఉన్నాయి. పోలీసులు కూడా మఫ్టీలో తిరుగుతూ గమనిస్తూ పట్టుకుంటున్నారు.

నవతెలంగాణ: నకిలీ విత్తనాలు, పెస్టిసైడ్స్, అధిక రేట్లకు ఫెర్టిలైజర్ రైతులకు అమ్మకాలపై?

ఏసీపీ : జమ్మికుంటలో ఇటీవల మండల వ్యవసాయ అధికారితో పాటు నేను అన్ని ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశాము. అధిక ధరలకు రైతులకు అమ్మినా, నకిలీ విత్తనాలు, పెస్టిసైడ్స్ రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాం.

నవతెలంగాణ: చైన్ స్నాచర్ల గురించి

ఏసీపీ : చైన్ స్నాచర్ల కేసులు మన దగ్గర లేవు. మహిళలు బయటకు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇంటి ముందు ఉన్నప్పుడు కూడా అపరిచిత వ్యక్తులను గమనించాలి. అజాగ్రత్తగా ఉండకూడదు. అలాంటివి జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేస్తే వెంటనే పట్టు కుంటాం.

నవతెలంగాణ: ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్ గురించి?

ఏసీపీ : తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీస్ స్టేషన్‌ను ప్రవేశపెట్టింది. సమస్య చెప్పుకోవడానికి వచ్చిన ధనిక, పేద అనేది తేడా లేకుండా స్టేషన్‌లో కూర్చోబెట్టి, చెప్పిన సమస్యలు విని పరిష్కరిస్తాం.

కార్మికులకు అండ.. సీఐటీయూ జెండా

- కార్మికవర్గ ఐక్యతే లక్ష్యం
- సీఐటీయు కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

నవతెలంగాణ - కరీంనగర్

కష్టజీవులకు.. కార్మికులకు అండ సిఐటియు జెండా అనే నినాదంతో 1970 మే 3వ తేదీన కలకత్తా నగరంలో మహాసభ నిర్వహించి సీఐటీయూను ఏర్పటు చేశారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలుచేసి విజయం సాధించింది. స్వాతంత్ర్యానంతరం పాలకవర్గాల కుట్రలకు అనేక చీలికలుగా విడిపోయిన కార్మిక వర్గాన్ని గత 54 ఏళ్లుగా సిఐటియు ముందుండి ఐక్య ఉద్యమాలను నడిపిస్తుంది. మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉన్న ప్రాథమిక హక్కులైన 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకువచ్చిందని సీఐటీయు కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక సందర్భంగా ఎడ్ల రమేష్‌తో ముఖాముఖి..



నవతెలంగాణ: సీఐటీయూ ఎన్ని వేలమంది కార్మికుల ఉన్నారు?

ఎడ్ల రమేశ్ : కరీంనగర్ జిల్లాలో సీఐటీయూ, అనుబంధ సంఘాల్లో సుమారు 25వేలకు పైగా కార్మికులు ఉన్నారు. 15 స్థానిక సంఘాలు, 11 రాష్ట్ర యూనియన్లు, 05 ఫెడరేషన్లు ఉన్నవి.

నవతెలంగాణ: సీఐటీయూ ఏ జెండా ?

ఎడ్ల రమేశ్ : సీఐటీయూ కష్టజీవులకు అండ కార్మికులకు అండ సిఐటియు జెండా అనే నినాదంతో 1970 మే 3వ తేదీన కలకత్తా నగరంలో మహాసభ నిర్వహించి సీఐటీయూను ఏర్పరచుకోవడం జరిగింది. అతికొద్ది మందితో ఏర్పడిన సిఐటియు దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో విస్తరించి కార్మికులు సమస్యలపైన కార్మికుల ఆర్థిక సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోంది. కార్మిక చట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, గ్రాట్యూటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, హక్కులపై సుదీర్ఘ పోరాటాలు చేస్తూ అన్ని రంగాల్లో విస్తరించింది. రైస్‌మిల్ ఆపరేటర్స్, గ్రానైట్ కార్మికుల, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, పంచాయతీ కార్మికులు ఇండిస్ట్రీ కార్మికులు, ఉద్యోగ కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పైన అలుపు ఎరగని పోరాటాలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలకి వ్యతిరేకంగా కార్మిక సంఘాలను ఐక్యపరుస్తూ దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తున్నాం. ఇదే స్ఫూర్తితో కార్మిక సమస్యలు పరిష్కారం కోసం, హక్కులు కాపాడుకోవడం కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు ముందుకు రావాలి.

నవతెలంగాణ: సీఐటీయూ సాధించిన విజయాలు ?

ఎడ్ల రమేశ్: సీఐటీయూ ద్వారా కార్మికుల ప్రయోజనాల కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించాం. పవర్లూమ్ కార్మికులతో 25 రోజుల సమ్మె చేసి వేతన పెంపుదల చేసుకున్నాం. తిమ్మాపూర్ మండలం పర్లపల్లిలోని హరిత బయో ప్రోడెక్ట్ కంపెనీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సమ్మె బాట పట్టినాం. త్వరలోనే సమస్యలు పరిష్కరాం అవుతాయని ఆశిస్తున్నాం. లేకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కార్మికులు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం. 9 నెలలుగా గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో సీఐటీయు ఆధ్వర్యంలో పోరాటం చేయగా 5 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించారు. టీఎంఎస్ఆర్‌యు రాష్ట్ర మహాసభలను కరీంనగర్‌లో నిర్వహించుకున్నాం. ఆశాకార్యకర్తలకు రిజిస్టర్స్, యూనిఫాం, పల్స్‌పోలియో, కుష్టు, టీబీ పెండింగ్ బిల్లులు ఇప్పించాం.

నవతెలంగాణ: భవిష్యత్ కార్యచరణ?

ఎడ్ల రమేశ్ : ఉమ్మడి జిల్లా కేంద్రం బిందువుగా ఉన్న కరీంనగర్ జిల్లాకు ఈఎస్ఐ హస్పిటల్ లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్‌లో ఈఎస్ఐ హస్పిటల్ నిర్మాణం కోసం, కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలిసి వినతులు ఇచ్చి కృషి చేస్తాం. దీంతో కాంట్రాక్ట్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాలకు మేలు జరుగుతుంది. 2వ పీఆర్‌సీ రాలేదు. 2వ పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని పోరాటాలు చేస్తాం. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలతో పాటు, అసంఘటిత, సంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సీఐటీయూ ఎళ్లవేళల అండగా ఉంటుంది. చాలా పరిశ్రమల్లో కార్మికుల యూనియన్లు లేక కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. త్వరలో అన్ని పరిశ్రమల్లో కార్మికుల యూనియన్లు ఏర్పాటు చేసి వారి హక్కుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తుంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. హమాలీలు, రవాణారంగ కార్మికులతో పాటు, భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు రెన్యువల్ చేయాలి.

నవతెలంగాణ : కొత్త లేబర్ కోడ్‌లు?

ఎడ్ల రమేశ్ : కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లు. చికాగో కార్మికుల 8గంటల పని డిమాండ్ కోసం ప్రాణాలు కూడా కోల్పోయారు. సాధించుకున్న 8 గంటల పనికి మోడీ ఎసరు పెడుతున్నారు. బీజేపీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను కలిగి ఉంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా చేసింది. ప్రభుత్వ సంస్థల, ఆస్తుల అమ్మకాలు తీవ్రం చేసింది. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, వేతనాల కోడ్, సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల సంబంధిత కోడ్ అని నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తుంది.

ఐదేండ్ల పాలన సంతృప్తినిచ్చింది

- మండలానికి జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉంది
- తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి



నవతెలంగాణ - తిమ్మాపూర్

తాము ఐదేండ్లుగా మండలానికి ఎంపీపీగా చేసిన పాలన తనకు సంతృప్తినిచ్చిందని తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనితదేవేందర్‌రెడ్డి అన్నారు. తమ హయాంలో మండలానికి జాతీయ స్థాయిలో నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్, నేషనల్ బెస్ట్ మండల్ అవార్డుతో పాటు 2కోట్ల రూపాయలు ప్రైజ్ మనీతో మండలాన్ని మరింత అభివృద్ధి పరచామన్నారు. అంతేకాకుండా ఉత్తమ బ్లాక్ మండల్‌గా రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించాం. తిమ్మాపూర్ మండలాన్ని జాతీయస్థాయికి తీసుకెళ్లడానికి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మండలంలోని ప్రజాప్రతినిధుల, అధికారుల సహకారం మరువలేనిది. దేశ, రాష్ట్ర స్థాయిలలో మండలానికి గుర్తింపు తీసుకురావడం సంతోషంగా, గర్వంగా ఉంది.

రక్షణ రంగ కొలువులకు కేరాఫ్ తేజస్

- ఉద్యోగాల కల్పనలో తెలంగాణలో అగ్రగామి
- దశాబ్దంన్నర కాలంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు
- వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డ రెండువేలకుపైగా విద్యార్థులు
- ఇంటర్‌తో పాటు ఐఐటీ, నీట్‌లోను శిక్షణ
- విద్యారంగ అభివృద్ధిలో తనదైన పాత్ర





నవతెలంగాణ - కరీంనగర్

సైన్యంలో 11వందలకుపైగా ఉద్యోగాలు.. నేవీలో 4వందల వరకు, ఎయిర్‌ఫోర్స్‌లో 130, కోస్ట్‌గార్డ్ 44, తెలంగాణ పోలీస్‌లో 52చ ఎస్సెస్సీ జిడిలో 179 ఉద్యోగాలు.. ఇవేవో ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆయా విభాగాల్లో ఖాళీలు అనుకుంటే పప్పులో కాలేసినట్లే. జిల్లా కేంద్రంలో దశాబ్ధంన్నర క్రితం ప్రారంభించి, అప్రహితంగా కొనసాగుతున్న తేజస్ ఢిపెన్స్ అకాడెమీ ప్రతిభ. నగరానికి ఆనుకుని ఉన్న కొత్తపల్లి మండల కేంద్రంలో సువిశాల మైదానంలో ఇరవై ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పిన ఈ విద్యాసంస్థ దినదిన ప్రవర్ధమానమవుతుంది. కేవలం పదిమంది విద్యార్థులతో ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు వేలాది మందితో మినీ యూనివర్సిటీని తలపిస్తోంది. నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన అధ్యాపక బృందం, నిరంతరం విద్యార్థులతో మమేకమయ్యే యాజమాన్యం సంయుక్తంగా ముందుకు సాగుతుండగా, విద్యార్థులు నిత్యనూతనంగా వెలుగొందుతున్నారు. ప్రణాళికబద్ధమైన బోధన, క్రమం తప్పకుండా అందిస్తున్న శారీరక, మానసిక శిక్షణతో విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని అవలీలగా అందుకునేలా ప్రోత్సహిస్తోంది. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ చేస్తూ, పేరుపేరునా వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ, వారి సమస్యలు తెలుసుకుని అందుకనుగుణంగా విద్యాబోధన చేస్తుండటంతో, ఉద్యోగాల సాధనతో పాటు ఇంజనీరింగ్, వైద్య విద్య అభ్యసన శిక్షణకు కూడా తేజస్‌లో ప్రవేశాలు పొందేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో, తేజస్‌లో ప్రవేశాల కోసం ఓ విద్యా సంవత్సరం ముందుగానే దరఖాస్తులు చేసుకుంటున్నారని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

డిఫెన్స్‌రంగంలో రెండు వేల కొలువుల సాధన

రక్షణ రంగంలోని వివిధ విభాగాల్లో తేజస్ అకాడెమీలో శిక్షణ పొందిన విద్యార్థులు రెండు వేల మంది వరకు ఉద్యోగాలు సాధించారు. అలాగే, ఇంజనీరింగ్, వైద్య విద్య కోర్సులకు ప్రాథమిక బోధన అందించే ఇంటర్ ఎంపిసి, బిపిసి విభాగాల్లో వందల సంఖ్యలో విద్యార్థులు నిర్దేశించిన లక్ష్యానికి మించి మార్కులు సాధించి ఔరా అనిపించారు. 2023-24 విద్యా సంవత్సరంలో జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు పలువురు విద్యార్థులు 466 మార్కులు, బిపిసిలో 440 మార్కులకు 436 మార్కులు, సిఈసిలో 500కు 489 మార్కులు సాధించి కార్పొరేట్ విద్యా సంస్థలను సైతం వెనక్కు నెట్టింది.

నా జీవితంలో తేజస్సును నింపింది తేజస్ : ఇ.సాయి కిరణ్‌రెడ్డి

మాడి నల్లగొండ జిల్లా మాదలపల్లి మండలం చెరువుపల్లి గ్రామం. అమ్మ మంజుల, నాన్న జాన్‌రెడ్డి వ్యవసాయం చేసుకుంటు నన్ను చదివిస్తున్నారు. నేను డిఫెన్స్ రంగంలో జాబ్ సాధించడం లక్ష్యమని చెప్పాను. అంతే మా తల్లిదండ్రులు నా లక్ష్యనికి విలువనిచ్చి మంచి శిక్షణ ఇవ్వడంలో మంచిపేరున్న తేజస్‌లో చేర్పించారు. మా గ్రామంలో సైతం ఇదువరకు ఇదే అకాడమీలో ముగ్గురు ఉద్యోగాలు సాధించారు. వారి సూచన మేరకు తేజస్‌లో చేరాను. ఇక్కడ అధ్యాపకులు, పీఈటీలు ఇస్తున్న శిక్షణతో నా లక్ష్యన్ని సాధించాను. తేజస్ అకాడమీ డైరక్టర్ సతీష్‌రావుకు ఎల్లాప్పుడు కృతజ్ఞడిగా ఉంటాను.

మొదటిసారి సాధించడం సంతోషంగా ఉంది : ఏ.రిషికేష్

నిజామాబాద్ జిల్లా రేంజల్ మండలంలోని తడబోయిలోలి గ్రామం మాది. అమ్మ నాన్న ఇచ్చిన ప్రోత్సాహంతో పాటు ఇక్కడ తేజస్ అకాడమీ అందించిన నాణ్యమైన శిక్షణ, అహ్లదకరమైన వాతవరణంతో నేను మొదటి సారి పరీక్ష రాసి ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉంది.

సేవా భావంతోనే అకాడెమీ నిర్వహిస్తున్న



చిన్నతనంలో చదువుకునేందుకు అనేక ఇబ్బందులు పడ్డ నేను కష్టపడి ఉన్నత చదువులు చదివాను. దిగువ మధ్యతరగతి, పేద వర్గాలకు చెందిన విద్యార్థులే జిల్లాలో అధికంగా ఉండటంతో వారంతా నాలాగా ఇబ్బందులు పడకూడదనే భావనతో అకాడెమీ నిర్వహిస్తున్నా. అంకితభావంతో పనిచేసే అధ్యాపక బృందం, నిబద్ధదతో విధులు నిర్వహిస్తున్న బోధనేతర సిబ్బంది సహకరిస్తుండటంతో విద్యార్థులు డిఫెన్స్ రంగంతో పాటు ఇంజనీరింగ్, వైద్య కోర్సుల్లో కూడా ప్రవేశాలు సాధిస్తున్నారు. ప్రణాళికబద్ధంగా వారికి అందిస్తున్న బోధన, సులువైన మార్గాలు సూచిస్తుండగా ప్రతి విద్యాసంవత్సరంలో వందల సంఖ్యలో విద్యార్థులు వారి లక్ష్యాన్ని చేరుకుంటున్నారు.

సిహెచ్.సతీష్‌రావు, తేజస్ డిఫెన్స్, ఐఐటి, నీట్ అకాడమి చైర్మన్

31ఏళ్లు.. 30కి పైగా కోర్సులు

నాణ్యమైన విద్యకు కేరాఫ్ 'వివేకానంద'

- ఇంజనీరింగ్ విద్యార్థులకు ధీటుగా ఉద్యోగావకాశాలు
- వేలాది మందికి కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి

నవతెలంగాణ-కరీంనగర్

మూడు దశాబ్దాలకుపైగా విద్యాసేవలు.. 30పైగా కోర్సులు. వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తర్చిదిద్దిన ఘనత. ఇంజనీరింగ్ విద్యార్థులకు ధీటుగా వేల సంఖ్యలో కార్పోరేట్ సంస్థల్లో ఉపాధి కల్పన. ఆ కళాశాలలో చదివిన వారంతా సమాజం పట్ల అవగాహన పెంచుకుని, మానవత్వానికి మారుపేరుగా మారటం. వెరసి విద్యారంగం లో వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకుంది. రామకృష్ణ పరమహంస ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యం లో 1993లో ప్రముఖ విద్యావేత్త వెలిచాల కొండల్‌రావు (ఆధ్వర్యం లో) చైర్మెన్‌గా వివేకానంద డిగ్రీ కళాశాలను స్థాపించారు. మొదటి సంవత్సరంలో 6 డిగ్రీ కోర్సులతో 80మంది విద్యార్థులతో ప్రారంభించి.. నేడు 25 రకాల డిగ్రీ, పీజీ కోర్సులతో 2500 మందికిపైగా విద్యార్థులు కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. 2008 వరకు 120 మందికిపైగా విద్యార్థు లు కాకతీయ విశ్వ విద్యాలయం పరిధిలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సులలో ర్యాంకులు సాధించారు. ఆ తర్వాత నుంచి నేటి వరకు 63 మంది విద్యార్థులు శాతవాహన విశ్వ విద్యాలయం పరిధిలో ఉన్నత మార్కులు సాధించి యూనివర్సిటీ ర్యాంకు స్థాయిలో నిలిచారు.

అత్యంత అధునాతన పద్ధతిలో విద్యార్థులకు బోధన తరగతులు నిర్వహిస్తున్నారు. విశాలమైన తరగతి గదులతో కూడిన సొంత భవనంలో అత్యంత అధునాతనమైన పరికరాలతో కూడిన విశాలమైన వివిధ ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి. అత్యున్నతమైన విద్యార్హతలతో (ఎన్ఈటీ/ఎస్ఈటీ/పీహెచ్‌డీ) పాటు సుదీర్ఘ అనుభవంతో కూడిన అధ్యాపకులు విద్యార్థుల నిరంతర ఉన్నతికి కృషి చేస్తున్నారు. కళాశాలలో విద్యార్థులకు బోధన విషయాలతో పాటు క్విజ్ డిబేట్, ఉపన్యాసం, వ్యాసరచన మొదలగు అంశాలను నిర్వహిస్తూ వారి మేధాశక్తిని పెంపొందించుకునేందుకు దోహదపడుతున్నాయి.

ఎన్‌సీసీ కార్యక్రమాలు :

- కరీంనగర్ (ఉమ్మడి) జిల్లాలోనే మొదటిసారిగా 2006 సంవత్సరంలో ఎన్‌సీసీ విభాగాన్ని ప్రారంభించిన ఏకైక ప్రయివేటు డిగ్రీ కళాశాల.
- కళాశాలకు చెందిన చాలామంది ఎన్‌సీసీ కేడెట్లు జాతీయ శిబిరాలైన రిపబ్లిక్-డే క్యాంపు (ఢిల్లీ), తల్ సైనిక్ క్యాంపు (ఢిల్లీ), అడ్వాన్స్ లీడర్‌షిప్ క్యాంపు (వెస్ట్ బెంగాల్)తో పాటు అనేక రాష్ట్రాలలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరాలు, ట్రెక్కింగ్ శిబిరాలలో పాల్గొన్నారు.
- కళాశాల ఎన్‌సీసీ కేడెట్లకు మిలిటరీ, డిఫెన్స్ అడ్మినిస్ట్రేటివ్ ఫోర్సెస్ గురించిన పూర్తి విజ్ఞానాన్ని పెంపొందించుటకు కళాశాలలో శిక్షణ తరగతులను నిర్వహించారు.

రక్తదాన శిబిరాలు :

ఇప్పటివరకు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 92 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 2250కి పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఆపద సమయాల్లో ఇప్పటివరకు 2000 యూనిట్ల రక్తాన్ని నేరుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కరీంనగర్ జిల్లా కేంద్రంతో పాటు వరంగల్, హైదరాబాద్ నగరాలలో సైతం 2008వ సంవత్సరం నుంచి రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ ,రాష్ట్ర స్థాయి అవార్డులు :

2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్ఎస్ఎస్ ఉత్తమ యూనిట్‌గా వివేకానంద డిగ్రీ కళాశాల, ఉత్తమ ప్రోగ్రాం అధికారి (ఎన్ఎస్ఎస్)గా డాక్టర్ ఆర్.గోపికృష్ణ, ఎన్ఎస్ఎస్ ఉత్తమ వాలంటీర్‌గా కే.అవంతి, అప్పటి రాష్ట్రపతి డాక్టర్ ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా ఢిల్లీలో ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డును పొందారు. 2020 సంవత్సరంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ యు.ఆదిత్య భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా (వర్చువల్ మోడ్) ఉత్తమ వాలంటీర్‌గా ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డును పొందాడు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.గోపికృష్ణ (2012), డాక్టర్ ఎండీ అలీఖాన్ (2013)లో, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కే.అవంతి(2014)లో, యు.ఆదిత్య (2020) రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్ / వాలంటీర్ అవార్డులను పొందారు.

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్

కళాశాలలో విద్యార్థులకు ఉపాధి అవకాశాల నిమిత్తం వారి నైపుణ్యాలను, విజ్ఞానాన్ని పెంపొందించే దిశగా టాస్క్ విభాగాన్ని నెలకొల్పి వారికి శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు 106 మంది



విద్యార్థులు టాస్క్/జేకేసీ ద్వారా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో వివిధ బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు పొందారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పెంపొందించే లక్ష్యంతో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్/గేమ్స్ అందుబాటులో ఉన్నాయి.

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయటమే లక్ష్యంగా..



ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా తీర్చిదిద్ది, వారి ఉన్నతికి బంగారు బాటలు వేయటమే లక్ష్యంగా, పలు రకాల నైపుణ్య కోర్సులు ప్రవేశపెట్టి, అనేక రకాలగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం. ప్రయోగశాలలు, పరిశోధనల ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటులు వేయడం మా కళాశాల ప్రత్యేకత. విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి ఎల్లావేళలా కృషి చేస్తున్నాం.

డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, ప్రిన్సిపాల్

సామాజిక స్పృహ,సేవాభావం పెంపొందిస్తున్నాం

ప్రస్తుత జీవనవిధానంలో విద్యార్థుల్లో సామాజిక స్పృహ, తోటి మానవుల పట్ల సేవాభావం పెంపొందించే క్రమంలో కళాశాలలో జాతీయ సేవా పథకాన్ని ప్రారంభించి, విజయవంతంగా ముందుకు సాగిస్తున్నాము. వివిధ అవగాహన, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు చేస్తూ వారి వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందింప చేయడం తద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, సోదరభావం, జాతీయతా భావం పెంపోందించుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదుగుతున్నారు.

డాక్టర్ రాపోలు గోపికృష్ణ,
ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రోగ్రాం ఆఫీసర్

పచ్చదనం, పరిశుభ్రతకే మొదటి ప్రాధాన్యత

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

తిమ్మాపూర్ ఎంపీడీవో విజయ్ కుమార్



నవతెలంగాణ - తిమ్మాపూర్

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తిమ్మాపూర్ ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. నవతెలంగాణ వార్షికోత్సవ సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. మండలంలో 23 గ్రామాలకు ఇటీవల బదిలీలలో పంచాయతీ కార్యదర్శులు వచ్చారు, సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలను చేపడుతున్నామన్నారు. ప్రతి శుక్రవారం వైద్యశాఖతో కలిసి డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. డ్రెయినేజీలపై బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ శుభ్రం చేయడం, నీళ్లు నిలువ లేకుండా చేయడం వంటి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నాం. మరుగుదొడ్లను మాత్రమే వాడాలని సూచిస్తున్నాం. అలాగే ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల్లో ఎలక్ట్రిసిటీ బిల్లులకు సంబంధించి మాత్రమే ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది, ఎలాంటి సందేహాలు ఉన్న నేరుగా ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పి.పురుషోత్తం

నవతెలంగాణ - తిమ్మాపూర్

త్రైమాసిక పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కరీంనగర్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పి.పురుషోత్తం అన్నారు. నవతెలంగాణ వార్షికోత్సవం ప్రత్యేక సంచికకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. వాహన త్రైమాసిక పన్ను బకాయిలు చెల్లించాలని ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. బకాయిలు నిర్ణీత సమయంలో చెల్లించకుంటే ఆ వాహనం తనిఖీలలో పట్టుబడితే 200శాతం అపరాధ రుసుముతో పాటు వాహనం జప్తు చేస్తామన్నారు. ప్రచార రథం జిల్లాలోని అన్ని మండలాలలో తిరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 808 ప్రయివేటు స్కూల్ బస్సులు ఉన్నాయని, ఇందులో 757 బస్సుల ఫిట్‌నెస్ పూర్తయిందన్నారు. మిగితా 51బస్సుల ఫిట్‌నెస్ వెంటనే చేయించుకోవాలన్నారు. తనిఖీలలో పట్టుబడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఏటా జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నియమనిబంధనలు ప్రతి ఒక్కరికి వివరిస్తున్నాం. ప్రస్తుతం రవాణా శాఖలో సిబ్బంది కొరత లేదు. వాహనదారులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి తమ పనులు పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నాం. రవాణా శాఖ వార్షిక ఆదాయం రూ.159.08 కోట్లు కాగా ఇప్పటివరకు 42.34 కోట్ల ఆదాయం సమకూరిందని తెలిపారు.

నవోత్తేజానికి వేదిక నవ తెలంగాణ



నిత్యం ఉషోదయాన సత్యం నినదిస్తూ, తాడిత, పీడిత ప్రజల గొంతుకగా నవతెలంగాణ దినపత్రిక నిలుస్తుంది. బడుగు, బలహీన వర్గాల సంక్షేమంపై నిరంతరం వార్త స్రవంతిని వెదజల్లుతూ, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుండటం ఆదర్శనీయం. పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

కె.మహేశ్వర్, ఆర్డీవో, కరీంనగర్

వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రజల పక్షాన నిలబడి సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న నవతెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, పాఠకులకు, శ్రేయోభిలాషులకు, సిబ్బందికి 9వార్షికోత్సవ హృదయ పూర్వక శుభాకాంక్షలు.

వసంతరావు, జిల్లా వైద్యాధికారి-సిరిసిల్ల

కార్మిక కర్షక పక్షాన నిలబడి పోరాడేది నవతెలంగాణ



కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి సమస్యలను ఎలుగెత్తి, సమస్యల పరిష్కారం కోసం నవతెలంగాణ కృషి చేస్తున్నది. ప్రజా జర్నలిజానికి కొత్త అర్థం చెప్పి, ఊపిరి పోస్తుంది. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పోరాటం చేస్తూ లక్షలాది కార్మిక, కర్షక, పక్షాన వైపు నిలుస్తుంది. మీడియా మొత్తం వ్యాపారీకరణ అయిన సమయంలో ఏటికి ఎదురీదుతూ ప్రజల పక్షాన పోరాడుతుంది. ఎన్నో అభ్యుదయవాదుల కథలు, ప్రజా పోరాటాల గాథలను, సమస్యలను నిజాయితీగా, నిర్భయంగా ప్రచురిస్తూ పాఠకులను రంజింప చేస్తుంది . అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేస్తూ, అవినీతి రాజకీయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పోరాడుతుంది. ప్రజా సమస్యలని ఉన్నది ఉన్నట్టుగా రాస్తూ, సమాజంలో జరుగుతున్న పొరపాట్లను గుండెనిబ్బరం ఉన్న విలేకరుల కలంతో ప్రశ్నిస్తూ తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని ముందుకు అడుగులు వేస్తున్న నవతెలంగాణ దినపత్రిక ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ నవతెలంగాణకు విప్లవాభి వందనాలు.

మూశం రమేష్,
సీపీఐ(ఎం) సిరిసిల్ల
జిల్లా కార్యదర్శి

















అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

పెద్దపల్లి

సమగ్ర తెలుగు దినపత్రిక



08 పేజీలు | గురువారం 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

- విజయాలను స్మరిస్తూ

దశాబ్దం వైపు దూసుకెళ్తూ..

నవ వసంతాల విజయపతాక

తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రజల్లో ఎంతో ఆదరణ కలిగిన ప్రజాశక్తి దినపత్రిక నవతెలంగా ణగా అవతరించింది. కార్పొరేట్ లాంటి మేనేజ్‌మెంట్ కాకుండా ఏలాంటి లాభాపేక్ష లేకుండా పోరాటాలకు చిరునామా అయిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సొసైటీగా ఏర్పడి పీడిత ప్రజల పక్షాన నిలబడి వారి గొంతులను వినిపించేందుకు నడుం బిగించింది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం ఇక్కడ శాంతియుత పాలన కొనసాగేందుకు పత్రికలు దోహదం చేయాలనే కోణంలో ముందుకె ళ్తున్నాము. సమతుల్యత పాటిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధానంలో కాకుండా వారిని చైతన్య పరుస్తూ పురోగమి స్తున్నాం. పత్రికలు పదవులు, అధికారం లేని పాలకులు అనే స్ఫూర్తితో సమగ్రాభి వృద్ధిని అందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలను నవతెలంగాణ అందుకుంది.
ప్రజాశక్తి నుంచి నవతెలంగాణగా అవతరించిన తర్వాత నవ ఉత్సాహంతో మరింత పదునైన వార్తలు, కథనాలతో దూసుకెళ్తోంది. విజయవంతంగా నవవసంతాలు పూర్తి చేసుకుని దశాబ్దంలోకి అడుగుడితోంది. ఎప్పటిలాగే పీడిత ప్రజల పక్షాన నిలబడి, నిష్పక్షపాతంగా, అభూత కల్పనలకు తావులేకుండా, కచ్చితత్వంతో, సరళంగా, సూటిగా రాస్తూ, ప్రభుత్వాలకు ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ మీడియా విలువలను పాటిస్తూ సమాజాన్ని మరింత చైతన్యం చేసేందుకు పత్రిక ద్వారా నిత్యం కృషి జరుగుతోంది. ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ.. పత్రిక పాఠకులు, సిబ్బంది, ఉద్యోగులు అందరికీ శుభాకాంక్షలు.

- నవతెలంగాణ,కోల్‌సిటి

7లో...

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావు



నవతెలంగాణ-ముత్తారం:
పరిసరాల పరిశుభ్రత పైనే ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. భారీ వర్షాలకు కురుస్తున్న తరుణంలో తాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలి. ముత్తారం ప్రభుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య చికిత్సలు అందిస్తున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రిలో 6 పడకలతో ఆస్పత్రిలో అన్ని రకాల మందులతోపాటుగా కుక్క కాటు, పాము కాటు మందులకు కొరత లేదు. సీజనల్ వ్యాధుల పట్ల మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే కార్యక్రమంతో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నాం. నవతెలంగాణ 9వ వార్షికోత్సవంగా సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపిన ముత్తారం మండల వైద్యాధికారి అమరేందర్ రావుతో నవ తెలంగాణ ముఖాముఖి.

వర్షాకాలంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు ?
తాగునీరు ఆహారం, కలుషితం లేకుండా అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. సిబ్బందితో ఇంటింటికి ఫీవర్ సర్వే చేసి, నీరు నిల్వ లేకుండా కొబ్బరి బోండాలు, టైర్లు తదితర వస్తువులను ఇంటి ఆవరణలో లేకుండా దోమలు వద్ధి చెందకుండా ప్రతి మంగళ, శుక్ర వారాల్లో డ్రై డే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నాం.

మండలంలో డెంగ్యూ, మలేరియా కేసులు ఏమైనా ఉన్నాయా ?
మండలంలో డెంగ్యూ, మలేరియా లక్షణాలు నమోదు కాలేదు. ఫీవర్ సర్వే నిర్వహించి కేసులు లేకుండా చర్యలు చేపడుతున్నాం.

ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తునారా ?
ముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. మెడికల్ క్యాంప్‌కు రావాలని సూచిస్తూ వైద్య శిబిరాలు నిర్వహించి, ఎవరికైనా జ్వరం, మలేరియా, డెంగ్యూ తదితర లక్షణాలు కనిపిస్తే రక్త నమూనాలను తీసుకొని తెలంగాణ డయాగ్నస్టిక్ పంపించి, మూడు రోజుల్లో నిర్ధారణ అయిందా... కాలేదా... అని తెలుసుకొని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.

మందుల సిబ్బంది కొరత ఉందా ?
ముత్తారం ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు, పాము కాటు, కుక్క కాటుతోపాటు కోవిడ్ రాపిడ్ తదితర మందులు అందుబాటులో ఉన్నాయి. 6 పడకలు, ప్రతి మూడు నెలలకు ఒక సారి హాస్పిటల్లో అభివద్ధిపై సమీక్ష నిర్వహించి ఆస్పత్రిలో ఏకొరత లేకుండా చూస్తు న్నాం. కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని వసతులను అందిస్తున్నాం. 5 సబ్ సెంటర్లకు 10 మంది ఏఎన్ఎం లకు గాను 7గురు ఉన్నారు. ముగ్గురు సిబ్బంది కొరత ఉంది.

రోజువారీగా ఆస్పత్రికి ఓపి ఎంత?
రోజువారీ ఓపి 70-80 మంది. ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో 110 నుంచి మంది ఓపీకి వస్తున్నారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నాం.

పరిసరాల పరిశుభ్రతపై తీసుకుంటున్న చర్యలు ఏంటి ?
పరిసరాల పరిశుభ్రతపై రోజువారి శానిటేషన్ పనులు సంబంధిత అధికారులచే నిర్వహించడం జరుగుతుంది. మండల అభివృద్ధి అధికారితో మిగితా అధికారులతో సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది ద్వారా అన్ని గ్రామాలకు తెలియజేస్తున్నాం.

గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా

- మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే కఠిన చర్యలు
- కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ
మండలంలో పూర్తిగా గంజాయి రవాణాపై నిఘా పెట్టి, గంజాయికి అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న కమాన్‌పూర్ ఎస్సై చంద్రశేఖర్ నవతెలంగాణతో వారి అనుభవాలను పంచుకున్నారు.

ప్రశ్న : భూ సంబంధిత ఫిటిషన్లు ఏమైనా తీసుకుంటున్నారా
జవాబు : క్రిమినల్ ఇష్యూస్, లా అండ్ ఆర్డర్ కి సంబదించిన విషయా ల్లో మాత్రమే పోలీసుల ప్రమేయం ఉంటుంది. సివిల్ మ్యాటర్ లు ఏమున్నా కోర్టలల్లో మాత్రమే పరిష్కరించుకోవాలి.

ప్రశ్న : గంజాయి నియంత్రణపై మీ చర్యలేంటి
జవాబు : కమాన్‌పూర్ మండలాన్ని పూర్తి స్థాయి గంజాయి రహితంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. గతంలో గంజాయి రావాణా చేసే వ్యక్తులపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టాం ఐసోలేటెడ్ ప్రాంతాల్లో పకడ్బందీగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నాం. గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ ఏడుగురిని రిమాండ్‌కి తరలించాం.

ప్రశ్న : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ఏమైనా కేసులు నమోదు చేస్తున్నారా
జవాబు : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం దాదాపుగా తగ్గిపోయింది. ఒక వేల మద్యం సేవిస్తే ఎంతటి వారిపైనైనా కేసులు నమోదు చేస్తాం. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను కూడా పెంచాం..

ప్రశ్న : మండల పరిధిలో ఇటీవలి కాలంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు....కేసులు ఏమైనా నమోదు చేస్తున్నారా.
జవాబు : మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ద్విచక్ర వాహనాలు నడిపిన మైనర్ల తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ కూడా నిర్వహించాం. పకడ్బందీగా వెహికిల్ చెకింగ్ చేస్తున్నాం. నంబర్ ప్లేట్ల టాంపరింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు కూడా తీసుకుంటున్నాం.



ప్రశ్న :అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్టకు మీరు తీసుకున్న చర్యలేమిటీ
జవాబు :రెవెన్యూ,మైనింగ్ సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై మూకుమ్మడి దాడులు నిర్వహిస్తున్నాం. ఈ నెల పరిధిలోనే 3 కేసులు నమోదు చేశాం

ప్రశ్న : కమాన్ పూర్ టౌన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నారా
జవాబు : ఇప్పటివరకు అటువంటి కేసులేం నమోదు కాలేదు. కమాన్ పూర్ టౌన్ పరిధిలోని 9 గ్రామాల్లో అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చాం.

ప్రశ్న : ఇటీవలి కాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి.. వాటి నివారణకు మీరు తీసుకున్న చర్యలేంటి
జవాబు : రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ని పెంచాం, రాత్రి పూట బ్లూ కోట్ సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తోంది. ఎవరైనా ఊర్లకు వెళ్తే ముందస్తుగా సమాచారం ఇవ్వాలని వాడ వాడల ప్రచారం చేస్తున్నాం.

ప్రశ్న : కమాన్‌పూర్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాల పని తీరు ఎలా ఉంది అవి ఎంత వరకు పని చేస్తున్నాయి
జవాబు : కమాన్ పూర్ టౌన్ పరిధిలో గతంలో 40 వరకు మాత్రమే ఉండేవి. ఇప్పుడు వాటిని దాదాపుగా 100 కు పైగా పెంచాం. అందులో కొన్ని సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి కూడా అనుసందానించాం. మిగతా కెమెరాలను కూడా తొందరలోనే అనుసందానిస్తాం. ఇప్పుడు టౌన్ పరిధిలో ఎక్కడైనా చీమ చిటుక్కుమన్నా కూడా తెలిసేలా ఏర్పాటు చేసాం. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది.

ప్రశ్న : నేరాల నియంత్రణపై సమీప గ్రామాల్లో ప్రజలకు ఏమైనా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా
జవాబు : స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమీప గ్రామాల్లో వారానికి ఒకసారి నేరాల నియంత్రణపై ప్రజల్లో చైతన్యం కోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న : నూతనంగా మీరు భాద్యతలు తీసుకున్న తర్వాత తీసుకు వచ్చిన మార్పులేంటి ?
జవాబు : కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా నేను భాద్యతలు తీసుకున్న తరవాత నేరాల సంఖ్య తగ్గించుటకే కృషి చేస్తున్నా. లా అండ్ ఆర్డర్ విషయంలో అస్సలు కాంప్రమైజ్ కాను. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యారహిత,నేర రహిత ప్రాంతంగా తీర్చుదిద్దుటయే నా ప్రధాన లక్ష్యం..

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

కమ్యూనిటీ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు అవగాహన

జూలపల్లి ఎస్సై ఎన్.శ్రీధర్



నవతెలంగాణ-జూలపల్లి
మండలంలో ప్రతి ఊరిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలను పర్యవక్షిస్తున్నామని జూలపల్లి ఎస్సై శ్రీధర్ అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల వల్ల ఏలాంటి ఉపయోగం ఉందో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్న ఎస్సై ఎన్ శ్రీధర్ నవతెలంగాణతో మాట్లాడారు.. ఆయన మాటాల్లోనే...

మండలంలో క్రైమ్ రేటు ఎలా ఉంది!
నేరాల రేటు ముందు కంటే ప్రస్తుతం తగ్గింది.

సీసీ కెమెరాల పనితీరు ఎలా ఉంది !
నేరాలను ఛేదించడంలో సీసీ కెమెరాల పాత్ర చాలా ముఖ్యమైనది 24
సీసీ కెమెరాలు అన్ని గ్రామాల్లో ఉన్నాయి.. కొన్ని చోట్ల రిపేర్లు ఉన్నాయి వాటిని బాగు చేయిస్తున్నాం.

మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటి ప్రభావం మండలంలో ఎలా ఉంది!
స్పెషల్ టీం పని చేస్తుంది. ఈ మత్తు పదార్థాలు ,గంజాయి వంటివి ఎక్కడినుండి తీసుకువస్తున్నారో కనుక్కుంటున్నాం. త్వరలోనే దీనికి అడ్డుకట్ట వేస్తాం.. కళాశాలలో, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం.
ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా...
షీటీంపై, సైబర్ నేరాల పట్ల, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అపరిచితులు గుర్తుతెలియని వ్యక్తులు కనిపించినా 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని లేదా పోలీసు వారికి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. ప్రజల్లోనూ పోలీస్ సిబ్బందితో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం.

స్టేషన్లో 5 ఎస్ అమలు ఎలా ఉంది!
పోలీస్ స్టేషన్లో 5ఎస్ అమలు నిరంతరం జరుగుతుంది.

శాంతి భద్రతలు ఎలా నియంత్రిస్తున్నారు
శాంతి భద్రతల్లో భాగంగా నిరంతరం 24 గంటలు మండలంలో దాదాపు సీసీ కెమెరాలు ఆయా గ్రామాల్లో ప్రధానమైన చోట్ల ఏర్పాటుచేసి, నిఘా పటిష్టం చేశాం. దీనికి ప్రజలు వ్యాపారవేత్తలు దుకాణదారులు సహకరిస్తున్నారు.

మంథని నియోజకవర్గ

అభివృద్ధే నా లక్ష్యం

నవతెలంగాణతో మంత్రి శ్రీధర్ బాబు



నవతెలంగాణ-మంథని

రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక సందర్భంగా మంథని నవ తెలంగాణతో శ్రీధర్‌బాబు మాట్లాడారు. మేము ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పటికీ తన శాయశక్తుల నిధులను మంథని నియోజక వర్గానికి తీసుకు వచ్చి గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. విద్య, వైద్య, పరిశ్రమలు, రోడ్లు మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాలకు పెద్దపీట వేస్తామన్నారు. మంథని పట్టణం తోపాటు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ గత ఎన్నికలకు ముందు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. మంథని గంగ గుల్ల నుంచి గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి రూ.125 కోట్లతో నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇవే కాక పరిశ్రమలు, మెడికల్ కళాశాల,వివిధ అభివృద్ధి పనుల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేస్తున్నమని, కాగా రైతు భరోసా పథకంతో పాటు మహిళలకు ఉచిత బస్సు, ప్రతిపక్షాలు మొత్తుకున్న ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. మంథనిలో 30 పడగల ఆసుపత్రిని,100 పడకల ఆసుపత్రిగా మార్చే ప్రయత్నం జరుగుతుందని,పెద్దపల్లి నుండి కాటారం వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. అందులో మహిళా పారిశ్రామిక వ్యక్తులకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. పారిశ్రామిక విధానంలో భాగంగా రాష్ట్రాన్ని మూడు జోనుగా ఏర్పాటు చేస్తామన్నారు.ఓఆర్ఆర్ లోపల ఐటీ కంపెనీలకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ల పరిధిలో పరిశ్రమలు, మిగతా ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ శాసనమండలిలో బడ్జెట్‌లో పశుసంవర్ధక రంగానికి ప్రభుత్వం 1980 కోట్లు కేటాయించిందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72659 కోట్లు కేటాయించి రైతును రాజును చేసే బడ్జెట్ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయడమే గ్రామాలన్నింటిని సమగ్ర అభివృద్ధి చేయాలనేదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.మంథని నియోజక వర్గంలోని గ్రామాల అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలను నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలతో మాట్లాడడం జరిగిందన్నారు. యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.నవ తెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పత్రిక యజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.

ఆపత్కాలం.. అత్యవసరంలో అండగా

ప్రభుత్వ శాఖలు, టోల్ ఫ్రీ నెంబర్లు

సమస్యలుంటే వెంటనే ఫిర్యాదు చేయండి



నవతెలంగాణ - పెద్దపల్లి

నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అయితే వాటిపై ప్రజలకు చాలా మందికి అవగాహన లేదు. దీంతో సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ల సేవలు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతం ఎక్కువగా జరుగుతున్న సైబర్ మోసాల నుంచి సత్వరమే బయట పడేందుకు టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులో ఉంచారు. వేధింపులు, హింసలు, ఇతరత్రా అనేక సమస్యలకు సంబంధించి అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లపై ప్రజలు అవగాహన పెంచుకుని ఆయా సేవలను సద్వినియోగం చేసు కుంటే కొంతైనా మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.



సైబర్ నేరాల కట్టడి : 1930

ప్రస్తుతంలో సమాజంలో సైబర్ నేరాల బారినపడే వారిసంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిరక్షరాస్యులే కాకుండా విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారినపడి మోసాలకు గురవుతున్నారు. అయితే, బ్యాంకుకు వెళ్లకుండా సత్వరమే బ్యాంకు ఖాతా లావాదేవీలను కట్టడి చేసేందుకు టోల్ ఫ్రీ నంబరు 1930కు ఫిర్యాదు చేయొచ్చు.

మానసిక సమస్యలు : 14416

మీరు మానసిక ఇబ్బందులతో బాధపడుతున్నారా.. ఒత్తిడికి గురై ఇబ్బంది పడేవారు, లేదా వారి కుటుంబీకులు, మిత్రులు 14416 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారమివ్వండి.. మీ సమస్యను అర్థం చేసుకుని దానినుంచి బయటపడేలా సహకరిస్తారు.

నిరాదరణకు గురయ్యే వృద్ధులు : 14567

వయోభారంతో బాధపడుతున్న వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారా? కన్న బిడ్డలు తల్లిదండ్రులను ఆదరించకపోయినా ఆ సమాచారాన్ని ఎవరైనా టోల్ ఫ్రీ నెంబరు 14567కు అందిస్తే చాలు.. ప్రభుత్వాధికారులు స్పందించి కుటుంబీకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తారు. ఇంకా అవసరమైతే డివిజనల్ స్థాయి మెజిస్ట్రేట్ విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తారు.

వేధింపులకు గురయ్యే మహిళలు : 181

రోడ్డుపై వెళ్తుండగా ఆకతాయిలు వేధించినా, నిత్యం భర్త చేతిలో హింసకు గురైనా.. ఇలా వేధింపులకు గురయ్యే మహిళలు టోల్ ఫ్రీ నెంబరు 181కు కాల్ చేస్తేచాలు నిమిషాల్లోనే 'సఖి' కేంద్రానికి చెందిన వాహనం తరలివస్తుంది. బాధితులకు అవసరమైన అన్ని సేవలు అందిస్తుంది. అవసరమైతే ఉచితంగా వసతి, పోలీసుల సేవలు, వైద్యం, న్యాయం అందించేలా సాయమందిస్తారు.

విద్యుత్ సమస్యలు : 1912

కరెంట్ బిల్లులు, మీటరు కనెక్షన్ మంజూరు చేయడంలో జాప్యం.. ఇలా విద్యుత్ పరమైన ఇబ్బందులు, సమస్యలు ఉంటే నేరుగా టోల్ ఫ్రీ నెంబరు 1912 0 18004250028 5 .. అక్కడున్న అధికారులు సమస్యకు పరిష్కారమార్గం చూపుతారు.

బాలల సంరక్షణ : 1098

బడీడు పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తున్నా.. మైనర్లకు వివాహం చేస్తున్నా మీ దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1098కు సమాచారమివ్వొచ్చు. సమాచారం అందగానే సంబంధిత ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్, కార్మికశాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేస్తారు.

గ్యాస్ లీక్ : 1906

ఇంట్లో వంటకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లీకవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1906కు సమాచారం అందిస్తే పరిష్కారం చూపుతారు. ఏ కంపెనీ సిలిండర్ అయినా ఇదే టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయొచ్చు.

హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన కలిగి ఉండాలి

- దయా అరుణ,

జిల్లా మహిళా సాధికారత కేంద్రం, పెద్దపల్లి



ప్రభుత్వ హెల్ప్‌లైన్ నెంబర్‌లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. హెల్ప్‌లైన్ నెంబర్‌లపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కలిపిస్తున్నాం.

మంథని మున్సిపాలిటీని

అన్ని రంగాల్లో ముందుంచుతాం

- మంథని పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం
- మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పట్టణ అభివృద్ధికి ముందడుగు వేస్తాం
- మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా-సురేష్ రెడ్డి

నవతెలంగాణ-మంథని

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రిరమా-సురేష్ రెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ మంథని పట్టణంలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలతో పాటు రహదారులు,సీసీ రోడ్లు,సెంట్రల్ లైటింగ్ సిస్టం,డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో మొక్కలను నాటి పర్యవరణాన్ని కాపాడడానికి ప్రజలతో మమేకమై మొక్కలను నాటుతున్నా మన్నారు. ప్రజలకు హానికరమైన కొనో కార్పస్ చెట్లను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.మంథని పట్టణ అభివృద్ధిని చేయుటకు రూ.38 కోట్లు10 ప్యాకేజీలతో టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా మంజూరైనవని,వాటి ద్వారా పట్టణంలో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణములోని 13 వార్డులకు రూ.13.95 కోట్లతో ఏడు ప్యాకేజీలతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులను చేపట్టుటకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. మంథని మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి రూ.4 కోట్లు టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా త్వరలో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నూతన వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కొరకు అన్ని హంగులతో రూ.3 కోట్లతో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. మంథని పట్టణంలో నూతన డంపు యార్డు నిర్మాణం కొరకు రూ.రెండు కోట్లు కేటాయించడం జరిగిందని, ఎస్డీఎఫ్ నిధులు ద్వారా మంథని పట్టణంలో సీసీ రోడ్లు, డ్రెయిన్స్,షాపింగ్ కాంప్లెక్స్,కమ్యూనిటీ హాల్స్,మొదలగు పనులు చేయుటకు ఎస్డీఎఫ్ నిధుల కిందరూ.1కోటి రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. పట్టణంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్, విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్,మహిళా భవనం సంబంధించిన పనులు పూర్తి అయ్యాయని అన్నారు. అమృత్2-0 కింద పట్టణానికి నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పైప్‌లైన్ వేయుటకు అమృత్ ప్యాకేజీ-1పథకం కింద రూ.12.10 కోట్లు మంజూరైనవని,పనులు జరుగుతున్నాయన్నారు. వన మహోత్సవం కొరకు గ్రీన్ బడ్జెట్ కింద రూ.38 లక్షలతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. మంథని పట్టణంలో ప్రాపర్టీ టాక్స్ 2023-24 సంవత్సరానికిగాను 85.70శాతం పన్నులు వసలు చేయడం జరిగిందన్నారు. మంథని పట్టణ అభివృద్ధి కోసం అధికారుల సహాయ సహకారంతోపాటు కౌన్సిలర్లు, ప్రజల ప్రోత్సాహంతో పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. మంథని మున్సిపల్ పారిశుద్ధ్య, ఇతరత్రా అంశాల నిర్వహణలో ముందు వరుసలో ఉండడం కోసం ప్రజల సహకారం స్థానిక అధికారుల ప్రోత్సాహంతో ముందుకు సాగుతమన్నారు. గత పాలకుల మాదిరి కాకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఎలాంటి అవకతవకలు లేకుండా ముందుకు సాగుతున్నామన్నారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పాలకవర్గ సభ్యులు పనిచేస్తున్నారని,రాబోయే రోజుల్లో మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశలో ప్రయాణించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు.



రామగుండం ముఖచిత్రాన్ని మారుస్తాం

- ప్రజా పాలనలో యువతకు అండగా ఉంటాం
- ఈ ప్రాంత బొగ్గు గనులను సింగరేణికే ఇవ్వాలి
- అభివృద్ధిని అడ్డుకునే వారిని ప్రజలు గమనిస్తున్నారు
- నన్ను గెలిపించిన ఈ గడ్డ రుణం తీర్చుకుంటా
- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్



రామగుండం నియోజకవర్గాన్ని కొత్త ఒరవడిలోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ప్రకటించారు. 8 నెలల కాంగ్రెస్ పాలనలో రూ. 300 కోట్ల నిధులు సమీకరించామని, అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రాంత బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక సంవత్సరంలో నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామని, రామగుండాన్ని తెలంగాణలో మోడల్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

– నవతెలంగాణ, కోల్‌సిటీ/ గోదావరిఖని

నవతెలంగాణ : ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎలా ఉంది ?

ఎమ్మెల్యే: ప్రజలకు హామీ ఇచ్చినట్లుగానే మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే ఎక్కడ కూడా రాజీ లేకుండా నియోజవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేయకుండా ముందుకెళ్తున్నాం. ఇప్పటికే నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రూ.300 కోట్ల నిధులు నియోజకవర్గానికి తీసుకురావడం జరిగింది. దాంట్లో రూ.100 కోట్లు టీయూఎఫ్ఐడీసీ నుంచి తీసుకురావడం జరిగింది. ఇవే కాకుండా మొదటి విడతలో భాగంగా ముఖ్యమంత్రి గారు ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డెవెలప్ మెంట్ ఫండ్) కింద రూ.10 కోట్లు కేటాయించారు. డీఎంఎఫ్‌టీ నుంచి రూ.10 కోట్లు కూడా తీసుకువచ్చాం. ఇవి రెండు కాకుండా అమృత్ స్కీం కింద రూ. 150 కోట్లు అమృత్ పథకం కింద నాలుగు ఎస్టీపీలకు ప్లాన్ చేశాం. ఈ రోజు ఆ ఎస్టీపీల పనులు ప్రారంభమయ్యాయి. రూ 100 కోట్లతో రూరల్ ఏరియాలో పాలకూర్తి, అంతర్గాం మండలాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ప్రారంభించ బోతున్నాము. రూ.120 కోట్లతో పనులు బండలవాగు ప్రాజెక్టు పనులు దీపావళికి చేపట్టబోతున్నాము. సంబంధిత ప్రొసీడింగులు వచ్చాయి. టీయూఎఫ్ఐడీసీ నిధుల్లో కేవలం లక్ష్మీనగర్ అభివృద్ధికే రూ.36 కోట్లు కేటాయించి పనులు చేపట్టబోతున్నాము. టెండరు ముగిసింది. అగ్రిమెంట్ రెండు మూడు రోజుల్లో అవుతుంది. రోడ్లు, డ్రెయినేజీలు, స్ట్రీట్‌లైట్లు, సెంట్రల్ లైటింగ్ పనులు, మరో వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని ఆశిస్తున్నాము. ఫ్రూట్ మార్కెట్‌కు రూ. రెండు కోట్లు కేటాయించాము. వెజిటెబుల్ మార్కెట్ రెనెవేషన్‌కు రూ. 2.50 కోట్లు కేటాయించాం ఇది కూడా టెండరు పూర్తయ్యింది. గోదావరిఖనిలో మేజర్ ఓపెన్ డ్రెయిన్లయిన కూరగాయల మార్కెట్, తిలక్ నగర్, మార్కెండేయ కాలనీ, ఫైవ్ ఇంక్లైన్‌కు సంబంధిచిన పెద్ద ఓపెన్ డ్రెయిన్ల కన్‌స్ట్రక్షన్ సరిగా లేకపోవడంతో వర్షాకాలం ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి రూ. కోట్ల నిధులు కేటాయించి పనులు చేపట్టబోతున్నాము. టీయూఎఫ్ఐడీసీ డివిజన్లోని అంతర్గత రోడ్లు, నాళాలు, డ్రెయినేజీ పనులకు రూ. 20 కేటాయించాము. పదిరోజుల్లో పనులు ప్రారంభమవుతాయి. గత ప్రభుత్వం 10 ఏళ్ల నుంచి ఫ్రూట్ మార్కెట్ రాబోతోంది అని ఊరించింది కానీ ఇప్పటివరకు రాలేదు. ఇటీవల మేము సింగరేణి జీఎం ను కలిసి ఆ మార్కెట్ కు సంబంధిచిన ల్యాండ్ కేటాయింపులు సింగరేణి మునిసిపాలిటీకి కేటాయించేలా చర్యలు తీసుకున్నాము. పనులన్నీ ఒక స్టేజీకి వచ్చాయి. ఐదారు నెలల్లో ఏ గల్లీకి వెళ్లినా అద్భుతంగా అన్ని అభివృద్ధి పనులు అయిపోయి ఉంటాయి. 8 నెలల స్వల్ప కాలంలో అందరి మంత్రుల సహకారంతో పెద్దమొత్తంలో నిధుల సేకరణ చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నాము.

నవతెలంగాణ : జెన్‌కో పునరుద్ధరణకు ఎలా ముందుకెళ్తున్నారు ?

ఎమ్మెల్యే: నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపడుతునే వాటితో పాటు సమానంగా ఎన్టీపీసీ 3లి 800 రామగుండంలో జెన్‌కో ద్వారా 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టుల పనులు ప్రారంభించబోతున్నాము. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలు నెలకొల్పి నిరుద్యోగ యువత, మహిళలకు ఉపాధి కల్పించే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. ఒక సంవత్సరంలో నియోజకవర్గ రూపురేఖలు మార్చబోతున్నాము. ఈ ప్రాంతం అభివృద్ధి చేందాలన్నా ఆలోచనతో, ఇక్కడి వ్యాపారాలు అభివృద్ధి చెందాలన్న ఆశయంతో ముందుకెళ్తున్నాము. దానిలో భాగంగానే ప్రజలందరి మద్దతుతో న్యూ ఆశోక్ థియోటర్ నుంచి చౌరస్తా, అక్కడి నుంచి రీగల్ షఉ మార్ట్ అక్కడి నుంచి వెంకటేశ్వర్ సైకిల్ స్టోర్ వరకు సింగరేణి క్వార్టర్లను తొలగించి కరీంనగర్ మాదిరిగా గోదావరిఖనిని తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోంది. దీంతో వ్యాపారాలు పెరిగి ఉపాధి సైతం పెరిగే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రజలందరి సహకారంతో ఈ ప్రాంతాన్ని బ్రహ్మాండంగా తీర్చిదిద్దుతాం.

నవతెలంగాణ : గనుల వేలంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి

ఎమ్మెల్యే: గనుల వేలాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాష్ట్రంలోని బొగ్గుగనులను సింగరేణికే అప్పగించాలి. ఇప్పటికే కేంద్ర ఎనర్జీ మంత్రి, బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని సైతం కలిసి స్వయంగా ఉపముఖ్యమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. సింగరేణికే గనుల నిర్వహణ అప్పగించి ఈ ప్రాంత ఉనికిని కాపాడాలని కోరుతున్నాం. సింగరేణిలోని 11 డివిజన్‌లలోని మేజర్ 3 డివిజన్‌లు ఈ ప్రాంతంలో ఉన్నాయి. సింగరేణికే ఇక్కడి గనులు కేటాయిస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈ విషయాన్ని కిషన్ రెడ్డికి వివరించాం. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మన రాష్ట్రానికి చెందిన వారే కనుక తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా సింగరేణికే ఇక్కడి గనులను కేటాయిస్తారని ఆశిస్తున్నాము.

నవతెలంగాణ : మీ గెలుపులో కీలకమైన యువత కోసం ఏం ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నారు ?

ఎమ్మెల్యే: ఉద్యోగాల పేరుతో పదేళ్ల పాటు ఈ ప్రాంత యువతను గత ప్రభుత్వం మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వారంత కృషి చేశారు. యువతకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి కాంగ్రెస్ పార్టీ నుంచి కృషి జరుగుతోంది. వారి భవిష్యత్ జీవన గౌరవాన్ని మరింత పెంచేలా స్కిల్ డెవెలప్‌మెంట్ యూనివర్సిటీనీ స్థాపించబోతున్నాము. దీనిలో భాగంగా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం కాబోతోంది. ఇది ఈ ప్రాంత యువతకు ఇది ఎంతో ఉపయోగం. సింగరేణి ద్వారా కూడా తిలక్ నగర్ డౌన్‌లో ఒక స్కిల్ డెవెలప్‌మెంట్ ఇనిస్టిట్యూషన్ ఏర్పాటు చేయించి యువతకు ట్రెయింగ్ ఇప్పించి, ఉద్యోగాలు కల్పించేలా కృషి చేస్తున్నాం. 8 నెలల స్వల్ప కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో ఇప్పటి 35 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ఇటీవలే జాబ్ క్యాలెండర్‌ను సైతం విడుదల అయ్యింది ప్రజా పాలనలో నిరుద్యోగులకు వారి విద్యా అర్హతలను బట్టీ పైరవీలకు తావులేకుండా, అంత్యంత పారదర్శకతతో ఉద్యోగాల కల్పనకు ఈ ప్రభుత్వం ముందుకెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ యువతకు పూర్తిస్థాయిలో అండగా ఉండి వారికి రావాల్సిన, కావాల్సిన ఉద్యోగాలు ఇచ్చేందుకు గొప్ప ప్రయత్నం సాగుతోంది. స్కిల్ యూనివర్సిటీ డెవలప్‌మెంట్ భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా ఇతర దేశాల పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి ఒప్పందాలు చేసుకొని ఉద్యోగ అవకాశాలను పెంచేలా ప్రయత్నం కొనసాగిస్తున్నారు.


నవతెలంగాణ : అభివృద్ధి పనుల్లో స్థానికంగా మీపై వస్తున్న ఆరోపణలపై మీ కామెంట్ ?

ఎమ్మెల్యే : ప్రతిపక్షంలో ఉన్న వారు చేసే అభివృద్ధి పనుల్లో దుమ్మెత్తిపోయడం సరికాదు రామగుండం మునిసిపల్ కమిషనరేట్‌కు సంవత్సరానికి వంద కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసింది. కేవలం రూ.40 కోట్లు ఇస్తే అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు రాక రోడ్డు మీద పడ్డారు. 8 నెలల కాలంలో మూడు వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. బీజేపీ నాయకులైన బండి సంజయ్, కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులుగా ఉన్నప్పటికీ ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక్క పైసా తేలేకపోయారు. అంతే కాకుండా సింగరేణికి గనులను కేటాయించడంలో విఫలమవతున్నారు. ఈ ప్రాంతం ప్రజలు విజ్ఞులు, తెలివిమంతులు వారు అందరినీ గమనిస్తున్నారు. అందుకే మోసం చేసిన వారికి డిపాజిట్లు కూడా దక్కకుండా చేసి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన ఈ గడ్డ రుణం, నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటా ఒక్క సంవత్సరంలో నియోజకవర్గ రూపురేఖలు మార్చి రామగుండాన్ని తెలంగాణలో మోడల్‌గా మారుస్తానని నవతెలంగాణ వేడుకగా హామీ ఇస్తున్నా. ప్రజలందరూ అభివృద్ధికి సహకరించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను.


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు, నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
Veterinary Assistant Surgeon
Ramagundam, Peddapally Dist.


గుండేటి మధు యాదవ్
మాజీ సర్పంచ్-హరిపురం
మం॥ ఓదెల, పెద్దపల్లి జిల్లా


Fist play school in 8 incline colony
Integrated CBSE Syllabus for LKG to 5th Class
Ancient Culture, Traditional Values & Modern Technology
గురుకులంలో విద్యాబోధన
... School for Excellence
GOVT. RECOGNISED
Estd. 1986
SRREE VANII PLAY & HIGH SCHOOL
E/M - NURSERY TO X CLASS
OCP-1 Road, 8 incline Colony, Mdl: Ramagiri, Dist. Peddapally


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు సిబ్బందికి
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వచ్ఛదనం-పచ్చదనం
మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని రక్షించండి
పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం..
గృహ వ్యర్థాలను చెత్తకుండీలో పారవేద్దాం..
అంటువ్యాధుల్ని తరిమికొడదాం.
ఎం.ఎ. సలీం
MPDO-అంతర్గాం
మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం-అంతర్గాం
పెద్దపల్లి


నవతెలంగాణ దిన పత్రికకు
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పెద్దపల్లి జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
పాఠకులకు, పాత్రికేయ మిత్రులకు, యాజమాన్యానికి, సిబ్బందికి
నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో..
SYED AFZAL PASHA
TEEMMA President, Peddapally Dist
Linemen- Lakkaram,
Mdl: Mutharam, Peddapally Dist.


మంథని మండల ప్రజలకు, కార్మిక సోదరులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు..
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి..
నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
NAVATELANGANA 9th ANNIVERSARY
సహాయ కార్మిక అధికారి కార్యాలయం
మంథని, పెద్దపల్లి జిల్లా


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు మరియు
నవతెలంగాణ యాజమాన్యానికి, పాఠకులకు, పాత్రికేయులకు, సిబ్బందికి
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వచ్ఛదనం-పచ్చదనం
మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని రక్షించండి
పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం..
గృహ వ్యర్థాలను చెత్తకుండీలో పారవేద్దాం..
అంటువ్యాధుల్ని తరిమికొడదాం.
మండల అధికారులు మరియు సిబ్బంది - రామగిరి
పెద్దపల్లి


రామగుండం ప్రాంత ప్రజలకు, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు..
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రికకు
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
August 01 to 31
నవతెలంగాణ
2015-2024
ANNIVERSARY CELEBRATIONS
P.C.PATEL INFRA PVT. LTD
OCP-V, RG-I Area, Godhavarikhani, RAMAGUNDAM, Peddapally Dist. (T.S)

తెలంగాణకు మణికిరీటం సింగరేణి



• 134 ఘన చరిత్ర • 45వేల కుటుంబాలకు ఉపాధినిస్తున్న నల్లబంగారం



నవతెలంగాణ-గోదావరిఖని:
తెలంగాణకు మణికిరీటం సింగరేణి, సింగరేణి సిరుల మాగాణి, పారిశ్రామిక పురోగతికి తళతళ మెరిసే నల్లబంగారు లోకం. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వెలుగొందుతున్న సింగరేణి. నిజానికి బొగ్గు నిల్వల గుర్తింపు, ఉత్పత్తి ప్రారంభించినప్పటి నుంచి లెక్కేస్తే 134 ఏళ్లు అవుతుంది. మూడు తరాల కార్మికుల చెమటకు బిందువులకు ప్రత్యక్ష నిదర్శనమి గనులు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వందల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టింది. తెచ్చిపెడుతూ ఉంది. జియోలాజికల్ సర్వే ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా ఆరు జిల్లాలోని గోదావరి తీరంలో 22,207 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటివరకు 1,500 మిలియన్ టన్నులకు పైగా బొగ్గును మాత్రమే వెలికితీశారు. మరోవైపు కాలక్రమేణా భూ గర్భగనుల తగ్గుదలు, ఓసీపీలు పెరగడం, యాంత్రీకరణతో కార్మికుల సంఖ్య తగ్గుతోంది. కొత్త కార్మిక చట్టాలు, బొగ్గు గనుల ప్రైవేటీకరణ, కాలుష్య నియంత్రణలో భాగంగా థర్మల్ విద్యుత్ నియంత్రించడం తదితర కారణాలు సింగరేణి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయి.

తగ్గుతున్న కార్మిక భాగస్వామ్యం

కాలానుణంగా అధునాతన యంత్రాల ఆగమనంతో కార్మికుల భాగస్వామ్యం తగ్గుతూ వస్తోంది. 1991లో లక్షకుపైగా కార్మికులు ఉండగా ఇప్పుడా సంఖ్య 45 వేలకు వడిపోయింది. వచ్చే రెండేళ్లలో రిటైర్మెంట్ అయ్యేవారితో ఆ సంఖ్య 25 వేలకు తగ్గనుంది. ఖాళీ స్థానంలో కొత్త నియామకాలు జరగకపోగా, తక్కువ ఖర్చు, ఎక్కువ ఉత్పత్తి కోసం భూగర్భ గనుల కంటే ఓపెన్ కాస్ట్‌లకే మొగ్గు చూపడంతో కార్మికులకు ఉపాధి తగ్గిపోతోంది. అదే సమయంలో కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరగడంతో తక్కువ జీతాలతో ఎక్కువ పనిచేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి.

గనులపై 'ప్రైవేటు' పిడుగు

కొత్త చట్టాల ప్రకారం బొగ్గు గనుల ప్రైవేటీకిరణతో కొత్త బ్లాకులు సింగరేణికి దక్కుతాయా అనే సందేహం కార్మికుల్లో నెలకొ ంది. ఇప్పటికే దేశంలో 50 బ్లాకులను ప్రైవేట్‌వారికిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. సింగరేణిలో 27 భూగర్భ 18 ఓసీపీల్లో ఉత్పత్తి కొనసాగుతోంది. రాబోయే కాలంలో థర్మల్ విద్యుత్‌కు పోటీగా సౌర, పవన, జలవిద్యుత్ లాంటి ఉత్పా దక ఇంధనాల ప్రాధాన్యత పెరుగు తుండడంతో బొగ్గు డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

ఇదీ చరిత్ర..

- 1871లో బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ కింగ్ జార్జ్ అప్పటి ఖమ్మం జిల్లా ఇల్లెందులో బొగ్గు నిల్వలను గుర్తించారు.
- 1886లో బ్రిటిష్ ఇండియాలోని హైదరాబాద్ (డెక్కన్) కంపెనీ లిమిటెడ్ ఇల్లెందులో బొగ్గు వెలికితీత కోసం అనుమతి పొందింది.
- 1889 నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం అయింది. కొన్నేళ్లు ఇలాగే కొనసాగింది.
- 1920లో డిసెంబర్ 23న 'ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)'గా అవతరించింది.
- 1945లో అప్పటి హైదరాబాద్ ప్రభుత్వం సింగరేణి కంపెనీలో మెజారిటీ వాటా కొనుగోలు చేసింది.
- 1949లో హైదరాబాద్ ప్రభుత్వం ఈ కంపెనీని ఇండస్ట్రీయల్ ఫండ్ ట్రస్ట్‌కు అప్పగించింది
- 1956లో ఉమ్మడి రాష్ట్ర అవతరణ తర్వాత కంపెనీల చట్టం ప్రకారం ప్రభుత్వరంగ సంస్థగా మార్పు చెందాయి.
- 1960లో మూడో పంచవర్ష ప్రణాళిక కాలంలో కంపెనీని విస్తరించే క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈక్విటీ, రుణ సాయం పెంచుతూ భాగస్వామ్యం ప్రారంభమైంది. ఫలితంగా కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి సంస్థగా మారింది.
- 1974లో కేంద్రం కంపెనీ మూల ధన వాటాను కేంద్ర బొగ్గు గనుల సంస్థకు బదిలీ చేసింది. అదే ఏడాది కేంద్రం, రాష్ట్రం, సంస్థ మధ్య ఒప్పందం జరిగింది. ప్రస్తుతం సింగరేణిలో కేంద్రం వాటా 49 శాతం, రాష్ట్ర వాటా 51 శాతం ఉంది.

72 మిలియన్ టన్నుల లక్ష్యంగా ముందుకు

ఏటేట ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూ తన రికార్డును తానే బ్రేక్ చేసుకుంటూ సింగరేణి పురోభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగడంలో భాగంగా 2024-25 వార్షిక సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల లక్ష్యంగా నిర్దేశించుకుంది. దక్షిణ భారత దేశ ఇంధన అవసరాలను పరిగణనలోకి తీసుకుంటూ థర్మల్ విద్యుత్ కేంద్రాల డిమాండ్ మేరకు తగినంత బొగ్గును సరఫరా చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉందని.. దీన్ని దష్టిలో ఉంచుకుని ఈ నెలలో రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరాం ఇచ్చిన ఆదేశాల మేరకు ముందుకు సాగుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాలుగు నెలల్లో 21.65 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించాల్సి ఉండగా.. 20.94 మిలియన్ టన్నుల మేరకు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించింది. జులై నెలలో కురిసిన వర్షాల వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రతీరోజూ విలువైనదనిగా భావిస్తూ ఈ ఏడాది నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకోవడానికి రోజుకు 2 లక్షల టన్నుల ఉత్పత్తి, రవాణా జరిగేలా చూస్తుంది. అలాగే 13.5లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించడానికి వీలుగా ఓబీ కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ ఓబీ లక్ష్యాలపై ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. ప్రస్తుతం అడపా దడపా వర్షాల వల్ల ఉత్పత్తికి కొంత ఆటకం అయినప్పటికీ గనుల్లో నిలిచి ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉత్పత్తికి విఘాతం లేకుండా చూస్తున్నారు. ఒక వైపు వర్షాకాలంలో కలిగిన లోటును భర్తీ చేసుకుంటూ ఈ నెలలో ఇచ్చిన లక్ష్యాలను కూడా దాటి ఓవర్ బర్డెన్ తొలగించేందుకు కృషి చేస్తున్నారు.







డ్రిప్ సాగుతో రైతులకు మేలు

తక్కువ ఖర్చు.. ఎక్కువ లాభం

• రాయితీలతో ప్రభుత్వ ప్రోత్సాహం • రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

డ్రిప్ సాగుతో రైతులకు మేలు

నవతెలంగాణ - పెద్దపల్లి

పెట్టుబడి ఖర్చులు పెరగడం, అధిక నీటి వినియోగం, ఏటేటా దిగుబడులు కూడా తగ్గడం వంటి పరిస్థితులు అన్నదాతకు భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కొంతవరకు సాగునీటి ఇబ్బందుల నుంచి గట్టెక్కవచ్చని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా డ్రిప్ సాగును విస్తరించాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు సూచించింది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పాం సాగుకు మాత్రమే డ్రిప్ అమలయ్యేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డ్రిప్ విధానంపై దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చించి వ్యవసాయ, ఉద్యానవన పంటలకు 2024-25 వానాకాలం నుంచే డ్రిప్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఆయిల్ పాంతోపాటు పండ్ల తోటలు, కూరగాయల సాగుకు కూడా డ్రిప్ విధానం అమలు కానుంది. జిల్లాలో ప్రస్తుతం 2500 ఎకరాల్లో ఆయిల్ పాం, 5500 ఎకరాల్లో పండ్లతోటలు, సుమారు 800 ఎకరాల్లో కూరగాయల తోటలు సాగయ్యాయి. ఈ సీజన్లో 2000 ఎకరాల్లో ఆయిల్ పాం సాగుకు, 500 ఎకరాల్లో ఇతర పంటలు అంటే పండ్లతోటలు, కూర గాయలు, డ్రిప్ పద్ధతి ద్వారా సాగయ్యేలా ఉద్యాన వన శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించారు. డ్రిప్ విధానం ద్వారా పంటల సాగును క్రమేణ పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. రాయితీ ఇలా. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీపై పరికరాలు అందిస్తుంది. బీసీ సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80శాతం రాయితీ వర్తిస్తుంది. డ్రిప్ ద్వారా 50శాతం నీటి ఆదాతో పాటు ఎరువులు, కూలీల ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఆసక్తిగల రైతులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులో ఏ పంట సాగు చేస్తారో అనే విషయం తెలపాల్సి ఉంటుంది.

దరఖాస్తులు స్వీకరిస్తున్నాం..

జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి, పెద్దపల్లి



డ్రిప్ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోంది. డ్రిప్ పద్ధతిన సాగు చేయడంతో రైతులకు అనేక లాభాలు ఉన్నాయి. తక్కువ నీటిని ఎక్కువ పంటకు అందించవచ్చు. ఇందుకు గాను డ్రిప్ కోసం ఆసక్తిగల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం.

నవ వసంతాల విజయపతాక

• విజయాలను స్మరిస్తూ దశాబ్దం వైపు దూసుకెళ్తూ..

తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రజల్లో ఎంతో ఆదరణ కలిగిన ప్రజాశక్తి దినపత్రిక నవతెలంగా ణగా అవతరించింది. కార్పొరేట్ లాంటి మేనేజ్‌మెంట్ కాకుండా ఏలాంటి లాభాపేక్ష లేకుండా పోరాటాలకు చిరునామా అయిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సొసైటీగా ఏర్పడి పీడిత ప్రజల పక్షాన నిలబడి వారి గొంతులను వినిపించేందుకు నడుం బిగించింది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం ఇక్కడ శాంతియుత పాలన కొనసాగేందుకు పత్రికలు దోహదం చేయాలనే కోణంలో ముందుకె ళ్తున్నాము. సమతుల్యత పాటిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధానంలో కాకుండా వారిని చైతన్య పరుస్తూ పురోగమి స్తున్నాం. పత్రికలు పదవులు, అధికారం లేని పాలకులు అనే స్ఫూర్తితో సమగ్రాభి వృద్ధిని అందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలను నవతెలంగాణ అందుకుంది. ప్రజాశక్తిగా పనిచేసి ఎందరో సమస్యలకు పరిష్కారం చూపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాశక్తి జర్నలిజం పాఠశాల ద్వారా కఠోర శిక్షణ ఇచ్చి ఎంతో మంది ఉత్తమ జర్నలిస్టులను తయారుచేసి ఈ సమాజానికి అందించింది. ఇక్కడ ఓనమాలు నేర్చుకున్న జర్నలిస్టులు ఇప్పటికే ప్రముఖ పత్రికలు, టీవీ చానెళ్లు, వెబ్ మీడియాలో కీలక స్థానాల్లో పనిచేస్తుండడం గమనించ తగిన విషయం. ప్రజాశక్తి నుంచి నవతెలంగాణగా అవతరించిన తర్వాత నవ ఉత్సాహంతో మరింత పదునైన వార్తలు, కథనాలతో దూసుకెళ్తోంది. విజయవంతంగా నవవసంతాలు పూర్తి చేసుకుని దశాబ్దాంలోకి అడుగుడితోంది. ఎప్పటిలాగే పీడిత ప్రజల పక్షాన నిలబడి, నిష్పక్షపాతంగా, అభూత కల్పనలకు తావులేకుండా, కచ్చితత్వంతో, సరళంగా, సూటిగా రాస్తూ, ప్రభుత్వాలకు ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ మీడియా విలువలను పాటిస్తూ సమాజాన్ని మరింత చైతన్యం చేసేందుకు పత్రిక ద్వారా నిత్యం కృషి జరుగుతోంది. ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ.. పత్రిక పాఠకులు, సిబ్బంది, ఉద్యోగులు అందరికీ శుభాకాంక్షలు.

- నవతెలంగాణ,కోల్‌సిటి

సహజసంపదను నాశనం చేయొద్దని..

గుట్టుగా గుట్టని తొలుస్తున్నవారిపై మౌనం ఏలా

ఫారెస్టు భూముల్లో ప్రకృతి సంపదను కాపాడి భవిష్యత్ తరాలకు ఆ సంపాద అందించే కోణంలో రాసిన గుట్టజరుగుతోంది అనే పేరుతో ప్రజలను ఆలోచింపజేస్తూ, అధికారులను ప్రశ్నిస్తూమ రాసిన ఈ కథనం అటవీ అధికారుల్లో కదలిక తీసుకువచ్చే చర్యలు తీసుకునేలా ఈ కథనం విజయం సాధించింది.





శవాలపై వ్యాపారం చేయొద్దని..

డెత్ సర్టిఫికేట్ల జారీలో అక్రమాల వెలికితీత

మరణించిన వ్యక్తులకు ధృవీకరణ పత్రాలను జారీ చేయడంలో ప్రభుత్వ ఆస్పత్రి అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదనతో అధికారుల తీరును ప్రశ్నిస్తూ రాసిన ఈ కథనం ఎందరినో చదివించింది. దీనిపై స్పందించిన అధికారులు అక్రమార్కులపై చర్య తీసుకునేలా నవతెలంగాణ కృషి చేసింది.

రోడ్డు నిర్మాణంలో లోపాలను ఎత్తి చూపిస్తూ...

రాజీవ్ రహదారిపై పర్యవేక్షణ కరువు

కరీంనగర్ నుంచి గోదావరిఖని మీదుగా మంచిర్యాలకు వెళ్లే రాజీవ్ రహదారి నిత్యం ప్రమాదాలకు అడ్డగా మారింది. దీంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నారు. జనావాసాల నుంచి వేసిన రోడ్డు నిర్వహణను కాంట్రాక్టు సంస్థ పట్టించుకోవడం లేదు అనే కథనంపై పాలకులు స్పందించారు. పూర్తి స్థాయిలో సర్వీసు రోడ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టారు.





మట్టి దొంగలను పట్టించి..

అనుమలు లేని తరలింపు నిలిపివేత

చెరువుపేరిట అనుమతులు పొంది ఎల్లంపల్లి డ్యామ్ మట్టిన తరలిస్తున్న అక్రమార్కుల గుట్టును బయటపెట్టేల నవతెలంగాణ కృషి అభినందనీయం. ఫలితంగా మైనింగ్, ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు స్పందించి మట్టి తరలింపును నిలివేశారు.



వేతనాలు లేకుండా బతుకు సాగదని..

నాలుగు నెలలైన జీతాలు అందని ఉద్యోగుల ఆవేదన

రామగుండంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి ఎన్టీపీసీ పంపు హౌజ్‌లో పని చేస్తున్న కార్మికులకు నాలుగు నెలలైనా వేతనా లు రాకపోవడంతో దుర్భరంగా మారిన వారిజీవ నాన్ని ప్రజలకు చూపించేందుకు నవ తెలంగాణ కృషి చేసింది. దీనిపై అధికారులు స్పందించి వారి వేతనాలు వేశారు. కార్మికుల పక్షాన నిలబడి నందుకు నవతెలంగాణకుఇది ఎంతో సంతృప్తినిచ్చే అంశం.

ప్రశ్నించే కన్నీళ్లకు బాసటగా..

ఇటుక బట్టీల్లో శ్రమదోపిడీ

ఇటుకబట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల కష్టాలు, కన్నీళ్లు, చావులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే వేదనతో రాసిన కథనం. తాత్కాలికంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నా, వేళ్లునుకుపోయిన బట్టీ వ్యాపారుల అక్రమాలను పెకిలించేందుకు కృషి జరుగుతోంది.



కబ్జా కోరలను పీకి వేసేలా..

దొంగ ఇంటి నెంబర్లతో అక్రమాలు

ఇంటి నిర్మాణాలు చేపట్టకుండానే ఖాళీ స్థలాకు దొంగ ఇంటి నెంబర్ల పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్న అక్రమార్కుల గుట్టు బయటపెట్టింది నవతెలంగాణ. కోర్టు వివాదంలో ఉన్న భూమిలో చేపట్టిన నిర్మాణంపై కలెక్టర్ స్పందించి అక్రమంగా నిర్మించి ప్రహరీని కూల్చివేశారు.




సమగ్ర కథనాలు అందిస్తుంది...

వాజిద్ పాషా, కాంగ్రెస్ మైనారిటీ సెల్ ముత్తారం మండల అధ్యక్షుడు

తెలంగాణ ఏర్పడిన తర్వాత పత్రికా రంగంలో ప్రజల మనోభావాలను ఆకాంక్షలను చెప్పుకోవడానికి నవతెలంగాణ పత్రిక ఎంతగానో ఉపయోగపడుతుంది. పత్రికలు, ప్రజలకు మేలు చేసేలా ఉండాలి. ఆ కర్తవ్యాన్ని నవతెలంగాణ దిన పత్రిక నిర్వహిస్తుంది. అనేక సమస్యలకు పరిష్కార మార్గలను ప్రచురింప చేసి ప్రజల మన్ననలు పొందుతున్న నవతెలంగాణ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, వారి సిబ్బందికి నా శుభాకాంక్షలు.







శాస్త్రీయ ఆలోచనా దక్పథంతో వార్త విశ్లేషణ

సుదాటి రవీందర్ రావు
ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ



శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో వార్త కథనాలు ఉన్నాయి.సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి మార్గనిర్దేశనం చేసేలా వార్తలు, కథనాలను నవతెలంగాణ పత్రిక రాస్తుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా సంపాదకీ యాలు, వార్త విశ్లేషణలుఉంటాయి. రాజకీయ ఆర్థిక సమకాలీన అంశాల విషయంలో నవ తెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది. సూటిగా స్పష్టం గా విషయాన్ని పాఠకులకు చేరవేస్తూ తన దైన శైలిలో ముందుకెళ్తుంది. నవతెలంగాణ మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు.

నవతెలంగాణ శైలి ఎంతో ప్రత్యేకమైంది

ఆకోజు అశోక్
మాజీ వార్డు మెంబర్,
అడవీ శ్రీరాంపూర్



పత్రికా రంగంలో ఒక ప్రత్యేకతను నవ తెలంగాణ దిన పత్రిక సంతరించుకుంది. ప్రజా సమస్య లపై తనదైన శైలిలో పత్రికలో ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చూపే విధంగా పని చేస్తోంది. నవ తెలంగాణ 9వవార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, విలేకర్లకు, సిబ్బందికి అభినందనలు.













అనుదినం... జనస్వరం
జగిత్యాల
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



8 పేజీలు | గురువారం 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

నవ వసంతాల విజయపతాక

• విజయాలను స్మరిస్తూ దశాబ్దం వైపు దూసుకెళ్తూ..



తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ప్రజల్లో ఎంతో ఆదరణ కలిగిన ప్రజాశక్తి దినపత్రిక నవతెలంగాణగా అవతరించింది. కార్పొరేట్ లాంటి మేనేజ్‌మెంట్ కాకుండా ఏలాంటి లాభాపేక్ష లేకుండా పోరాటాలకు చిరునామా అయిన భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సొసైటీగా ఏర్పడి పీడిత ప్రజల పక్షాన నిలబడి వారి గొంతులను వినిపించేందుకు నడుం బిగించింది. భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం ఇక్కడ శాంతియుత పాలన కొనసాగేందుకు పత్రికలు దోహదం చేయాలనే కోణంలో ముందుకె ళ్తున్నాము. సమతుల్యత పాటిస్తూ ప్రజలను రెచ్చగొట్టే విధానంలో కాకుండా వారిని చైతన్య పరుస్తూ పురోగమి స్తున్నాం. పత్రికలు పదవులు, అధికారం లేని పాలకులు అనే స్ఫూర్తితో సమగ్రాభి వృద్ధిని అందించేందుకు కృషి చేస్తున్నాం. ఈ ప్రస్థానంలో ఎన్నో విజయాలను నవతెలంగాణ అందుకుంది. ప్రజాశక్తిగా పనిచేసి ఎందరో సమస్యలకు పరిష్కారం చూపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాశక్తి జర్నలిజం పాఠశాల ద్వారా కఠోర శిక్షణ ఇచ్చి ఎంతో మంది ఉత్తమ జర్నలిస్టులను తయారుచేసి ఈ సమాజానికి అందించింది.ఇక్కడ ఓనమాలు నేర్చుకున్న జర్నలిస్టులు ఇప్పటికే ప్రముఖ పత్రికలు, టీవీ చానెళ్లు, వెబ్ మీడియాలో కీలక స్థానాల్లో పనిచేస్తుండడం గమనించ తగిన విషయం. ప్రజాశక్తి నుంచి నవతెలంగాణగా అవతరించిన తర్వాత నవ ఉత్సాహంతో మరింత పదునైన వార్తలు, కథనాలతో దూసుకెళ్తోంది. విజయవంతంగా నవవసంతాలు పూర్తి చేసుకుని దశాబ్దంలోకి అడుగుడితోంది. ఎప్పటిలాగే పీడిత ప్రజల పక్షాన నిలబడి, నిష్పక్షపాతంగా, అభూత కల్పనలకు తావులేకుండా, కచ్చితత్వంతో, సరళంగా, సూటిగా రాస్తూ, ప్రభుత్వాలకు ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ మీడియా విలువలను పాటిస్తూ సమాజాన్ని మరింత చైతన్యం చేసేందుకు పత్రిక ద్వారా నిత్యం కృషి జరుగుతోంది. ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ.. పత్రిక పాఠకులు, సిబ్బంది, ఉద్యోగులు అందరికీ శుభాకాంక్షలు.

- నవతెలంగాణ,జగిత్యాల



చారిత్రక ఆనవాళ్లు, పర్యాటక ప్రసిద్ధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

- వేల ఏండ్ల కోటిలింగాల మొదలుకుని చారిత్రక ప్రాంతాలు, ప్రముఖ ఆలయాలు, పర్యాటక కేంద్రాలు ఎన్నో...
- దేశంలోనే పేరొందిన సిల్వర్ ఫిలిగ్రీ సహా నల్లబంగారం గనులు కొలువైన సింగరేణి వరకు...
- 'నవతెలంగాణ' వార్షికోత్సవం సందర్భంగా సూక్ష్మ ప్రస్తావన!
- ఈ ప్రాంతాలన్నీ చూడదగ్గవీ.. సందర్శించదగ్గవీ...



మానేర్ వాగుపై నిర్మించిన తీగల వంతెన..

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యాటకంగా ఎంతో అభివద్ధి చెందుతోంది. దేశంలోనే ఎంతో పేరొందిన సిల్వర్ ఫిలిగ్రీతోపాటు నల్లబంగారం గనులకు ప్రసిద్ధి చెందిన సింగరేణి ఈ ప్రాంతంలోనే ఉంది. వెలుగులు విరజిమ్మే రామగుండం ఎన్టీపిసి... వందేళ్ల నాటి ఎలగందల్‌ఖిల్లా.. వెయ్యేళ్ల క్రితం నాటి ఆలయ ఆనవాళ్లు.. త్రివేణి సంగమ క్షేత్రంకాళేశ్వరం ఇలా ఎన్నో చారిత్రక స్థలాలు, కట్టడాలు, ఆధ్యాత్మికతను పరిమళింపజేసే ఆలయాలు ఆకర్షిస్తున్నాయి. ఈ ప్రాంతాలన్నీ చూడదగ్గవీ.. సందర్శించదగ్గవీ కావడం నేపథ్యంలో 'నవతెలంగాణ' వార్షికోత్సవం, ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లా పర్యాటక, ప్రసిద్ధి విశేషాలపై సూక్ష్మ ప్రస్తావన ఇదీ..

కొండల మధ్య రాముని గుండాలు :

రామగుండం నుంచి 2 కిలోమీటర్ల దూరంలో కొండల మధ్య ముచ్చగొలిపే చారిత్రక ప్రాంతం రాముని గుండాలు. కొండపైకి ఎక్కి చూస్తే కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలను కలిపే గోదావరి నది, సింగరేణి బొగ్గు గనులు, వెలుగులు విరజిమ్మే రామగుండం ఎన్టీపిసి విద్యుత్ కేంద్రం కనువిందు చేస్తాయి.

నాలుగు నూర్ల దేవాలయాలు :

కరీంనగర్ జిల్లా కేంద్రానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగునూరులో పూర్వం చాళుక్యులు, కాకతీయుల సామంతరాజులు 4 గుట్టలను కలుపుతూ కోటను నిర్మించి, పరిపాలన సాగిం చారు. బౌద్ధుల కాలం నాటి శాసనాలు, విగ్రహాలు, స్మారక చిహ్నాలు ఉన్నాయి. గంగాధరుడు నిర్మించిన త్రికూటాలయం నాటి శిల్పకళా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకప్పుడు 400 దేవాలయాలు ఉండేవని, నాలుగు నూర్ల దేవాలయాలు ఉన్న ఊరు కాస్త నగునూరుగా స్థిరపడిందని చరిత్ర చెబుతోం ది గ్రామం వెలుపల అతి సుందరమైన పెద్ద నాగశిల్పం ఉంది. హైదరాబాద్ కు చెందిన కాసుగంటి నారాయణ రావు ట్రస్టు ఆధ్వర్యంలో రూ.3 కోట్లతో పురాతన ఆలయాల పునరుద్ధరణ పనులు జరుగుతు న్నాయి.

దక్షిణకాశీ.. వేములవాడ:

కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆదాయం లో తిరుపతి తర్వాత రెండోది, దక్షిణకాశీగా కీర్తిగాంచిన ఈ ఆలయాన్ని కళ్యాణి చాళుక్య వంశీయుడైన ఆరో విక్రమా దిత్యుడు వెయ్యేళ్ల క్రితం నిర్మించాడని శాసనాలు చెబుతు న్నాయి. కోడె మొక్కు ఆచారం ఇక్కడ తప్ప రాష్ట్రంలో మరె క్కడా లేదు. మతసామరస్యానికి ప్రతీకగా దర్గాతోపాటు జైన దేవాలయాలు ఇక్కడ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



వందేళ్ళ నాటి ఎలగందుల ఖిల్లా...


కాకతీయులు, బహమనీలు, కుతుబ్షాహీలు, మొగలులు, అసఫ్ జాహీలకు రాజధానిగా విలసిల్లిన ఎలగందుల కరీంనగర్ కు 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి కోట కొండపై మసీదు ఉంది. దాని మీనార్ ఒకటి కదిపితే కదులుతుందని అంటారు. లోపల బంగారు రంగు చిత్రాలు చూపరులను ఆకర్షిస్తాయి.

త్రివేణి సంగమ క్షేత్రం.. కాళేశ్వరం:

కరీంనగర్ కు 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాళేశ్వరం.. శ్రీశైలం, ద్రాక్షారామం అంతటి విశిష్టమైంది. గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు సంగమించే చోటిది. ప్రధాన ఆలయం లో కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి లింగాలు ఒకే పానపట్టంపై ఉండటం విశేషం. ఇక్కడి లింగంపైన గల నాసికలో ద్రవం పోస్తే త్రివేణి సంగమంలో కలుస్తుందని ప్రతీతి. ప్రధాన ఆలయానికి కిలోమీటర్ దూరంలో ముక్తీశ్వరాలయం ఉంది. దీని చుట్టూ ఉన్న చిన్నచిన్న రాళ్లలో నుంచి విభూది రాలడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కాళేశ్వరంకు 26 కిలోమీటర్ల దూరంలో గోదావరిపై నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు తొలిమెట్టు మేడిగడ్డ. కాళేశ్వరం సమీపంలోని కన్నెపల్లి వద్ద కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని లక్ష్మి పంప్ హౌజ్ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టులో తొలి పంప్ హౌజ్ గా ప్రసిద్ధి చెందింది.

బౌద్ధ స్తూపం.. ధూళికట్ట...

ఎలిగేడు మండలంలోని ధూళికట్ట గ్రామం కరీంనగర్ కు 28 కిలోమీటర్ల దూరంలో ఉంది. 1975 నుంచి 77 వరకు జరిపిన తవ్వకాల్లో నాటి కోట, బౌద్ధ స్తూపం బయటపడ్డాయి. కోట ముఖద్వారం వద్ద రాగి నాణేలు, మట్టి బొమ్మలు దొరికాయి.



నసింహుని క్షేత్రం.. ధర్మపురి :

కరీంనగర్ కు ఉత్తరాన 70 కిలోమీటర్ల దూరంలో ధర్మపురి నసింహుని క్షేత్రం ఉంది. అర్ధాయుష్కు డైన కుమారుడి కోసం బలివర్మ మహారాజు దేవతాయాగం చేసి, విజయం సాధించడం, ప్రజలు ధర్మబద్ధంగా జీవించడం కారణంగా ధర్మపురిగా వాసికెక్కింది. పద్మాసనంలో లక్ష్మీ సమేతుడై వెలసిన నరసింహస్వామితోపాటు, రామలింగేశ్వరాలయం పక్కపక్కనే ఉండి శైవ, వైష్ణవ సమ్మేళనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

మంత్రపురి.. మంథని :

అనాదిగా వైదిక సంస్కతి వైభవాన్ని పరిరక్షిస్తున్న మంత్రపురి ప్రస్తుతం మంథనిగా పిలువబడుతోంది. కరీంనగర్ కు 70 కిలోమీటర్ల దూరంలో గోదావరి నదీతీరాన వెలసిన గౌతమే శ్వరాలయంలోని బ్రాహ్మణోత్తములు వేదాధ్యయనంలో మేటిగా నిలిచారు. అప్పట్లో మంథనికి వాస్తు అక్కరలేకుండా నాలుగు దిక్కులా 4 శివలింగాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతం వాటిని దాటి, విస్తరించింది.

రామాలయం.. ఇల్లందకుంట :

హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో శ్రీసీతారామచం ద్రస్వామి ఆలయం ఉంది. దండకారణ్యంలో వనవాసం చేస్తున్న సీతాలక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడు ఈ ప్రాంతానికి చేరుకున్నారని. దశరథుని మరణవార్త తెలిసి ఇల్లంద గింజలతో తర్పణం వదిలారని ప్రతీతి. నల్లగొండ జిల్లాకు చెందిన రాఘవరెడ్డి ఈ దేవాలయాన్ని నిర్మించారని చరిత్ర చెబుతోంది.

రాజ భవనాలు.. రామగిరి ఖిల్లా:

పెద్దపల్లికి 20 కిలోమీటర్ల దూరంలో గోదావరి నదీ తీరాన శత్రుదుర్భేద్యమైన రామగిరి ఖిల్లా ఉంది. ఇక్కడి కోటలో సీతారామలక్ష్మణలు కొంతకాలం నివసించి దాతుర్మస్య వ్రతం ఆచరించినట్లు స్థానికులు చెప్పుకుంటారు. కోట లోపల గల అనేక రాజ భవనాలు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నాయి. ఇక్కడి ప్రకతి సౌందర్యానికి ఆకర్షితుడైన ఔరంగజేబు దీన్ని ఆరామ్ గిరి అని పిలిచారంటారు.

సైనిక స్థావరం.. జగిత్యాల ఖిల్లా :

కరీంనగర్ కు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల ఖిల్లాను జాఫరుద్దాలా హయాంలో ఫ్రెంచ్ ఇంజినీర్లు నిర్మించారు. 20 ఎకరాల విస్తర్ణంలో పూర్తిగా రాతితో నిర్మించిన ఈ ఖిల్లా నాడు సైనిక స్థావరంగా ఉండేది. ఇప్పటికీ చెక్కు చెదర కుండా చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది.

శాతవాహనుల రాజధాని.. కోటిలింగాల

శాతవాహనుల రాజధాని కోటిలింగాల, వెల్గటూర్ మండ లానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో ఎక్కడ చూసినా శివలింగాలు, శిల్పకళా ఖండాలు, ఖండాల ఖండిక లు కనిపిస్తుంటాయి. పురవాస్తు శాఖవారు జరిపిన తవ్వకాల్లో శాత వాహనుల హయాంలోని నాణేలు. ఇతర స్మారక చిహ్నాలు వెలుగు చూశా యి. ఇక్కడి గోదావరి నది నది ఒడ్డున శ్రీకోటేశ్వరస్వామి ఆలయం ఉంది.



పురావస్తు ప్రదర్శన శాల :

కరీంనగర్ బస్టాండ్ ఎదురు గా ఉన్న పురావస్తు ప్రదర్శన శాలను 1964లో నెలకొల్పి, 1984లో అదునీకరించా రు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తవ్వకాల్లో వెలుగుచూసిన శాతవాహనులు, కాకతీయులు, అసఫ్జాహీల చిహ్నాలు, నాణేలు, స్టాంపులు, యుద్ధ సామగ్రి, పుణ్యక్షేత్రాల అవశేషాలను ఇక్కడ ఉంచారు.

కోర్కెలు తీర్చే అంజన్న.. కొండగట్టు..



మల్యాల మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు. కరీంనగర్ కు 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. 300 ఏళ్ల కింద ఈ ఆలయం నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇప్పుడున్న గుడి మాత్రం 160 ఏళ్ల కింద కష్ణారావు దేశముఖ్ నిర్మించారు. భక్తుల కోర్కెలు తీర్చే దేవునిగా ఆంజనేయస్వామీగా పేరు పొందారు. కొండల రాయుని కోట, గుహలు, బొజ్జ పోతన, సీతమ్మవారి కన్నీటి గుంటలు చూడదగినవి. ఏటా రెండు సార్లు ఇక్కడ హనుమాన్ జయంతి వేడుకలు జరుగడం ప్రత్యేకత.

సైఫన్.. నాగులపేట

కోరుట్లకు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాగులపేట సైఫన్ ఆసియా ఖండంలోనే అరుదైన నిర్మాణంగా కీర్తిగాంచింది. భూగర్భంలోకి కాలువలోని నీరు మాయమై, వాగు దాటాక తిరిగి ప్రత్యక్షమవుతుంది. కింద కాలువ, పైన వాగు ఉండటం ఈ సైఫన్ ప్రత్యేకత.

వీరభద్రస్వామి.. కొత్తకొండ

భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ కోరమీసాల వీరభద్ర స్వామి దేవస్థానం అతి పురాతనమైంది. కాకతీయ రుద్రేశ్వరుని కాలం క్రీ.శ. 1410లో మల్లికార్జున పండితుని మనవడైన కేదారిచే ఆలయ నిర్మాణం జరిగింది. ఏటా సంక్రాంతికి జరిగే జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.

ఆలయాలు.. ప్రత్యేక ప్రాంతాలు

సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో దుబ్బ రాజేశ్వరస్వామి, ఓదెల మల్లికార్జునస్వామి, ఇల్లంతకుంట మండలంలోని జంగంపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి, గంగాధర మండలంలోని నందగిరి లక్ష్మీనర్సింహస్వామి, రాయికల్లోని కేశవనాథ పంచముఖ లింగేశ్వర త్రికూట ఆలయాలు, కోరుట్ల మండలంలోని నాగులపేట సైఫన్, మొలంగూరు ఖిల్లా సందర్శించదగినవి.

ఇక కరీంనగర్ లో సమీపంలో మానేర్ వాగుపై తీగల వంతెన, లోయర్ మానేర్ డ్యామ్ ఉన్నాయి. డ్యామ్ ప్రక్కనే ఉజ్వల పార్క్, డీర్ పార్క్ పర్యాటకులను ఆకర్శిస్తున్నాయి, నిర్మాణంలో ఉన్న మానేర్ రివర్ ఫ్రంట్ పూర్తి అయితే మరింత పర్యాటక శోభ కరీంనగర్ కు రానుంది.



ధర్మపురి క్షేత్రం



రామగిరి ఖిల్లా

- జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ
- సాంకేతిక విద్యకు కేరాఫ్ కొండగట్టు జేఎన్టీయూ
- వ్యవసాయ రంగానికి దన్నుగా పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానం
- దాంతోపాటే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ
- రాష్ట్రంలోనే రెండోది కోరుట్ల పశు వైద్య కళాశాల

జగిత్యాల ఎడ్యుకేషన్ హబ్



నవతెలంగాణ- జగిత్యాల

దేశానికి స్వాతంత్ర్య దినోత్సవం 78 ఏండ్లు పూర్తి చేసుకుంది. 78 ఏండ్లల్లో ఉద్యమాల ఖిల్లాగా పేరుగాంచిన జగిత్యాల అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. జగిత్యాల జిల్లాలో ఇప్పటికే పలు సాంకేతిక కోర్సుల కాలేజీలు సేవలందిస్తున్నాయి. 2008లో కోరుట్లలో పశువైద్య కళాశాల మంజూరైంది. తొలుత తాత్కాలిక భవనాల్లో కాలేజీ నిర్వహించినా.. అనంతరం పట్టణ సమీపంలోనే సకల హంగులతో పశు వైద్యకళాశాల ఏర్పాటైంది. కొన్నేళ్లుగా ఆ కళాశాల సేవలందిస్తున్నది. పశువుల్లో అద్దెగర్భంతో పాటు ఎన్నో ప్రయోగాలు చేస్తున్నది. 1980 దశకంలో వ్యవసాయ శాఖ జగిత్యాల సమీపంలోని పొలాస శివారులో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానాన్ని ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో పలు వ్యవసాయ విద్యా సంస్థలు సైతం ఉనికిలోకి వచ్చాయి. దాదాపు 20 ఏళ్ల కిందటే పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం అనుబంధంగా అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేశారు. 2008లో పొలాస వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలోనే వ్యవసాయ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేశారు. దాదాపు పన్నెండేళ్లుగా వ్యవసాయ కళాశాలలో బోధన సాగుతున్నది. పాలిటెక్నిక్ కాలేజీ, అగ్రికల్చర్ బీఎస్సీ కాలేజీ ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా కొనసాగుతున్న నేపథ్యంలో జగిత్యాల కాలేజీ విశ్వవిద్యాలయంగా అప్‌గ్రేడ్ చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. నాలుగేళ్ల కిందట అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, జగిత్యాల అగ్రికల్చర్ కాలేజీని, పరిశోధన స్థానాన్ని కలిపి విశ్వవిద్యాలయ స్థాయికి పెంచాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు. ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

పెద్ద సంఖ్యలో గురుకులాలు..

సాంకేతిక, వైద్య విద్య సంస్థలతో పాటు జిల్లాలో పలు గురుకులాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలు, మైనార్టీ గురుకులాలను జిల్లాలో ఏర్పాటు చేశారు. సంక్షేమ శాఖ జిల్లాలో ఐదు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయగా, అందులో దాదాపు 3వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. కోరుట్ల పట్టణంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా గురుకుల డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేశారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఐదు మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారు. ఈ ఐదు గురుకుల పాఠశాలల్లో 2,300 మంది విద్యార్థులు చదువుతున్నారు.

సాంకేతికకు కేరాఫ్‌గా జేఎన్టీయూ కాలేజీ

జగిత్యాల జిల్లాలో సాంకేతిక విద్యకు పర్యాయపదంగా నిలుస్తున్నది కొండగట్టు వద్ద ఏర్పాటైన జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీ. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అనుబంధంగా నిర్వహిస్తున్న ఈ కాలేజీ ముందు జిల్లా కేంద్రంలో తాత్కాలిక పద్ధతిలో నిర్వహించి, అనంతరం పూర్తిస్థాయి భవనంలోకి మార్చారు. కొడిమ్యాల మండలం నాచుపల్లి సమీపంలో కొండగట్టు పుణ్యక్షేత్రానికి చేరువగా అత్యాధునిక పద్ధతిలో, సకల వసతులతో జేఎన్టీయూ కాలేజీ భవనం, వసతిగృహం నిర్మించారు. ఈ కాలేజీలో మూడు బ్రాంచుల్లో బీటెక్ కోర్సులను నిర్వహిస్తున్నారు. జేఎన్టీయూ కాలేజీలో చదివిన విద్యార్థులు ఇప్పటికే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా దేశ, విదేశాల్లో సేవలందిస్తున్నారు.

ఆపత్కాలం.. అత్యవసరంలో అండగా

ప్రభుత్వ శాఖలు, టోల్ ఫ్రీ నెంబర్లు

సమస్యలుంటే వెంటనే ఫిర్యాదు చేయండి

నవతెలంగాణ - డెస్క్

నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖలు టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అయితే వాటిపై ప్రజలకు చాలా మందికి అవగాహన లేదు. దీంతో సమస్యలు, ఇబ్బందులు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ల సేవలు సద్విని యోగం చేసుకోలేకపోతున్నారు. ప్రస్తుతం ఎక్కు వగా జరుగుతున్న సైబర్ మోసాల నుంచి సత్వరమే బయట పడేందుకు టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులో ఉంచారు. వేధింపులు, హింసలు, ఇతరత్రా అనేక సమస్యలకు సంబంధించి అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లపై ప్రజలు అవగాహన పెంచుకుని ఆయా సేవలను సద్వినియోగం చేసు కుంటే కొంతైనా మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.



సైబర్ నేరాల కట్టడి : 1930

ప్రస్తుతంలో సమాజంలో సైబర్ నేరాల బారినపడే వారిసంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిరక్షరాస్యులే కాకుండా విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారినపడి మోసాలకు గురవుతున్నారు. అయితే, బ్యాంకుకు వెళ్లకుండా సత్వరమే బ్యాంకు ఖాతా లావాదేవీలను కట్టడి చేసేందుకు టోల్ ఫ్రీ నంబరు 1930కు ఫిర్యాదు చేయొచ్చు.

మానసిక సమస్యలు : 14416

మీరు మానసిక ఇబ్బందులతో బాధపడుతున్నారా.. ఒత్తిడికి గురై ఇబ్బంది పడేవారు, లేదా వారి కుటుంబీకులు, మిత్రులు 14416 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారమివ్వండి.. మీ సమస్యను అర్థం చేసుకుని దానినుంచి బయటపడేలా సహకరిస్తారు.

నిరాదరణకు గురయ్యే వృద్ధులు : 14567

వయోభారంతో బాధపడుతున్న వృద్ధులు నిరాదరణకు గురవుతున్నారా? కన్న బిడ్డలు తల్లిదండ్రులను ఆదరించకపోయినా ఆ సమాచారాన్ని ఎవరైనా టోల్ ఫ్రీ నెంబరు 14567కు అందిస్తే చాలు.. ప్రభుత్వాధికారులు స్పందించి కుటుంబీకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తారు. ఇంకా అవసరమైతే డివిజనల్ స్థాయి మెజిస్ట్రేట్ విచారణ చేపట్టి న్యాయం జరిగేలా చూస్తారు.

వేధింపులకు గురయ్యే మహిళలు : 181

రోడ్డుపై వెళ్తుండగా ఆకతాయిలు వేధించినా, నిత్యం భర్త చేతిలో హింసకు గురైనా.. ఇలా వేధింపులకు గురయ్యే మహిళలు టోల్ ఫ్రీ నెంబరు 181కు కాల్ చేస్తేచాలు నిమిషాల్లోనే 'సఖి' కేంద్రానికి చెందిన వాహనం తరలివస్తుంది. బాధితులకు అవసరమైన అన్ని సేవలు అందిస్తుంది. అవసరమైతే ఉచితంగా వసతి, పోలీసుల సేవలు, వైద్యం, న్యాయం అందించేలా సాయమందిస్తారు.

విద్యుత్ సమస్యలు : 1912

కరెంట్ బిల్లులు, మీటరు కనెక్షన్ మంజూరు చేయడంలో జాప్యం.. ఇలా విద్యుత్ పరమైన ఇబ్బందులు, సమస్యలు ఉంటే నేరుగా టోల్ ఫ్రీ నెంబరు 1912 0 18004250028 5 .. అక్కడున్న అధికారులు సమస్యకు పరిష్కారమార్గం చూపుతారు.

బాలల సంరక్షణ : 1098

బడీడు పిల్లలు బాలకార్మికులుగా పనిచేస్తున్నా.. మైనర్లకు వివాహం చేస్తున్నా మీ దృష్టికి వస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1098కు సమాచారమివ్వొచ్చు. సమాచారం అందగానే సంబంధిత ఐసీడీఎస్, చైల్డ్ వెల్ఫేర్, కార్మికశాఖ అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుని న్యాయం చేస్తారు.

గ్యాస్ లీక్ : 1906

ఇంట్లో వంటకు వినియోగించే గ్యాస్ సిలిండర్ లీకవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబరు 1906కు సమాచారం అందిస్తే పరిష్కారం చూపుతారు. ఏ కంపెనీ సిలిండర్ అయినా ఇదే టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయొచ్చు.



డ్రిప్ సాగుతో

రైతులకు మేలు

తక్కువ ఖర్చు.. ఎక్కువ లాభం

నవతెలంగాణ - డెస్క్

పెట్టుబడి ఖర్చులు పెరగడం, అధిక నీటి వినియోగం, ఏటేటా దిగుబడులు కూడా తగ్గడం వంటి పరిస్థితులు అన్నదాతకు భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా కొంతవరకు సాగునీటి ఇబ్బందుల నుంచి గట్టెక్కవచ్చని ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా డ్రిప్ సాగును విస్తరించాలని ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు సూచించింది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ పాం సాగుకు మాత్రమే డ్రిప్ అమలయ్యేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డ్రిప్ విధానంపై దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చించి వ్యవసాయ, ఉద్యానవన పంటలకు 2024-25 వానాకాలం నుంచే డ్రిప్ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఆయిల్ పాంతోపాటు పండ్ల తోటలు, కూరగాయల సాగుకు కూడా డ్రిప్ విధానం అమలు కానుంది. జిల్లాలో ప్రస్తుతం 2500 ఎకరాల్లో ఆయిల్ పాం, 5500 ఎకరాల్లో పండ్లతోటలు, సుమారు 800 ఎకరాల్లో కూరగాయల తోటలు సాగయ్యాయి. ఈ సీజన్లో 2000 ఎకరాల్లో ఆయిల్ పాం సాగుకు, 500 ఎకరాల్లో ఇతర పంటలు అంటే పండ్లతోటలు, కూర గాయలు, డ్రిప్ పద్ధతి ద్వారా సాగయ్యేలా ఉద్యాన వన శాఖల అధికారులు ప్రణాళికలు రూపొందించారు. డ్రిప్ విధానం ద్వారా పంటల సాగును క్రమేణ పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.రాయితీ ఇలా.ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం రాయితీపై పరికరాలు అందిస్తుంది. బీసీ సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80శాతం రాయితీ వర్తిస్తుంది. డ్రిప్ ద్వారా 50శాతం నీటి ఆదాతో పాటు ఎరువులు, కూలీల ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ఆసక్తిగల రైతులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులో ఏ పంట సాగు చేస్తారో అనే విషయం తెలపాల్సి ఉంటుంది.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

- పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై, వానాకాలంలో జ్వరాలు రాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు. ఆయన చెప్పిన విషయాలు మాటల్లోనే...

- నవతెలంగాణ, పెగడపల్లి


శ్రీనివాస్ రెడ్డి

ప్రతినిధి: గ్రామాల్లో వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నారా ?

ఎంపీడీవో: ప్రతిరోజు గ్రామాల్లో వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం. మురికి కాలువల్లో రోడ్లపై నీరు నిలువ లేకుండా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్రతినిధి: హరితహారంలో నాటిన మొక్కలు ఎన్ని... లక్ష్యం ఎంత ?

ఎంపీడీవో : హరితహారంలో భాగంగా మొత్తం 2 లక్షల 24 వేల మొక్కలు నాటాలి.ఇప్పటివరకు 23 గ్రామ పంచాయతీల్లో 2 లక్షల 10 మొక్కలు నాటాం...మిగిలిన వాటిని త్వరలో పూర్తి చేస్తాం.

ప్రతినిధి: మండలంలో ఎన్ని వైకుంఠధామాలు ఉన్నాయి..వాటి పరిస్థితి ఏంటి..?

ఎంపీడీవో: గత ప్రభుత్వంలో 23 గ్రామపంచాయతీల్లో స్మశానవాటికలను పూర్తి చేశాం... అన్ని వినియోగంలో ఉన్నాయి. స్మశాన వాటికల్లో అన్ని వసతులు కల్పించాం.

ప్రతినిధి: ఉపాధి హామీ పథకంలో ఎంతమంది పనిచేస్తున్నారు... వంద రోజులు పూర్తి చేసిన కుటుంబాలు ఎన్ని...?

ఎంపీడీవో: పెగడపల్లి మండలంలో 23 గ్రామపంచాయతీల్లో ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి.2024 ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల ముప్పై ఏడు వేల కూలీలకు పని దినాలు కల్పించాలి. ఇప్పటివరకు రెండు లక్షల ఇరవై రెండు వేల మంది కూలీలకు ఉపాధి కల్పించాం. మిగిలిన లక్ష్యాన్ని త్వరలో పూర్తి చేస్తాం. ఇప్పటివరకు 57 కుటుంబాలు 100 రోజుల పని పూర్తి చేసుకున్నారు.

ప్రతినిధి: గ్రామాల్లో పారిశుధ్యంపై ఏం చర్యలు చేపడుతున్నారు..

ఎంపీడీవో: పారిశుధ్యంలో భాగంగా గ్రామాల్లో ప్రతిరోజు నాలుగు గ్రామాలు సందర్శిస్తున్నాం. ప్రతి పంచాయతీ కార్యదర్శి సిబ్బందికి పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అంటువ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరిస్తున్నాం... మురికి కాలువలలో నీరు నిల్వ ఉండకుండా చెత్త లేకుండా పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తున్నాం. డెంగ్యూ, మలేరియా లాంటి రోగాలు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకుంటున్నాం.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని ప్రజలకు వివరిస్తున్నాం..

ప్రతినిధి: మొక్కలు విద్యుత్ వైర్ల కింద నాటడంతో విద్యుత్ సిబ్బంది వాటిని తొలగిస్తున్నారు. దీనిపై మీ స్పందన ఏమిటి

ఎంపీడీవో: విద్యుత్ వైర్ల కింద ఈ సంవత్సరంలో పూల మొక్కలు మాత్రమే నాటిస్తున్నాం. ఈ పూల మొక్కలు వేపుగా పెరుగవు కాబట్టి విద్యుత్ వైర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వనమహోత్సవంలో నాటిన మొక్కలను ఎవరైనా తొలగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్రతినిధి: వివాహం చేసుకున్న నూతన వధూవరులకు ఎన్ని రోజుల్లో మ్యారేజ్ సర్టిఫికెట్ ఇస్తున్నారు..

ఎంపీడీవో: వివాహం చేసుకున్న వధూవరులు సంబంధిత పత్రాలతో గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకున్న 10 రోజులలోపు మ్యారేజ్ సర్టిఫికెట్ అందజేస్తున్నాం.

ప్రతినిధి: ప్రజా పాలనలో పెన్షన్లకై దరఖాస్తు చేసుకున్న వారికి ఎప్పుడు పెన్షన్ మంజూరు చేస్తారు..

ఎంపీడీవో: ప్రజా పాలనలో పెన్షన్ కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేశాం. ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే పెన్షన్స్ మంజూరు చేస్తాం.

వార్త విశ్లేషణాత్మక కథనాలు..



శాస్త్రీయ ఆలోచనా దృక్పథంతో వార్త కథనాలు ఉన్నాయి. అట్టడుగు వార్గలకు జరిగే అన్యాయంపై ప్రశ్నిస్తూ వార్తలు రాయడంలో నవ తెలంగాణ ముందుంటుంది. సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి మార్గనిర్దేశనం చేసేలా వార్తలు, కథనాలు రాస్తుంది. నవతెలంగాణ మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు .

– టి.అశోక్ –సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రాయికల్

ప్రజా చైతన్యాన్ని పెంపొందించేలా..



నవతెలంగాణ పత్రికలో నిష్పాక్షికంగా వార్తలు వస్తున్నాయి. ఎలాంటి బ్లాక్ మెయిలింగ్ లేకుండా ప్రజా సమస్యలే ధ్యేయంగా పని చేస్తుంది. సమస్యలపై కథనాలు రాస్తూ ప్రజా ప్రతినిధులకు వారి విధులను గుర్తు చేయడంలో నవతెలంగాణ ముందుంటుంది. వ్యాపారాత్మక కోణంలో కాకుండా ప్రజా చైతన్యాన్ని పెంపొం దించేలా సంపాదకీయాలు, వార్త విశ్లేష ణలు ఉంటాయి. రాజకీయ ఆర్థిక సమ కాలీన అంశాల విషయంలో నవతెలంగాణ ఓ ప్రత్యేక పంథాతో వ్యవహరిస్తుంది.

– అబ్దుల్ ఖయ్యూం,
తహసిల్దార్, రాయికల్

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

మల్లాపూర్ తహసీల్దార్ లకావత్ వీర్‌సింగ్



నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని మల్లాపూర్ తహసీల్దార్ లకావత్ వీర్‌సింగ్ అన్నారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ సమస్యల కోసం ప్రజలు దళారులను నమ్మి మోసపోవద్దని, ఏమైనా ఉంటే తమను నేరుగా సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు కలెక్టర్, మెట్‌పల్లి ఆర్డీవో ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, కూలిపోయిన ఇండ్ల, నీంట మునిగిన పంటలను పరిశీలించినట్టు తెలిపారు. భారీ వర్షాలకు గోదావరి పరిహక ప్రాంతాలను చేపల వేటకు వెళ్లకుండా ముందస్తుగా గ్రామాలలో డప్పు చాటింపుతోపాటు మైకుల ద్వారా సమాచారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే చెరువులను తెగిపోకుండా ఇరిగేషన్ అధికారులతో కలిసి గ్రామాలలో పర్యటించి, ఎవరైనా భారీ వర్షాలకు ఇల్లు కూలితే కార్యాల యంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో రెవెన్యూ పరమైన సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి సమస్యను తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌లో చాలా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ధరణి ఆప్షన్‌లలో 97 సమస్యలను దరఖాస్తు చేసుకోగా రికార్డులను పరిశీలించి పరిష్కరించామని ఆయన తెలిపారు. గ్రామాలలో వీఆర్వోలు లేకపోయినా ప్రజల సమస్యలను గ్రామస్థాయిలోనే ముందుగా గుర్తించి వారి సమస్యను పరిష్కరించేందుకు ఎప్పుడు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర వేసేందుకు వీఆర్వోలు కృషి చేశారని పేర్కొన్నారు.

ధరణి రిజిస్ట్రేషన్లు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆయా గ్రామాలలో రిజిస్ట్రేషన్ స్లాట్ బుక్ చేసుకోగా, రిజిస్ట్రేషన్ చేశామన్నారు. మిగతా కోర్టు కేసులు ఇతర సమస్యలతో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతి ఇవ్వడం లేదని, ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాలలో పర్యవేక్షిస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. మల్లాపూర్ మండలంలో 37 రేషన్ షాపులు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 16 వేల 848 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతినెల వారి కోట ఆధారంగా బియ్యాన్ని పంపిణీ రేషన్ డీలర్లు చేపడుతున్నారు. మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్లను త్వరగా ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు వేరు కాకుండా చూస్తున్నామని, రాబోయే రోజులలో మరింత తొందరగా అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. మండలంలో ప్రత్యేక అధికారిగా మండల కేంద్రంతో పాటు, వేంపల్లి గ్రామంలో ప్రత్యేక అధికారిగా విధులు చేపట్టినట్టు తెలిపారు.

సీజనల్ వాధ్యులు ప్రబలుతున్నాయి.. జాగ్రత్తలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హరీష్



నవతెలంగాణ- ఇబ్రహీంపట్నం

మండలంలో సీజన్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. కొందరికీ డెంగ్యూ కూడా వచ్చి నయం కావడం జరిగింది. సీజన్ వ్యాధులు రాకుండా ఉండాలంటే వ్యక్తి పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు హరీష్ తెలిపారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, అప్పుడే వ్యాధి త్వరగా నయం చేసుకోవచ్చు ఆయన సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5నుంచి 9 వరకు గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించినట్టు ఆయన తెలిపారు. నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయి. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో చిన్న చిన్న క్రిమి కీటకాలు, పెరుగుతాయి. అట్లాగే ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించి ఆశలు, ఏఎన్ఎంలతో ఇంటింటికీ వెళ్లి డబ్బాల్లో నీరు నిల్వకుండా చూస్తున్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలు 10 ఉన్నాయన్నారు. ఇబీంపట్నంలో రెండు, మేడిపల్లిలో ఒకటి, బండలింగాపూర్‌లో ఒకటి, డబ్బాలో ఒకటి, వర్ష కొండలో ఒకటి. ఎర్దండిలో ఒకటి. వేములకుర్తిలో ఒకటి. యామాపూర్లో ఒకటి. గోధూర్లో ఒకటి. ఉన్నాయి ఇందులో ఐదు ఉప కేంద్రాలలో స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉంటారన్నారు. అన్ని రోగాలకు ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. జ్వరం, లివర్‌కు ఇన్ఫెక్షన్, టీబీ, లెప్రసీ. ఇలా వివిధ రోగాలకు వైద్య సేవలను తమ ఆస్పత్రిలో అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఇబ్రహీంపట్నం ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో ఇప్పటి వరకు 149 శాతం ప్రసవాలు చేశామని తెలిపారు. గర్భిణులు ఆకుకూరలు, గుడ్లు, పాలు, వివిధ రకాలు ఆకుకూరలు తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుందని, గర్భిణులకు టెన్ గ్రామ్ రక్తమే ఉంటుంది. మనిషికి ఉండవలసిన రక్తం 12 గ్రాముల కంటే ఎక్కువ ఉండాలన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

వెల్గటూర్ ఎస్ఐ ఉమసాగర్



నవతెలంగాణ-వెల్గటూర్

ప్రజలందరూ ముఖ్యంగా యువత గంజాయి, గుట్కా లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి. లైసెన్స్, ఫిట్నెస్, హైసెక్యూరిటీ నంబర్ ప్లేటుతో పాటు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని వెల్గటూర్ ఎస్ఐ ఉమసాగర్ పేర్కొన్నారు. ప్రజలు చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. నవతెలంగాణ తెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలన్నారు. మంచి సమాజ నిర్మాణానికి ప్రజలందరు తమవంతు కృషి చేయాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండి బాధ్యతగా మెలగాలని సూచించారు. చట్ట వ్యతిరేక పనులకు ఎవరైనా పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. అక్రమ వ్యాపారాలకు పాల్పడకూడదన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు అందుబాటులో ఉంటారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల ద్వారా వాట్సాప్‌లో ఏపీకే ఫైల్, ఇతర లింక్ వచ్చినప్పుడు ఇన్స్టాల్ చేయడం లింక్ ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలి. ఆ నంబర్ ను రిపోర్ట్ బ్లాక్ చేయాలన్నారు. సైబర్ మోసాలకు గురి అయినవారు 1930 నంబర్‌కు వెంటనే డయల్ చేసి 24 గంటలలోపు పోలీసును సంప్రదించాలన్నారు. అపరిచిత వ్యక్తులపట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళల, బాలికల భద్రత పట్ల పోలీసు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఇబ్రహీంపట్నం వ్యవసాయ అధికారి దీపిక



నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

రైతులు వరి సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి అప్పుడే దిగుబడి పెరుగుతుందని ఇబ్రహీంపట్నం వ్యవసాయాధికారి దీపిక సూచించారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో మొక్కజొన్న మాత్రమే ఎనిమిది వేల ఎకరాల్లో పంట సాగు చేశారు. మిగతా పంటలు గత సంవత్సరం లెక్కల ప్రకారం వరి 12వేల ఎకరాల్లో, సజ్జలు వెయ్యి ఎకరాలు, నువ్వులు 1500 ఎకరాలు సాగులో చేశారని తెలిపారు.

పొలం తయారీ విధానం..

వరి నాట్లు వేసేందుకు సుమారు 3వారాల ముందు నుంచే పొలాన్ని తయారు చేసుకోవాలి. ట్రాక్టర్ లేదా ఎడ్ల నాగలితో ఒకసాలు దున్నిన తర్వాత నాలుగైదు రోజులకు మరో సాలు దున్నాలి. దీని వల్ల కలుపు మొక్కలు భూమిలో కలిసిపోయి పంటకు ఎరువుగా ఉపయోగపడుతాయి. హడావుడిగా పొలాన్ని సిద్ధం చేస్తే కలుపు మొక్కలు ఎక్కువై దిగుబడిని దెబ్బతీస్తాయి. ఇటీవల కాలంలో చాలా మంది రైతులు జనుము, జీలుగ, పెసర వంటి పచ్చిరొట్ట పైర్లను వేసుకొని 30 రోజుల తర్వాత భూమిలో కలియదున్నుతున్నారు. దీని వల్ల పంటకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. పచ్చిరొట్ట పైరు భూమిలో కలిసేందుకు సుమారు రెండు వారాల సమయం పడుతున్నది. కాబట్టి ఆ పైరును భూమిలో కలియదున్నేటప్పుడు ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ పాస్పేట్ వేసుకుంటే త్వరగా భూమిలో కలిసిపోతుంది.

నారు వేయడానికి 4-6 ఆకులు కలిగిన మొక్కలు అనుకూలంగా ఉంటాయి. బురద పదును ఉండేలా పొలాన్ని తయారు చేసుకుని 2-3 సెంటీమీటర్ల లోతులో నాటితే మంచిది. ఎక్కువ లోతుగా నాటితే పిలకలు రావడం ఆలస్యమవుతుంది. అంతేకాకుండా పిలకల సంఖ్య తగ్గిపోతుంది. కుదురుకు 2-3 మొక్కలు కూడా నాటవచ్చు. నాటేటప్పుడు నారు తలను తుంచితే మంచిది. సరైన సమయంలో మొక్కలు నాటితే కొనలను కత్తిరించాల్సిన అవసరం ఉండదు. సాధారణంగా వానకాలంలో చదరపు మీటర్‌కు దీర్ఘకాలిక రకాలైతే 33 కుదుళ్లు, మధ్యకాలిక రకాలైతే 44 కుదుళ్లు, స్వల్పకాలిక రకాలైతే 50 కంటే ఎక్కువ కుదుళ్లు ఉండేలా చూసుకోవాలి. సాధ్యమైనంత వరకు లేత నారును నాటుకోవడం మంచిది.

దుక్కిలోనే మొదటి దఫా ఎరువులు.

పొలాన్ని దున్నిన తర్వాత దమ్ము చేయాలి. బాగా దమ్ము చేస్తే నీటి వృథాను అరికట్టవచ్చు. అంతేకాకుండా కలుపు అదుపులో ఉంటుంది. పైరు అంతటికీ నీరు సమానంగా అందుతుంది. చివరి దమ్ములోనే నత్రజని, భాస్వరం, పొటాష్‌ను మొదటి దఫాగా వేసుకోవాలి. కాంప్లెక్స్ ఎరువులను వాడదల్చుకుంటే వాటిని దుక్కిలోనే వేసుకోవడం మంచిది. దమ్ములో జింక్, భాస్వరం ఎరువులను ఒకేసారి కాకుండా 2-3రోజుల తేడాతో వేయాలి.

కాలి బాటలు తప్పనిసరి..

నాట్లు వేసేటప్పుడు, వేసిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు 20సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలు తీస్తే పైరుకు గాలి, వెలుతురు బాగా తగులుతాయి. దీడపీడల ఉధృతి కొంత వరకు తగ్గుతుంది. ఎరువులు వేయడం, చీడపీడలు, కలుపు నివారణకు మందులు పిచికారీ చేయడం, పైరు పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించడం తేలికవుతుంది.

నీటి యాజమాన్యం

నీటి యాజమాన్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే పిలకలు సకాలంలో వచ్చి దిగుబడి బాగా ఉంటుంది. నాటు వేసిన నాటి నుంచి పైరు మూస తిరిగే వరకు అంటే 20 రోజులపాటు పొలంలో పలుచగా నీరు ఉంచాలి. పొలంలో నీరు తగిన మోతాదులో ఉంటే సుడిదోమ, లద్దె పురుగుల తాకిడి పెద్దగా ఉండదు. తడి ఆరిపోతే కలుపు మొక్కలు ఎక్కువగా వస్తాయి. ఎరువులు వేసేటప్పుడు పొలంలో నీరు తక్కువగా ఉండేలా చూసుకోవాలి.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మల్యాల మండల విద్యాధికారి శ్రీనివాస్



నవతెలంగాణ-మల్యాల

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మల్యాల మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఎంఈవో శుభాకాంక్షలు తెలిపారు. మల్యాల మండలంతో పాటు కొడిమ్యాల మండలం, పెగడపల్లి మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓగా ఉన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. మన ఊరు-మన బడి కార్యక్రమంలో లేని ప్రతి పాఠశాలను ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న అమ్మ ఆదర్శ పాఠశాలలో అన్నింటిని పొందుపరిచి, మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలను నవీకరణ కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. మల్యాల మండలానికి కోటి 40 లక్షలు, కొడిమ్యాల మండలానికి కోటి 38 లక్షలు, పెగడపల్లి మండలానికి కోటి 60 లక్షల నిధులను మంజూరు చేయడంతో పాటు పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతానికి కరెంట్ పనులను పూర్తి చేస్తున్నట్లు, మిగతా మైనర్ రిపేర్లు కాగానే అదనంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రంగులతో పాటు ఫర్నీచర్ కూడా ప్రభుత్వం అందజేయనున్నట్లుగా తెలిపారు. ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు కూడా గతంలో కాకుండా ప్రస్తుతం పాఠశాలల నవీకరణతో పాటు అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య నందిస్తారని, విద్యార్థులు కూడా పెద్ద మొత్తంలో ఆయా మండలాలలో ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేరి సంఖ్యను పెంచి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను ప్రతి విద్యార్థి అందుకోవాలని కోరారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం భోజనంతో పాటు దుస్తులు, ఉచిత పుస్తకాల పంపిణీ జరుగుతున్నట్టు తెలిపారు. ప్రయివేటు వద్దు..ప్రభుత్వమే ముద్దు..అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇటీవల జరిగిన పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు చాలా మంది 10జీపీఏ సాధించారని తెలిపారు. ప్రతి గ్రామంలో పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ పిల్లలను చేర్పించి పాఠశాలలను, ప్రభుత్వం కార్యక్రమాలను కాపాడుకోవాలని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

మల్లాపూర్ ఏడీఈ శ్రీనివాస్‌రావు



నవతెలంగాణ-మల్లాపూర్

విద్యుత్ ప్రమాదాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలి. నాణ్యమైన విద్యుత్ పరికరాలను వినియోగించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని మల్లాపూర్ ఏడీఈ శ్రీనివాస్ రావు సూచించారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ముచ్చటించారు. గ్రామాల్లోని వినియోగదారులు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో పని చేసే లైన్మెన్, సీనియర్ లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, ఏఈల సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రమాదాల నుంచి బయట పడాలంటే కింది జాగ్రత్తలను పాటించాలని వినియోగదారులకు సూచించారు. వ్యవసాయం నిమిత్తం రైతులు పంపుసెట్లను వినియోగిస్తున్నప్పుడు కరెంట్ మోటార్లు కానీ, పైపులు కానీ, ఫ్యూజ్‌లను అశ్రద్ధతో తాకొద్దు. ఆ సమయాల్లో విద్యుత్ సరఫరా జరిగి ప్రమాదం సంభవించే ఆవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్తంభాలను, తెగిపడిన తీగలను, స్టార్టర్లను, మోటార్లను తాకొద్దని సూచించారు. వేలాడుతున్న కరెంట్ తీగల విషయమై కరెంట్ ఆఫీస్, సంబంధిత అధికారులకు తెలియజేయాలి. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. సర్వీస్ వైర్లను వీధి దీపాలను సరి చేసేందుకు ఇతరులు విద్యుత్ స్తంభాలను ఎక్కొద్దు. విద్యుత్ సిబ్బంది సహాయం తప్పనిసరిగా తీసుకోవాలి. ఇంటి వరండాలో ఎలక్ట్రికల్ హౌస్వైరింగ్ దగ్గరలో (జీఐ) వైరునుదండెంగా కట్టి తడి బట్టలను ఆరవేయడం ప్రమాదకరం. ఎవరికైనా కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరగా ఉన్న వ్యక్తులు షాక్ గురైన వ్యక్తులను రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకో రాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని వస్తువులను వాడటమే సరైన పరిష్కారం. జంతుల వేటకు విద్యుత్ తీగలను అమర్చడం వలన షాక్‌కు గురై చనిపోయే ప్రమాదం ఉంది. బోరు వేస్తున్నప్పుడు విద్యుత్ వైర్లు తాకి కొంతమంది చనిపోతున్నారు. బోర్లు వేస్తున్నప్పుడు పైన విద్యుత్ వైర్లు ఉన్నాయా లేదా అని ఒక సారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేసుకోవాలి. జెండాలు ఎగుర వేస్తున్నప్పుడు జెండా పైపులు పైన విద్యుత్ వైరు తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వరికోతల సమయంలో హార్వెస్టర్‌కు విద్యుత్ వైర్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్‌ఫోన చార్జింగ్ పెట్టి చేతులతో తాకి మాట్లాడడంతో షాక్ గురై చనిపోతారు. విద్యుత్ ప్రమాదాల నుంచి జాగ్రత్తలు తీసుకోవాలి.

శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్‌కుమార్‌గౌడ్



నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజాశక్తి పేపర్ నవతెలంగాణగా అవతరించి తొమ్మిదో వార్షి కోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యజమాన్యానికి, సిబ్బందికి మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్‌కుమార్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. భూ సంబంధించిన సమస్యలు పోలీసు స్టేషన్ పరిష్కరించలేమని తెలిపారు. అవి కోర్టు పరిధిలోకి వస్తాయి. అందుకే ఫిర్యాది దారులు కోర్టును ఆశ్రయించాలని సూచించారు. గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల గంజాయిని అమ్మే వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ప్రతిరోజు బహిరంగ ప్రదేశాలను తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు ద్విచక్ర వాహనాలను నడుపుతున్నట్టు దృష్టికి వచ్చిందన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు టెలిఫోన్లు, ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, ఇటీవల జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మండలంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామన్నారు. అందులో సుమారు పదిమంది లైసెన్సు లేకుండా బండికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపగా, మైనర్లకు ఫైన్ విధించి, వాహనం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. అనంతరం మైనర్లను వారి తల్లిదండ్రులను జగిత్యాల జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సుకు హాజరయ్యేలా చేశామన్నారు. మరోసారి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్నామని తహసీల్దార్ తెలిపారు. గ్రామాల్లో ఏదైనా సమస్యలు వాటిల్లితే 100 సమాచారం అందించాలని, అపరిచిత వ్యక్తులు సంచరించిన స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బస్టాండ్‌లో వద్ద మహిళలతో విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన వారిపై చర్యలు నిఘా కొనసాగుతుంది. గ్రామాలలోని ప్రధాన కోడల వద్ద ప్రతిరోజు సాయంత్రం కానిస్టేబుల్ పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఏదైనా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. ప్రతిరోజు గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తున్నామని, ఏవరైనా అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటున్నామని న్యాయం కోసం వచ్చిన వారికి అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో నేర చరిత్ర కలిగిన వారిపై ప్రత్యేక నీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. పాత నేరస్తుల బయోడేటా ప్రత్యేక రిజిస్టర్ ద్వారా ఏర్పాటు చేసి, నేరచరిత్ర కలిగిన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఒకసారి లేదా ప్రతి రోజుకు ఒకసారి స్టేషన్లో రిజిస్టర్లు సంతకం చేయాలని తెలిపారు. దీని ద్వారా నేర చరిత్ర కలిగిన వారు మార్పు కలిగే అవకాశం ఉంది. వీరిపై ప్రత్యేకంగా ఎప్పుడు కొనసాగుతూనే ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలపై ప్రజలు అవగాహన సదస్సులు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేశామన్నారు. గ్రామ ప్రధాన కూడల వద్ద బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి సరఫరా చేసే వారి కేసులు నమోదు చేమని, అనంతరం వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తున్నామన్నారు. గంజాయి తాగే వారి వివరాలను సేకరించి ఉంటామని, ప్రభుత్వం నుంచి గంజాయి కిట్లు రాగానే పరీక్షిస్తామన్నారు. గ్రామాలలో గంజాయి తాగి వారి వివరాలను పోలీసులకు అందజేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలో యువత ఎక్కువగా ఏ పని లేకుండా చెడు మార్గాల వైపు బానిసలు అవుతున్నారు. ఇంటి దగ్గర తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక మద్యం గాంజా సేవించి ద్విచక్ర వాహనాలపై అడ్డు అదుపు లేకుండా ప్రయాణం చేస్తున్నారు. అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడపడం వలన అదుపుతప్పి పడిపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. తల్లిదండ్రులు పిల్లలని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు ఎన్ఆర్ఐలు ముందుకు రావాలని, ఇప్పటి వరకు గ్రామ పెద్దమనుషులు సహకారంతో ఆయా గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

పశువుల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది

జగిత్యాల జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కే. వేణుగోపాలరావు



నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో పశువులకు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇలాంటప్పుడే రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా వెటర్నరీ, పశు సంవర్ధకశాఖ అధికారి కే. వేణుగోపాలరావు సూచించారు. నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా ఆయన శుభాకంక్షలు తెలిపారు. వర్షాకాలంలో ఎక్కువగా గొర్రెలు, మేకలకు చిటుకు రోగం, ఆవులకు జబ్బ వాపు వ్యాధి, బర్రెలకు గొంతు వాపు వ్యాధి వస్తాయని సూచించారు. ముసురు ఉంటే గొర్రెలకు నీలి నాలుక వ్యాధి వస్తుందని, ఆవులకు ముద్ద చర్మ వ్యాధికి సంబంధించి నాలుగు నెలలుగా వాటికి వ్యాక్సిన్ వేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు వ్యాధి నియంత్రణలోనే ఉందని తెలిపారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 31 ప్రాథమిక పశు వైద్యశాలలు ఉన్నాయని, అందులో 11 పశు వైద్యశాలలో డాక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 45 గ్రామీణ పశు వైద్య శాలలు ఉండగా, వీటిలో కాంపౌండర్ స్థాయి వ్యక్తులు పని చేస్తున్నారని, జిల్లాలో రెండు అసిస్టెంట్ డైరెక్టర్స్ స్థాయి పోస్టులు ఉన్నాయని తెలిపారు. బర్రెలలో వాతావరణం చల్లగా ఉంటే కృత్రిమ గర్భోత్పత్తి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఆవులలో ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా 23 మంది గోపాల మిత్రులు కూడా వీటి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గొర్రెలు, మేకలు 4.75 లక్షలు, బర్రెలు, ఆవులు 1.43 లక్షలు, 719 పందులు ఉన్నాయి. పందులకు స్వైన్ ఫీవర్‌కు టీకా ఇచ్చాం. జనవరి నుంచి మార్చి వరకు 2,500 డోసులు ఇచ్చినట్టు తెలిపారు. జిల్లాలో 15 మెట్రిక్ టన్నుల మేజు, 5 మెట్రిక్ టన్నుల మొక్క జొన్న (ఏటీఎం) విత్తనాలు సరఫరా చేశాయి. ప్రభుత్వం నుంచి యంత్రాలు రాకపోవడంతో రైతులకు ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో 11 మంది డాక్టర్ పోస్టులు, 19 సబ్ సెంటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వర్షాకాలం మొదలైంది. పశువులకు వ్యాధులు వచ్చే అవకాశం కలదు. రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పశువులను పాకలోనే ఉంచాలి. బయట ఉంచితే పిడుగులు పడతాయి. మలమూత్ర విసర్జన శుభ్రపరచాలి. సున్నంతో గుంతలలో పూడ్చి దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు పశువైద్యాధికారులు సూచన మేరకు టీకాలు వేయించాలి.

అన్ని రకాల వార్తలతో ముందుకు..



నవతెలంగాణ 8సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు అభినందనలు. నవ ఆలోచనలతో రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, కళ, వాతావరణం మొదలైన రంగాల న్యూస్ అందిస్తున్నందుకు ధన్యవాదాలు. అధేవిధంగా అంతర్జాతీయ, జాతీయ, స్థానిక వార్తల మీద అవగాహన కల్పించినందు కృతజ్ఞతలు. ఎండని వానని చలిని కూడా పోరాడి వాస్తావాల కోసం ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క రిపోర్టర్‌కు వందనాలు. భవిష్యత్తులో మరింత ఉన్నతికి చేరుకోవాలని ఆశిస్తూ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- వాణిశ్రీ, ఐసీడీఎస్ పీడీ, జగిత్యాల జిల్లా

ప్రజల సమస్యలపై స్పందించి రాసేది నవతెలంగాణ



నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు. సమాజంలో పత్రికల పాత్ర చాలా క్రియాశీలకమైంది. పత్రికలలో పని చేస్తున్న వారు మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులు, సమాజంలో అరాచకాలు, అసమానతలపైన నిర్భయంగా నవతెలంగాణ వార్తలు రాస్తుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడు మేమున్నాం అంటూ ప్రజలకు భరోసాని చేవిధంగా ఉండాలని కోరుతున్నాం.

కె.ప్రతాసింగ్, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ అధికారి





కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా వార్తలు రాసేది నవతెలంగాణ పత్రిక



సమాజంలో కొన్ని పత్రికలు వారి వారి రాజకీయ ప్రయోజనాల కోసం, ఎదో ఒక రాజకీయ పార్టీ కోసం వార్తలు రాస్తున్నాయి. ఎదో ఒక వర్గం కోసం పని చేస్తున్నాయి. వాటి మాదిరిగా కాకుండా నవతెలంగాణ పత్రిక మాత్రం ప్రధానంగా ప్రజల సమస్యలు, కార్మికులు, ఉద్యోగులు, రైతుల పక్షానా ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ పత్రిక మరింత విస్తరించాలి. నవతెలంగాణ విలేకరులు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- అడువాల జ్యోతి, మున్సిపల్ చైర్ పర్సన్, జగిత్యాల

నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవ శుభాకాంక్షలు




నవతెలంగాణ దినపత్రిక నిత్యం ప్రజలు, కార్మికులు, శ్రామికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల, పాలకుల దృష్టికి తీసుకురావడంలో మంచి కృషి చేస్తోంది. సమస్యల పరిష్కారంలో ముందుబాగాన ఉంటుంది. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు, పాలకుల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తుంది. ప్రజలను చైతన్య పరుస్తుంది. విజయవంతంగా వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

-ఇందూరి సులోచన, జగిత్యాల జిల్లా సిఐటియు కార్యదర్శి













నవతెలంగాణ
కరీంనగర్
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

రామడుగు బ్రిడ్జిని త్వరలో ప్రారంభిస్తాం

చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - రామడుగు

రామడుగు బ్రిడ్జిని త్వరలో ప్రారంభిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు వాగుపై నిర్మించిన బ్రిడ్జిని బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిర్లక్ష్యానికి గురైందన్నారు. అధికారులతో కలిసి బ్రిడ్జి భూనిర్వాసిత రైతులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో పరిహారం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటూ బ్రిడ్జిపై నుంచి రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో సంగి రాజేశ్వరీ, నాయకులు పులి ఆంజనేయులుగౌడ్, జవ్వాజి హరీష్, వీర్ల నర్సింగరావు, పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఆడెపు రంగన్న పాల్గొన్నారు.



రామడుగు బ్రిడ్జిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

డెంగ్యూ, అనిమియాపై అప్రమత్తంగా ఉండాలి

కరీంనగర్ కలెక్టర్ - జిల్లా ప్రధాన ఆస్పత్రిలో తనిఖీ

నవతెలంగాణ - కరీంనగర్

జిల్లాలో డెంగ్యూ, అనిమియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి రిజిస్ట్రేషన్ మొదలుకొని జనరల్ వార్డు, బ్లడ్‌బ్యాంక్ వరకు ప్రతి విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు నిర్వహించే వైద్య పరీక్షలను పరిశీలించాలని, డెంగ్యూ వంటి జ్వరాలను దృష్టిలో పెట్టుకొని అవసరమైన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల్లో ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారి కేస్ షీట్లు పరిశీలించారు. అనంతరం ఫిర్దోస్, సమతను కలెక్టర్ పలకరిస్తూ, ఆస్పత్రిలో ఎందుకు చేరారు, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు అందిస్తున్న వైద్యం గురించి వివరాలను వాకబు చేశారు. ఆస్పత్రిలో ఎక్కువ మంది జనం ఉన్నచోట బెంచీలను ఏర్పాటు చేయాలని, ప్రతి అంతస్థులోని వార్డులలో మంచినీటిని అందుబాటులో ఉండాలని తెలిపారు.

శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్



మాట్లాడుతున్న శనిగరపు రజనీకాంత్

నవతెలంగాణ- కరీంనగర్

దేశ వ్యాప్తంగా శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని, నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజనీకాంత్ మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా విద్యా రంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో 10 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆగస్టు 12, 13వ తేదీలలో కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులలో పాల్గొన్న విద్యార్థులకు సహకరించిన కళాశాల, పాఠశాల యాజమాన్యాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పూజ, జిల్లా అధ్యక్షులు అరవింద్, జిల్లా గర్ల్స్ శ్రీజ, జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్, అభిలాష్, జిల్లా సహాయ కార్యదర్శి వినయ్, ఇసాక్, శ్రీజ, బోగేశ్, జిల్లా కమిటీ సభ్యులు గట్టు ఆకాశ్, సురేష్, రాకేష్, రాక్షక్, సందీప్, సందేశ్, సుధీర్ పాల్గొన్నారు.

స్వచ్ఛ మానకొండూర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



నవతెలంగాణ - మానకొండూర్

స్వచ్ఛ మానకొండూర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. అభివృద్ధికి ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు గ్రామ అభివృద్ధిపై గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ మండల శాఖ అధికారులు, ప్రజలు, వ్యాపరస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన మానకొండూర్ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు. కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు. కరీంనగర్ - వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపుల 45 ఫీట్లలోపు అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. ప్రతి ట్రేడ్ లైసెన్స్ లేని వారు తీసుకోవాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ శ్రీధర్, ఎంపీడీఓ వరలక్ష్మీ, ఎంపీవో కిరణ్ కుమార్, కార్యదర్శి రేవంత్ కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఇంకా వెనుకబాటుతనమే

- 78ఏండ్ల స్వాతంత్ర్య ఫలాలు అందని పేదలెందరో...
- కనీస వేతనాలు, కూలి దొరక్క అవస్థలు పడుతున్నవారూ ఎందరో..
- ఉన్నత చదువులున్నా.. సెక్యూరిటీ ఉద్యోగాలకూ పోటీపడుతున్న పరిస్థితులు
- జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఏనాడూ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించలే!
- పర్యవసానంగా కునారిల్లుతున్న విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు
- మతవిభజన రాజకీయాల్లోనే కేంద్రంలోని బీజేపీ పాలన తీరు
- హామీగానే ఏటా 2కోట్ల ఉద్యోగాల కల్పన
- సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి
- నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఇంటర్వ్యూ...

'78 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో ఇంకా వెనుకబాటుతనమే తాండవిస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచి ఎందరో నేతలు రాష్ట్ర స్థాయి మొదలు దేశ ప్రధానివరకూ అనేక అత్యున్నత పదవుల్లో రాణించినప్పటికీ ఈ ప్రాంతం ఆర్థిక, సామాజిక రంగాల్లో ఆశించిన అభివృద్ధికి నోచుకోలేదు. సరికదా.. కనీసం విద్య, వైద్యం, సాగు, పారిశ్రామిక రంగాలు సహా ఉపాధి, ఉద్యోగావకాశాలూ మెరుగుపడలేదు. పాలకులు మారుతున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. ఏనాడూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించకపోవడంతో అన్ని రంగాలూ కునారిల్లి తీవ్ర ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయి. ఉన్నత చదువులున్న వారూ అటెండర్ జాబ్‌కు క్యూకడుతున్న స్థితికి చేరుకుంది.' అని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరివాసుదేవరెడ్డి చెప్పుకొచ్చారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం, పంద్రాగస్టు సందర్భంగా తీసుకొచ్చిన ప్రత్యేక సంచికలో జిల్లా పరిస్థితులు, అవసరాలపై విశ్లేషించిన అంశాలు ఆయన మాటల్లోనే....

- నవతెలంగాణ, కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇన్నేండ్ల స్వాతంత్ర్య దేశంలో ఉమ్మడి జిల్లా నుంచి మాజీ ప్రధాని పీవీ మొదలుకుని ఎందరో నేతలు కేంద్ర స్థాయిలో అత్యున్నత పదవులు అనుభవించారు. కానీ ఉమ్మడి జిల్లాకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచడంలో ఏ మాత్రమూ కృషి చేయలేదు. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో ఎన్‌టీపీసీ, సింగరేణి తప్ప ఏ ప్రభుత్వ రంగ పరిశ్రమలూ లేవు. అందులో ప్రధానంగా వ్యాపారానికి రవాణా సౌకర్యమైన రైలుమార్గాలు ఇప్పటికీ పూర్తికాలేదు. ఈ జిల్లాలో ఎక్కాల్సిన రైల్లు జీవితకాలం లేటు అన్న చందంగా మారింది. రాష్ట్ర విభజనలో భాగంగా జిల్లాకు ట్రిబుల్ ఐటీ హామీగానే మిగిలిపోయింది. వైద్య రంగంలో ప్రభుత్వ వైద్యం ఇప్పటికీ అందని ద్రాక్షలాగానే మారింది. ప్రభుత్వ దవాఖానాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. ప్రయివేటు ఆస్పత్రులపై ప్రభుత్వ నియంత్రణ కొరవడింది. ఫలితంగా ఇష్టానుసారంగా రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. మల్టీస్పెషాలిటీ స్థాయి పేరున్న ఆస్పత్రులు సహా చిన్నాచితక ఆస్పత్రులు కూడా పీఆర్ఓ సిస్టమ్ ఏర్పాటు చేసుకుని కింది స్థాయిలో కమీషన్లు అందిస్తూ ఆస్పత్రుల్లో చేర్పుకున్న రోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నాయి.



ఆర్థిక అసమానతలు, సామాజిక విభజనలు

దేశంలో బీజేపీ పాలనలో మత విభజన రాజకీయాలు పెట్రేగిపోయాయి. పదేండ్ల అధికారంలో చేసిన విభజన రాజకీయాలే మళ్లీ అధికారంలో వచ్చాక కూడా కొనసాగిస్తోంది. పైగా లౌకితత్వం, సామాజిక న్యాయానికి కేంద్రంలోని బీజేపీ తూట్లు పొడుస్తోంది. మతవిభజన రాజకీయాలు సాగిస్తూ యువతకు ఏటా 2కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మాటను అటకెక్కించింది. ప్రస్తుతం ఆకలిసూచికలో దేశం 111స్థానానికి దిగజారే పరిస్థితులకు తీసుకొచ్చింది. ఈ ప్రభావం దేశస్థాయి మొదలు జిల్లాపైనా ప్రభావాన్ని చూపుతోంది. జిల్లా ఆర్థిక, సామాజిక రంగాల్లో మరింత వెనుకబాటుతనానికి గురవుతోంది.

కుదేలవుతున్న సాగురంగం...

ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో సీడ్‌బౌల్ ప్రాంతంగా నిలిచింది. ఇక్కడి నేలలు విత్తన ఉత్పత్తికి అనువుగా ఉన్నా.. ఇప్పటికీ కొత్త వంగడాలు, వాణిజ్య విత్తనాల ఉత్పత్తి లేకుండా పోయింది. పైగా కేవలం వరి సాగునే ప్రోత్సహిస్తూ వచ్చినా కేవలం రైస్‌మిల్లు పరిశ్రమనే సాగుతోంది. ఇక మిగిలిన పంట ఊసేలేదు. కనీస వ్యవసాయ ప్రణాళికలు రూపొందించడం లేదు. ఫలితంగా ఇతర పంటల సాగు కనుమరుగుకాగా.. కనీసం వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఊసే లేకుండా పోయింది. కనీసం చెరుకురైతులకు ఒకప్పుడు బాసటగా నిలిచిన నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ఏండ్ల కిందటే మూతేసిన పాలకులు దాన్ని తెరిచే ప్రయత్నం చేయడం లేదు. సరికదా.. ఆ ఫ్యాక్టరీని తెరిపిస్తామంటూ హామీలు, పర్యటనలు చేస్తూ అక్కడి చెరుకు రైతులను ఓటుబ్యాంకుగానే చూస్తున్నారు. ఇక జగిత్యాల జిల్లా నుంచి మొదలు నిజామాబాద్ వరకు పెద్దఎత్తున పసుపు పండిస్తున్నా.. ఆ పంటకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లుగానీ, అనుబంధ పరిశ్రమలుగానీ ఏ ఒక్కటీ స్థాపించలేదు. సరికదా పసుపు బోర్డు పేరుతో కేంద్రంలోని బీజేపీ పదేండ్లుగా అక్కడి రైతాంగాన్ని మభ్యపెడుతూ చివరికి చేతులెత్తేసింది. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగింది. దానికి అనుగుణంగా ఇన్‌పుట్ సబ్సిడీ కింద కనీసం పరికరాలు ఇవ్వడం లేదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదు. 'వ్యవసాయమే దండగ' అన్న పరిస్థితులను తీసుకొస్తున్నారు.

కునారిల్లుతున్న విద్యారంగం

ముఖ్యంగా విద్య ప్రయివేటుపరం అయింది. ప్రభుత్వ విద్య కునారిల్లి పేద, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. పాఠశాలస్థాయిలో ఫీజుల నియంత్రణ లేక ఎల్‌కేజీకే రూ.లక్ష వరకు వసూలు చేస్తున్న పరిస్థితులు దాపురించాయి. ఇక ఇంటర్ విద్యలోనూ ఎంపీసీ, బైపీసీ కోర్సులు తప్ప మిగిలిన ఏ కోర్సులోనూ ప్రవేశాలకు ప్రోత్సాహకం లేదు. ఫలితంగా ఇంటర్మీడియెట్ తరువాత పిల్లలందరూ ఇంజినీరింగ్ కోర్సుల్లోనే వెళ్తున్నారు. ఫలితంగా జిల్లాలోని శాతవాహన యూనివర్సిటీ పరిధిలో పదేండ్లుగా ప్రవేశాలు తగ్గుతూ వస్తున్నాయి. పైగా ఆ వర్సిటీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల ఆధారంగా కొత్త కోర్సులు లేకపోవడం, ఉన్న కోర్సుల్లో పరిస్థితులు దిగజారడం వంటి పరిస్థితుల్లో డిగ్రీ, పీజీ కోర్సు విద్య కునారిల్లుతోంది. మరోవైపు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను నాలుగేండ్లుగా ప్రభుత్వం బకాలు పెట్టడంతో ప్రయివేటు కాలేజీలూ మూతపడే స్థితికి చేరుకున్నాయి. ఉన్న వాటిల్లో విద్యానాణ్యతాప్రమాణాలకు తిలోదకాలు వదిలి క్వాలిఫైడ్ కాని అధ్యాపకులతో నామమాత్రంగా నడిపిస్తున్నారు. ఇది ఒక్క డిగ్రీ, పీజీ కోర్సుల్లోనే కాకుండా ఇంజినీరింగ్ విద్యలోనూ కనిపిస్తోంది.

ఉత్తమ సేవలకు అత్యుత్తమ పురస్కారం

ఐపిఎంకు ఎంపికైన హెడ్‌కానిస్టేబుల్ ఉండంటి శ్రీనివాస్

నేడు సీఎం చేతుల మీదుగా అందుకోనున్న మెడల్



నవతెలంగాణ, కరీంనగర్

నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరుగా నిలిచే ఓ పోలీసు సేవలకు తగిన గుర్తింపు లభించింది. రాష్ట్రంలోని పోలీసు శాఖలో అత్యుత్తమ సేవలందించే వారికి అందించే ఇండియన్ పోలీస్ మెడల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ శాఖలోని ఇంటలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉండంటి శ్రీనివాస్‌ను ఈఏడాది వరించింది. నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోల్కొండ కోటలో అందుకోనున్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని మానకొండూరు గ్రామానికి చెందిన శ్రీనివాస్ 1990లో పోలీసు శాఖలో చేరారు. అతని క్రమశిక్షణను గుర్తించిన పోలీసు శాఖ 2016లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించింది. విధి నిర్వహణలో అత్యంత సమర్ధవంతంగా పనిచేస్తుండగా, పోలీసు శాఖ సేవా పతకంతో పాటు 26సార్లు నగదు రివార్డులు, 18 జిఎస్ఈలు, ఒకటి కమాండేషన్, తొమ్మిదిసార్లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ధర్మపురి, కరీంనగర్ 2 టౌన్, అడవి ముత్తారం, పోత్కపల్లి, కరీంనగర్ 1టౌన్, స్పెషల్ బ్రాంచ్ కరీంనగర్, స్పెషల్ బ్రాంచ్ సిరిసిల్ల, గంభీరావుపేటలో పనిచేసినారు. ప్రస్తుతం కరీంనగర్ ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్నాడు. ఆగస్ట్ 15న ఆయన చేసిన సేవలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇండియన్ పోలీస్ మెడల్ అందుకోబోతున్నారు. ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులతో పాటు ఆయన మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ కథనానికి స్పందన

రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ - రామడుగు : బురద రోడ్డుతో ఇబ్బందులు అనే శీర్షికతో నవ తెలంగాణ దినపత్రిక సోమవారం ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. దేశరాజుపల్లి గ్రామానికి కొత్తగా వచ్చిన కార్యదర్శి భవాని స్పందించి రజకవాడలోని (రాంనగర్) బీడీ కంపెనీ వద్ద బురద మయమైన ప్రదేశంలో మొరంతో బుధవారం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. మిగిలిన ప్రదేశంలో మరమ్మతులు చేపడతామని కార్యదర్శి తెలిపారు.

మహనీయుల విగ్రహాల ముసుగులు తొలగించాలి

బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి



తహసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నవతెలంగాణ - తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సుమారు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విగ్రహలపైనున్న ముసుగులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ విజయ్ కుమార్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరా చారి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కార్యకర్తలు చేరుకున్నారు. ముందస్తు సమాచారంతో తిమ్మాపూర్, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్సైల ఆధ్వర్యంలో సుమారు 100 మందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు. అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్న ముసుగులను తొలగించాలని సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, నాయకులు దుర్సెట్టి రమేష్, ఎడ్ల భూంరెడ్డి పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో నష్టాలు, నివారణపై వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ - వీణవంక

డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు, నివారణ ఉపాయాలు అనే అంశంపై పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వీణవంక పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని హైస్కూలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలు ఎస్.నికిత, జి.అభివర్ధన్, హర్షిత, వైష్ణవి, ఆర్.నీరజ్‌కు జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వీణవంక ఎస్సై తోట తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాటే మొక్కలకు జూట్ బ్యాగులను వినియోగించాలి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ఎమ్మెల్యే సత్యనారాయణతో కలిసి మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల్లో పరిశీలన



తిమ్మాపూర్ : విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాపూర్/మానకొండూర్

నాటే మొక్కలకు జూట్ బ్యాగులను వినియోగించాలని, పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి కలెక్టర్ మానకొండూర్, తిమ్మాపూర్ మండలాల్లో బుధవారం పర్యటించారు. మానకొండూర్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, మొక్కలను నాటే కార్యక్రమాలకు కార్యాచరణను సిద్ధం చేయాలని, బీమాయోజన పథకాల గురించి శానిటేషన్, పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటే మొక్కలకు పాలిథిన్ కవర్ లతో కాకుండా జూట్ బ్యాగులతో నాటాలన్నారు. జెడ్పీహెచ్ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించి, ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలని, స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు.



మానకొండూర్ : భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అనంతరం తిమ్మాపూర్ ఎల్ఎండి కాలనీలోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతుల నిర్వహణను పరిశీలించారు. పిల్లల్లో ఆలోచన శక్తి, జ్ఞాపక శక్తి ఎక్కువగా ఉంటాయి కాబట్టి వారు చదువుకోవడానికి వీలుగా పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. చివరగా పాఠశాలలోని డైనింగ్ హాల్ ను పరిశీలించడంతో పాటు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు.

కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి సుజాత, డిఆర్డిఓ శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, మానకొండూర్, తిమ్మాపూర్ తహసీల్దార్లు రాజేశ్వరి, విజయ్, ఎంపిడిఓలు వరలక్ష్మీ విజయ్, యంపిఓ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు

నవతెలంగాణ - వీణవంక : హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్, ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నవతెలంగాణ - చొప్పదండి : మండలంలోని ఆర్నకొండ నుంచి రుక్మాపూర్ వరకు బుధవారం బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మావురం సుదర్శన్‌రెడ్డి, నాయకులు రాజేంద్రప్రసాద్, బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేష్ పటేల్, గుంట రవి, ఏలేటి లావణ్యతిరుపతిరెడ్డి, గుడిపాక సురేష్, మొగిలి మహేష్, తిరుపతి, గంగిడి వెంకటరమణారెడ్డి, గొల్ల గట్టయ్య పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ - గంగాధర : గంగాధర మండలం మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, మానసిక ఒత్తిడి నివారణ అంశంపై విద్యార్థులకు బుధవారం సైక్రియాట్రిస్ట్ డాక్టర్ పృథ్వీరెడ్డి అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య చుట్టుముడితే విద్యార్థులు 14416 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి సమస్య తీవ్రతను వివరిస్తే పరిష్కారం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేతారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పోచయ్య, నాగేశ్వరరావు, రాజేందర్ రాజు పాల్గొన్నారు.

తహసీల్దారుకు సన్మానం



నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట మండల తహసీల్దార్‌గా ఇటీవల రమేష్ బాబు బాధ్యతలు చేపట్టారు. బుధవారం పట్టణ, రూరల్ రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు మొలుగూరి మొగిలి, పంజాల లింగమూర్తి ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాజకుమారి, ఉమాదేవి, కె.పద్మ, రాజమణి, ప్రభాకర్, శ్రీదేవి, సరళ, జయలక్ష్మి, సమ్మయ్య, మొగిలి, రాజు, అయిత దయాకర్, సుప్రియ, వెంకటేశ్వర్లు, రమాదేవి, మీర్జా మోయిన్ బేగ్ పాల్గొన్నారు.

మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఎస్సై కిరణ్‌రెడ్డి

నవతెలంగాణ - గంగాధర : విద్యార్థులు మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై కిరణ్‌రెడ్డి అన్నారు. గంగాధర మండలం ఒద్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం నషా ముక్తి భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ - నిరోధముపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు.

ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

నవతెలంగాణ-మానకొండూర్ : మానకొండూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు సౌండ్ సిస్టం అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, నాయకులు పిట్టల మధు, పిండి సందీప్ ఉన్నారు.

రామడుగు బ్రిడ్జికి మరమ్మతులు

నవతెలంగాణ - రామడుగు : మండల కేంద్రం శివారులోని మోతె వాగుపై పురాతన బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలు ఏర్పడ్డాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ బుధవారం బ్రిడ్జిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

ఇంటింటా తిరంగా జెండా ఎగరవేయండి..

కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్

నవతెలంగాణ-కరీంనగర్ : ప్రతి ఇంటా మూడు రంగుల జెండా ఎగురవేయాలని, తద్వారా దేశ సమైక్యతకు సంఘటిత శక్తికి సంకేతం ఇవ్వాలని కరీంనగర్ ఆర్‌డీఓ మహేశ్వర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, సంగీత నాటక అకాడమీ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కరీంనగర్ సంయుక్త నిర్వహణలో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలో జరిగిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. కుల, మతాలకు అతీతంగా మనమందరం కలిసికట్టుగా దేశమాతను గౌరవించాలన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, ఎస్సారార్ కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు కృపాదానం, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల రమేష్‌రెడ్డి, మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఆధ్వర్యంలో తిరంగా సైకిల్ ర్యాలీ



నవతెలంగాణ - కరీంనగర్ : భారతదేశ స్వాతంత్ర్యం చాలా ఆదర్శనీయమైనదని, ఇతర దేశాలకు మార్గదర్శకమని కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. డాక్టర్ కెప్టన్ బి.మధుసూధన్‌రెడ్డి, ఇతర సంఘ ప్రతినిధులతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ మైదానంలో ఏర్పాటు చేసిన తిరంగా సైక్లింగ్ ర్యాలీ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురభి వేణుగోపాల్, సభ్యులు ఎం.అరవింద్ బాబు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - జమ్మికుంట

మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అండగా ఉంటానని, మొట్టమొదటి సారిగా అనాథశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రణవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు ప్రణవ్ స్వయంగా భోజనము వడ్డించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, పూదరి రేణుకశివకుమార్, బొంగోని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ - చొప్పదండి : మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని చొప్పదండి సిఐ ఆర్.ప్రకాష్‌గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం విద్యార్థులకు మత్తు పదార్థాలు, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. ఎస్సై అనూష, నవోదయ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యాలకొండపల్లిని ప్రత్యేక జీపీగా ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - గంగాధర

గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న న్యాలకొండపల్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందించారు. ప్రత్యేక జీపీ ఏర్పాటుకు అవసరమైన జనాభా ఉందని, ఈ దృష్ట్యా న్యాలకొండపల్లిని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

సీఎం, ఐటీ మంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మెట్‌పల్లి



పెట్టుబడుల వేటలో అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని హైదారాబాద్‌కు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబులకు ఘన స్వాగతం లభించింది. శంషాబాద్ విమానాశ్రయం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకుడు ఇల్లెందుల రాజు, కంబ సురేష్, పాల్గొన్నారు.

బాలుడి కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

- ఆరు బృందాలుగా ఏర్పడి గాలింపు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అశోక్ కుమార్

నవతెలంగాణ-మెట్‌పల్లి

మెట్‌పల్లి పట్టణంలో మంగళవారం సాయంత్రం జరిగిన బాలుడి కిడ్నాప్ కేసును పోలీసులు 24 గంటలు గడవకముందే ఛేదించి బాలున్ని తల్లి తండ్రులకు అప్పగించారు. బుధవారం మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ అశోక్‌కుమార్ వివరాలను వెల్లడించారు. పట్టణంలోని దుబ్బవాడకు చెందిన లక్ష్మి, రాజులకు కూతురు రెండేళ్ల కుమారుడు ఉన్నారు. బుధవారం సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో అక్కతో కలిసి దుకాణానికి వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి పల్సర్ బైక్‌పై వచ్చి బాలికకు 20 రూపాయలు ఇచ్చి దుకాణంలో కొనుక్కొమ్మని చెప్పి బాలిక వెళ్ళగానే రెండేళ్ల బాలున్ని బైక్‌పై ఎక్కించుకొని పరార్ అయ్యాడు. ఈ విషయాన్నీ బాలిక తల్లికి చెప్పగా 100కి డయల్ చేయగా ఎస్ఐ. రాజు ఘటన స్థలంలో వివరాలు సేకరించి సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుడి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ చేసిన పోలీసులు డీఎస్పీ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో 6 బృందాలుగా ఏర్పడి కేసును దర్యాప్తు ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం బాలున్ని ఎక్కించుకొని ఓ వ్యక్తి వెంకట్‌రావ్‌పెట్ అర్బన్‌కాలనీ వద్ద ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు కిడ్నాపైన బాలున్ని గుర్తించి ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట్ గ్రామానికి చెందిన ఇస్లావత్ నాగేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. తక్కువ సమయంలో కేసు చెదనలో చురుగ్గా వ్యవహరించిన సీఐలు నిరంజన్‌రెడ్డి, సురేష్, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు చిరంజీవి అనిల్, రాజు, కిరణ్‌కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బందిని ఎస్పి అభినందించారు. నిందితుడు బాలున్ని రూ.1.5 లక్షలకు అమ్మలనే పథకం ప్రకారమే ఈ కిడ్నాప్ చేశాడని ఎస్పీ తెలిపారు. నిందితునికి ఇదివరకే నెర చరిత్ర ఉందని, విచారణ అనంతరం మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. బాలుడి కుటుంబానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ సోసైటీ సభ్యులు బాలునికి కావలసిన ఆట వస్తువులతో పాటు నిత్యావసర వస్తువులు అందించారు.



వివరాలు తెలుపుతున్న ఎస్పి అశోక్ కుమార్



నిత్యావసర వస్తువులు అందిస్తున్న ఎస్పీ



తల్లి ఒడిలోకి చేరిన బాలుడు

పోలీస్ సార్లు సల్లగా ఉండలే..

తన కొడుకును తనకు అప్పగించినందుకు బాలుడి తల్లి లక్ష్మి పోలీసులకు దండం పెట్టింది. పోలీస్ సార్లు సల్లంగ ఉండాలంది. రాత్రంతా తన కొడుకు కోసం ఎదురు చూశానని నిద్రకూడ పోలేదని, తన కొడుకును తనకు అప్పగించిన పోలీసు సార్లు సల్లగా ఉండాలని వేడుకుంది.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని ఆయా గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ఈయన వెంట మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు డీలర్ మల్లయ్య, కాటిపెల్లి ఆదిరెడ్డి ముద్దం శరత్‌గౌడ్, నరేష్‌రెడ్డి, బండి లింగస్వామి, ఆదిరెడ్డి డబ్బా రమేష్, గౌర్ నాగేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ ప్రారంభించినట్టు జిల్లా కో-ఆర్డినేటర్ చల్యాజి నాగేశ్వర్ రావు, సుడీ సెంటర్ ఏపె కో ఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు పిన్నం శెట్టి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషనులు ప్రారంభమైనట్టు తెలిపారు. బడి మధ్యలో మానేసిన వారికి, 10వ తరగతి ఫెయిల్ అయి 14 సంవత్సరాలు నిండిన వారు పదో తరగతి చదువుకునే అవకాశం కల్పించారు. 15 సంవత్సరాలు నిండి పదో తరగతి పూర్తి అయిన వారు, ఇంటర్ ఫెయిల్ అయినవారు. సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు కంప్యూటర్ వితరణ



కంప్యూటర్ న అందజేస్తున్న లింగాల గంగమ్మ

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన లింగాల గణేష్ తన తండ్రి నారాయణ జ్ఞాపకార్థం 20వేల రూపాల కంప్యూటర్‌ను తన తల్లి గంగమ్మ చేతుల మీదుగా బుధవారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ విద్యపై అవగాహన ఉండాలని ఉద్దేశంతో దీనిని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెడ గంగాధర్, వేముల రాజశేఖర్ గౌడ్, వెల్మల సురేందర్, అరెల్లి మినయ్య పాల్గొన్నారు.

కుక్కల దాడిలో పలువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



మండలంలోని డబ్బా గ్రామంలో పలువురిపై పిచ్చి కుక్కలు దాడి చేసి, తీవ్రంగా గాయపర్చాయి. డబ్బా గ్రామానికి చెందిన క్యాతం లక్ష్మి, పుప్పాల నిహాంత్‌లపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆరు బయట ఆడుకుంటున్న నిహాంత్‌పై కుక్క దాడి చేసింది. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువ కావడంతో వాటిని నియంత్రించాలని గ్రామస్తులు కోరు తున్నారు.

అస్వస్థతకు గురైన విద్యార్థులకు పరామర్శ



విద్యార్థులను పరామర్శిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

నవతెలంగాణ - మెట్‌పల్లి

గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల హాస్టల్‌లో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో తీవ్ర అస్వస్థతకు గురి అయి జగిత్యాల పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాలికలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ జడ్పీ చైర్మన్ దావా వసంతతో కలిసి పరామర్శించారు. వైద్యం అందుతున్న తీరును డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించి రాష్ట్రంలో ఎక్కడ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూస్తామని చెప్పిన రోజే విద్యార్థులు అస్వస్థతకు గురికావడం చూస్తుంటే నాయకుల చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు.

ఖాదీలో డైయింగ్ ప్రక్రియ ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న ఖాదీ బోర్డు చైర్మన్ విద్యాసాగర్ రావు

నవతెలంగాణ-మెట్‌పల్లి

పట్టణంలోని ఖాదీ భవనంలో ఖాదీ ఉత్పత్తులను రంగులు అద్దె కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పూజలు నిర్వహించి ప్రారంభించారు. నేటి నుంచి ఖాదీ ఆధ్వర్యంలో ఉత్పత్తి చేసిన వస్త్రాలకు మెట్‌పల్లి ఖాదీ లోన్ డైయింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదీ మేనేజర్,సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పశువుల లబ్ధిదారులకు శిక్షణ

నవతెలంగాణ-కథలాపూర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళలకు పాడిపశువులు, పెరట్లో కోళ్ల యూనిట్లపై శిక్షణ ఇచ్చినట్టు మండల పశు వైద్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలు యూనిట్ తీసుకున్నవారు కచ్చితంగా వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం నరహరి, పశు వైద్యాధికారి దివ్య సీసీలు తదితరులు పాల్గొన్నారు.

తుర్తివాసికి ఎల్‌వోసీ మంజూరు

నవతెలంగాణ-కథలాపూర్

మండలంలోని తుర్తి గ్రామానికి చెందిన జపనడిపి మల్లేశం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం డబ్బులు అవసరం కాగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం రూ. 1,25,000లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించారు.

పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ.?

రిజిస్ట్రేషన్ కోసం రూ.30 వేలు డిమాండ్.?

నవతెలంగాణ-డెస్క్

రాయికల్ మండలంలోని కైరీ గూడెం గ్రామానికి చెందిన చీపెల్లి బీమారెడ్డి ఓ వ్యక్తి నుంచి కొనుగోలు చేసిన పట్టా భూమిని నాలా కన్వర్షన్ చేసి ఇంటి నెంబర్ కేటాయించి రిజిస్ట్రేషన్ చేపించేందుకు గ్రామ పంచాయతీ కార్యదర్శికి రూ. 30వేలు లంచం ఇచ్చానని ఆరోపిస్తూ బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేసి ఎంపీడీవో బి .చిరంజీవికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బీమారెడ్డి మాట్లాడుతూ.. పట్టా భూమిని నాలా మార్పిడి చేసి, మిగులు భూమినితన పేరున రిజిస్ట్రేషన్ చేయడానికి డబ్బులు తీసుకుని కేవలం అసెస్ మెంట్ పేపరు ఇచ్చి, తాను ఇచ్చిన డబ్బుల మందం పని అయిపోయిందని పంచాయతీ కార్యదర్శి తెలపడంతో మోసపోయినట్లు తెల్సుకుని పంచాయతీ కార్యదర్శి నుండి డబ్బులు ఇప్పించాలని కోరుతూ ఎంపీడీవోకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా ఇంటి అనుమతి కోసం సంవత్సరం క్రితం పంచాయతీ కార్యదర్శికి డబ్బులు ఇచ్చినట్లు బాధితుడు తెలిపారని, సంబంధిత పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేస్తున్నామని, సమగ్ర విచారణ కోసం ఎంపీఓకు ఆదేశాలు ఇచ్చామని, విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ తెలిపారు.



ఎంపిడిఓ కార్యాలయం ఎదుట గ్రామస్తుల బైఠాయింపు

అభివృద్ధి పనుల కోసం ఎంపీకి వినతి

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం



మండలంలోని వేములకుర్తి శివారులో గల గోదావరిపై 1959లో నిర్మించిన గంగనాల ఆయకట్టు కాలువకు ప్రత్యేక తూమ్‌ను ఏర్పాటు చేసి సాగునీరందించాలని స్థానిక బీజేపీ నాయకులు నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గంగనాల ఆయకట్టు ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి, యామపుర్, ఫకిర్‌కొండాపుర్, మల్లాపూర్ మండలం లోని నడికుట, మొగిలిపేట్, ఓబులపపూర్, సంగెం శ్రీరాంపుర్, దాంరాజ్‌పెల్లి, వాల్గోండ గ్రామాల్లో 3 వేల ఎకరాలకు సాగునీరందు తుందన్నారు. ఎగువన నిర్మల్ జిల్లా పోన్‌కల్-జగిత్యాల జిల్లా ములరాంపుర్ గ్రామల మధ్య 55 గేట్లతో సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణంతో గంగనాలకు నీరు రావడం లేదని ఎంపీకి వివరించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రత్యేక తూమ్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నాయకులు కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్, అరె రమేష్, పోన్నం గణేష్, సున్నం రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన

నవతెలంగాణ-డెస్క్

గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఆకుల శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆహారం, ఆరోగ్య విద్య పట్ల అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ లేకుండా చూడాలన్నారు. జ్వరం, వాంతులు, విరేచనాలు అయినప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేసుకొని మందులు తీసుకోవాలని సూచించారు. ఆర్బీఎస్కే టీం వచ్చినప్పుడు హెచ్బీ పరీక్ష చేసుకొని రక్తహీనత గల విద్యార్థులు ఐరన్ మాత్రలు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లవకుమార్, సూపర్వైజర్ నరేందర్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ 18 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ ముని గాలరాజేందర్, తహసీల్దార్ నవీన్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మునిగాల సుధాకర్, పెరుమండ్ల గంగయ్య, మునిగాల చందు, ఎడవల్లి జనార్ధన్, వల్లాల కృష్ణ, హరి, కట్టె కోల లక్ష్మణ్, దామర విద్యాసాగర్‌రెడ్డి, రాపేల్లి ఐలయ్య, కనుమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సిర్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో వాటర్ ప్యూరిఫైడ్ ప్రారంభం



ప్రారంభిస్తున్న నర్సింగ్ రావు

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి స్వంత నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ ప్యూరిఫైడ్ మిషన్‌ను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల దాహం తీర్చేందుకు ప్యూరిఫైడ్ ఏర్పాటు చేసిన నల్ల బాపురెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్ల అధ్యక్షుడు ఎలాల్ల జెలపతిరెడ్డి, ఆకుల లింగారెడ్డి ఎంపీపీ రాజన్న, పాఠశాల ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున, పెంట శ్రీనివాస్, కోట సత్యం, గడ్డం శ్రీధర్, ఏనుగు మాధవరెడ్డి, కొత్తూరి సంతోష్, కొగురి నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిర్పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



పరీక్షిస్తున్న వైద్యురాలు

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని సిరిపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు మండల వైద్యాధికారిని వాహిని బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 54 మందిని పరీక్షించి జ్వరం ఉన్నవాళ్ల రక్త నమూనాలను సేకరించినట్టు తెలిపారు. అనంతరం డెంగ్యూ పాజిటివ్ ఉన్న ఇండ్లను పరిశీలించి మాట్లాడారు.. ఇంటి చుట్టు పక్కలలో నిల్వ ఉన్న నీటిని పాత్రలను తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ రామ్మోహన్, హెచ్ఈఓ వేణురావు, సూపర్‌వైజర్ ప్రభావతి, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, ఏఎన్ఎం రబియా, అంగన్‌వాడీ, ఆశాలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్ అందజేత



టై బెల్టు ఐడి కార్డులు అందజేస్తున్న వెంకట్

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

మండలంలోని వర్షకొండ గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 200 మందికి ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పొనకంటి వెంకట్ టై, బెల్ట్, ఐడి కార్డులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్, ప్రైమరీస్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఆవుల లావణ్య, మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ మీరా గంగాధర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు..

మా భూమిని మాకు ఇప్పించాలి..

15ఏండ్లుగా సాగు చేస్తున్న భూమిలో మొక్కలు పీకేసారని దంపతుల ఆందోళన



నవతెలంగాణ - కొనరావుపేట : 15ఏళ్లుగా సాగులో ఉన్న తమ భూమిలో అటవీ అధికారులు పత్తిపంటను, చెట్లను తొలగించారని కొనరావుపేటకు చెందిన నిరుపేద దంపతులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం.. కొనరావుపేట మండల కేంద్రానికి దండుగుల పోశవ్వ - కనుకయ్య దంపతులకు సర్వే నెంబర్ 367లో 3ఎకరాల భూమిలో 15ఏండ్ల నుంచి సాగులో ఉంటున్నారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 2010లో పట్టా ఇచ్చారు. అప్పటి నుంచి భూమిలో పత్తి, ఇతర పంటలు సాగు చేసుకుంటున్నారు. మంగళవారం వచ్చిన అటవీ అధికారులు ఈ భూమి అటవీశాఖకు చెందినందని, భూమి తమదేనంటూ అందులో ఉన్న పత్తిమొక్కలను, 'ఇతర చెట్లను ధ్వంసం చేశారు. దీంతో బాధితులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ భూమి తప్ప తమకు వేరే ఆధారంలేదని, మా భూమిని తమకు ఇప్పించాలని కోరారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో జన జాగరణ



జన జాగరణలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బుధవారం రాత్రి జన జాగరణను కొనసాగించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూశం రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, సిఐటియు జిల్లా నాయకులు సూరం పద్మ సిరిమల సత్యం, నక్క దేవదాస్, కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, ఒగ్గు గణేష్ సబ్బని చంద్రకాంత్, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షలతోనే సమాజంలో మార్పు

- జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదు
- మూడు కేసులలో ముగ్గురికి శిక్షలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



నవతెలంగాణ - సిరిసిల్ల

నేరాలకు పాల్పడిన వారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ హత్య కేసులో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డికి జీవిత ఖైదు, రూ.5వేల జరిమాన,బారాజు నరసింహారెడ్డికి 07సంవత్సరాల జైలు శిక్ష, రూ.3వేల జరిమాన విధిస్తూ సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత బుధవారం తీర్పు వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డి, నరసింహా రెడ్డి, ఎమిరెడ్డి రాంరెడ్డి, కనక రెడ్డి, లచ్చిరెడ్డిలు చాలా కాలంగా భూమి తగాదాలు ఉన్నందున ఈ క్రమంలో భారాజు మల్లారెడ్డి, నరసింహారెడ్డి ఇద్దరు కలసి 25 మే 2015న ఏమిరెడ్డి రాంరెడ్డి అతని కుమారులు కనకరెడ్డి, లచ్చిరెడ్డిలపై దాడి చేశాడు. రాంరెడ్డి స్పృహ కోల్పోగా, కనకారెడ్డి, లచ్చిరెడ్డీలకు గాయాలు కాగా వారిని అక్కడ ఉన్నవారు వెంటనే వారిని కరీంనగర్ హాస్పిటల్‌లో చికిత్స చేయించారు. రాంరెడ్డి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకెళ్లాలి అని సూచించడంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్య లో రాంరెడ్డి చనిపోయాడు. వేములవాడ పోలీసులు కేసు నమోదు చేసి బారాజు మల్లారెడ్డి, నరసింహారెడ్డిని రిమాండ్‌కు తరలించారు. అప్పటి సీఐ శ్రీనివాస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సింగరావు వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు నరేందర్, రమేష్‌లు కోర్టులో 17మంది సాక్షులను ప్రవేశపెట్టగా పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితులు బారాజు మల్లారెడ్డికి జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా, బారాజు నరసింహారెడ్డికి 07సంవత్సరాల జైలు శిక్ష, రూ.3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. అలాగే కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యాయత్నం కేసులో గంగుల రమేష్ అనే నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష రూ.1100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్ కోర్టు జడ్జి రాధిక జైస్వాల్ తీర్పు వెల్లడించినట్లు ఎస్పి తెలిపారు. కొనరావుపేట్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గంగుల రమేష్ 2018 సంవత్సరంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనిలో భాగంగా టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసేవాడు. రెండు నెలలు పనిచేసిన తర్వాత అ వ్యక్తి ప్రవర్తన బాగాలేక ప్రాజెక్టు పనులకు చెడ్డ పేరు వస్తుందని ఉద్దేశంతో అతని విధులనుండి తొలగించారు. ఆ విషయాన్ని గంగుల రమేష్ మనసులో పెట్టుకొని ప్రాజెక్టు మెనేజర్ చేకూరి కృష్ణంరాజును చంపాలని ఉద్దేశంతో తన వద్ద ఉన్న స్కూల్ డ్రైవర్‌తో దాడి చేయగా కొనరావుపేట్ పోలీస్ స్టేషన్‌లో ప్రాజెక్టు మెనేజర్ చేకూరి కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ పర్శరములు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీప్రసాద్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీంద్ర నాయుడు, హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, కోర్టు కానిస్టేబుల్ లతీఫ్‌ల ఆధ్వర్యంలో 10మంది సాక్షులను ప్రవేశపెట్టగా పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రోజు కావడంతో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష రూ.1100 జరిమానా విధిస్తున్నట్లు న్యాయమూర్తి తీర్పు చెప్పినట్లు ఎస్పీ పేర్కొన్నారు. అలాగే భార్య పై కిరోసిన్ పోసి హత్యా ప్రయత్నం చేసిన కేసులో నిందుతునికి ఒక సంవత్సరం జైలు శిక్ష తోపాటు రూ.100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి రాధిక జైశ్వాల్ బుధవారం తీర్పు వెల్లడించారని ఎస్పీ వివరించారు.

సిరిసిల్ల పట్టణం చంద్రంపేటకి చెందిన కావాలి రాజు అనే వ్యక్తి తన భార్య కావలి లక్ష్మి కి పిల్లలు కావటం లేదని తరచూ తాగి వచ్చి తనని మానసికంగా, శారీరకంగా హింసించేవాడు. 26 మే 2019న తన భార్య ను చంపుతా అని తన పై గ్యాస్ నూనె పోయగా లక్ష్మి తానే అగ్గిపెట్టె తో అంటించుకోగా వెంటనే భర్త నీళ్ళు చల్లి హాస్పిటల్‌కు తీసుకువెళ్ళాడు. ఈ ఘటనపై సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కావాలి రాజుపై కేసు నమోదు చేసి అప్పటి ఎస్.ఐ శ్రీనివాస రావు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు ప్రాసిక్యూషన్ తరపున పి.పి లక్ష్మి ప్రసాద్ వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి రాధిక జైశ్వాల్ నిందుతుడు కావలి రాజుకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.100 జరిమానా విధించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పై మూడు కేసులో నిందితులకి శిక్ష పడటంలో కృషి చేసిన పీపీ లు వేముల లక్ష్మి ప్రసాద్ ,నర్సింగరావులను, సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్ర నాయుడు, కోర్ట్ కానిస్టేబుల్‌లు రమేష్, మహేందర్, లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ నరేందర్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజా సంక్షేమంగా ప్రభుత్వం పని చేస్తుంది



నవతెలంగాణ - చందుర్తి

ప్రజా సంక్షేమంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్,గొట్టే ప్రభాకర్,చింత పంటి రామస్వామి,బందారు శేఖర్ ఉన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి



నవతెలంగాణ - చందుర్తి

యువత స్వయం ఉపాధితో ఎదగాలని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన ఛార్జింగ్ టూ వీలర్ షో రూంను ఆయన సతీమణి దీపతో కలసి ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ కృష్ణసిరి కొండ శ్రీనివాస్, పెరుక గంగరాజు నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాసులు



నవతెలంగాణ - చందుర్తి

మండలంలోని మర్రిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామానికి చెందిన దూది శ్రీనివాస రెడ్డి ఉచిత బస్ పాసులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

ఫలించిన న్యాయవాదుల దీక్షలు



నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని న్యాయవాదులు పోలీసుల తీరు సరిగా లేదని 14రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తుండగా పోలీసులు పలు డిమాండ్లను అంగీకరించడంతో బుధవారం న్యాయవాదులు నిరాహార దీక్షలను విరమించారు. అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీల ఆధ్వర్యంలో న్యాయవాదులతో కోర్ట్ ఆవరణలో చర్చలు జరగగా న్యాయవాదులు పెట్టిన డిమాండ్లను పోలీసులు అంగీకరించడంతోనే దీక్షలు విరమించామని న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం నుంచి విధులకు హాజరు కావడానికి సిరిసిల్ల వేములవాడ న్యాయవాద సంఘాల అధ్యక్షులు సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు. సిరిసిల్ల, వేములవాడ అధ్యక్షులు దోర్నాల సంజీవరెడ్డి, గుడిసె సదానందం మాట్లాడుతూ 14 రోజులుగా కక్షిదారులు, ప్రజలు ఏవైతే ఇబ్బందులకు గురవుతున్నారో వాటి గురించి న్యాయవాదులు పోలీస్ అధికారులతో మాట్లాడి విజయం సాధించారని పేర్కొన్నారు. నిరాహార దీక్షలో సీనియర్ న్యాయవాదులు భాస్కర్ రెడ్డి,వసంతం,రవీందర్ రావు,నాగుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శులు తంగళ్ళపల్లి వెంకటి,రజనీకాంత్ సీనియర్,జూనియర్ న్యాయవాదులు ఉన్నారు.

శాత్రాజ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ఫ్యూరిఫైర్ ఏర్పాటు




నవతెలంగాణ - వేములవాడ రూరల్

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మి నారాయణ రూ.25వేల విలువ చేసే వాటర్ ఫ్యూరీఫైర్‌ను తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయించాడు. ఈ ఫ్యూరిఫైర్ ను బుధవారం డీసీసీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సలీం చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో వాటర్ ఫ్యూరీఫైర్ ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని, దీనికి సహకరించిన లక్ష్మి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, తిరుపతి, అంజయ్య, రాజేశం, రాజేందర్ లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన జ్యోతి, రాజయ్య, కిరణ్ కుమార్, సదయ్య, సత్య నారాయణ, మల్లేశం, మురళీకృష్ణ, మాధవి లత పాల్గొన్నారు.

అధ్యాపక వృత్తిలో బదిలీలు సహజం

నాఫ్స్‌కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



నవతెలంగాణ - గంభీరావుపేట : అధ్యాపక వృత్తిలో బదిలీలు సహజమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బదిలీపై వెళ్లుతున్న అధ్యాపకులు పిట్ల దాసు,శ్రీవల్లి , బదిలీపై వచ్చిన అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్‌లను నాఫ్స్‌కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతోపాటు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాఫ్స్ కబ్ చైర్మన్ రవీందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచడంలో, కాలేజీ అభివృద్ధిలో, మౌలిక వసతుల కల్పన,కళాశాలకు న్యాక్ బి" ప్లస్ గ్రేడ్ రావడంలో కృషిచేసిన దాసు సేవలను అభినందించారు. అనంతరం కళాశాలలో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర బృందం,ఆల్మని కమిటీ మెంబర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విరాళాలతో వైకుంఠ రథం



నవతెలంగాణ - చందుర్తి : మండలంలోని రామన్న పేటకు చెందిన గ్రామస్తుల సహకారంతో పేద వారు చనిపోతే తీసుకెళ్లడానికి వైకుంఠ రథంను విరాళాలతో గ్రామానికి తీసుకువచ్చి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య, సహకార సంఘం డైరెక్టర్ రమేష్, నాయకులు దేవస్వామి ఉన్నారు.

విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి
- డాక్టర్లు వైద్యం బాగానే చేస్తున్నారా?
- వేములవాడ ప్రాంతీయ ఆస్పత్రి తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వైద్యం పొందుతున్న వారితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్..

నవతెలంగాణ- వేములవాడ

ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి..? డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగానే చేస్తున్నారా? అంటూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా వైద్య చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. బుధవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసీయూ, ఎం.ఐ.సీ.యూ. విభాగాలను పరిశీలించి, ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డా.పెంచలయ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపి వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఆసుపత్రికి వచ్చిన ఎన్ని రోజులు అవుతుంది అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీ.ఈ.ఐ.సీ విభాగాలను తనిఖీ చేశారు. ఉత్తమ వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోరారు. తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, పర్యవేక్షకులు డా.పెంచలయ్య ఆర్ఎంఓ డా. సంతోష్ చారీ, డా.దీప్తి, డా.అనిల్, తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీలుగా కొనసాగించాలి

- విలీన గ్రామాల ఐక్య వేదిక సభ్యుల డిమాండ్
- రగుడు వార్డు కార్యాలయం ఎదుట బైఠాయింపు



వార్డు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల మున్సిపల్ విలీనమైన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగానే కొనసాగించాలని విలీన గ్రామాల ఐక్య వేదిక సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడు గ్రామం లోని వార్డు కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తారు. ఈ సందర్భంగా విలీన గ్రామాల ఐక్య వేదిక సభ్యుడు వంగ అనిల్ కుమార్, సలంద్రీ బాలరాజ్ మాట్లాడుతూ మున్సిపల్లో విలీన మైతే అభివృద్ధి చేస్తామని చెప్పిన అధికారులు, నాయకులు ఇప్పుడు తమ సమస్యలు పట్టించుకో వడం లేదన్నారు. ఉపాధిహామీ పనులకు దూరమై, పన్నులు పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాజీ మంత్రి కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి విలీనమైన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మారుస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. ఇప్పటికైనా విలీన గ్రామాలను తిరిగి గ్రామపంచాయతీలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏడు గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో విలీన గ్రామాల ఐక్యవేద సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



నవతెలంగాణ - వేములవాడ

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లతో కలిసి నూతన దుస్తులను పంపిణీ చేశారు. వేములవాడ మున్సిపల్ కు జాతీయస్థాయి అవార్డు అందుకోవడం వారి సేవలకు నిదర్శనం అన్నారు. కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసారని గుర్తు చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుండి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి ని కలిసిన ప్రభుత్వ విప్..



నవతెలంగాణ - వేములవాడ : విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, ఐటీశాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం కలిసి సత్కరించి, ఫ్లవర్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థికాభివృద్ధి, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పన మార్గంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేదలకు ఆసరా సీఎం సహాయ నిధి

నవతెలంగాణ - కొనరావుపేట : పేదలకు ఆసరాగా సీఎం సహాయ నిధి ఉంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ అన్నారు కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన కటకం సుదర్శన్ రూ.28500, తాళ్లపల్లి వెంకటేష్ లకు రూ.10500 విలువగల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లంబరాజు, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, శోభన్ బాబు, దుర్గం చిరంజీవి, బంటు రాజేందర్ ,అజుద్దీన్ ,బర్మ మల్లేశం, శీను, అంజయ్య, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిర, హరిదాస్‌నగర్, వెంకటాపూర్, అల్మాస్‌పూర్ గ్రామాలలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ 75వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య తెలిపారు. దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కింద పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని, పేద ప్రజలదరికి పథకం ద్వారా సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, జిల్లా కార్యదర్శి లింగంగౌడ్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సాహెబ్, ఉమ్మడి మండలాల యాదవ సంఘ అధ్యక్షులు మేండె శ్రీనివాస్ యాదవ్, నాయకులు గుండాటి రాంరెడ్డి, చెన్ని బాబు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేష్, వంగ మల్లారెడ్డి, గంగయ్య, పర్శరాములు, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, దేవయ్య శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి..



నవతెలంగాణ - కొనరావుపేట : ఆస్పత్రి వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిషనల్ కలెక్టర్ కీమ్యా నాయక్ రోగులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆయన తనిఖీచేసి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ వేణుమాధవ్ ను అడిగారు ఆస్పత్రి ప్రహరీ గోడ లేదని అంబులెన్స్ సౌకర్యం కూడా కల్పించాలని సిబ్బంది అడిషనల్ కలెక్టర్ ను కోరారు. తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, డీపీవో ఉమాదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ దివ్య, తహసీల్దార్ విజయ ప్రకాషరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫ్యూరిఫయర్ వితరణ

నవతెలంగాణ - గంభీరావుపేట:

మండలపరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలోగల ప్రాథమిక పాఠశాలకు సోమారపు మధు, కంటంరాజు,అల్లాడి రాజు లు కలిసి ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా సోమారపు మధు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకే 15వేల విలువ గల ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జక్కుల యశు పాలు,అజయ్,సతీష్ కిరణ్, శిరిష, యూత్ సభ్యులు సాగర్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - చందుర్తి

మండల కేంద్రానికి చెందిన గొల్లపెల్లి గణేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. పేదరికంలో ఉన్న గణేష్ చికిత్స చేయుంచుకోవడం కోసం ఆర్థిక స్థోమత లేకపోవడంతో గ్రామానికి చెందిన కొందరు స్నేహితులు కలసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా దాతలు రూ.లక్ష వరకు సహాయం చేశారు.దీంతో బుధవారం ఆ నగదును మహమ్మద్ అజీమ్,కత్తి తిరుపతి అందజేశారు.

చదువు కోసం రూ.22వేలు ఆర్థికసాయం



నవతెలంగాణ - వేములవాడ

వేములవాడ పట్టణానికి చెందిన ఆలంపల్లి శ్రీనివాస్ కుమార్తె దివిత ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబము. విద్యార్థిని చదువుకు డబ్బులు లేక తల్లితండ్రులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ.22వేలు ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనస్సు చాటుకున్నారు. ఆర్థిక సహాయం చేసిన మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

జీఎంను కలిసిన డబ్ల్యూపీఎస్,జీఏ సభ్యులు



నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1 నూతన జీఎంగా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన డి.లలిత్ కుమార్‌ను ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్, గేమ్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం జీఎం కార్యాలయంలోని జీఎం ఛాంబర్‌లో మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జీఎంగా బాధ్యతలు స్వీకరించిన డి.లలిత్ కుమార్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కో ఆర్డినేటర్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, శ్రావణ్ కుమార్, వీరారెడ్డి, సంతోష్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబనతో మహిళలు కుటుంబ పోషకులుగా ఎదగాలి

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మిల్క్ పార్లర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పార్లర్ నిర్వాహకురాలు

నవతెలంగాణ-ముత్తారం:
ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని ఆర్థిక స్వావలంబనతో మహిళలు కుటుంబ పోషకులుగా ఎదగాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. ముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా మైదంబండ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అడవీ శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవీ శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహారీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా అడవీ శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థులకు కలెక్టర్ టీ షర్ట్‌లు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి, వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు, ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరామహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణంతో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిల వాలని అయన సూచించారు.

సాండ్ టాక్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి
ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన సాండ్ టాక్స్‌ను ఇసుక అవసరమున్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ముత్తారం మండల పర్యటనలో భాగంగా ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాండ్ టాక్స్ ద్వారా వినియోగదారులు ఇసుకను ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుంటే ఒక రోజులోపే ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి.కిరణ్, పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రీమంతాలు, అన్నప్రాసన



చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ హాజరై గర్భిణులకు శ్రీమంతాలు చేశారు. చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయ, షమీం, శారద, ఆయాలు సరోజన, రమ, ఆశా వర్కర్ సృజన, డివిజన్ మహిళలున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి వినతి

నవతెలంగాణ-గోదావరిఖని:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, అఖిల భారత కోల్‌పెన్షన్ అసోసియేషన్ నాయకులు కరీంనగర్‌లో బుధవారం కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. కోల్‌ఇండియా సింగరేణి రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ పెంచాలని, గత 26 సంవత్సరాలు పెన్షన్ పెంపుదల లేకపోవడం వల్ల చాలా దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నామని నాయకులు గాలిపల్లి శంకరయ్య, కాండూరి శ్రీనివాసాచారి, దేవరకొండ రవీందర్, వి.సంపత్ కుమార్‌రావులు ఈ వినతి ద్వారా విన్నవించారు.దీనికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తప్పక పెన్షన్ పెంచేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

డీజీఎం ఎస్టేట్‌ను కలిసిన అధికారులు



డీజీఎం ఎస్టేట్‌ను సన్మానిస్తున్న ఎస్టేట్ అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీజీఎం ఎస్టేట్ ఆర్.కుమార స్వామిని ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ అధికారులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్టేట్ మేనేజర్ సాంబశివ రావు, జూనియర్ అసిస్టెంట్ అనిత,సుమన్, రాజేందర్ ఉన్నారు.

ఈద్గాలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జామ మజీద్ వారి ఆధ్వర్యంలో చందపల్లి రోడ్డులోని ఈద్గాలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మేము కూడా పాల్గొంటామని ముందుకు వచ్చిన జామ మజీద్ పెద్దలకు వారి బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో దాదాపుగా రెండు లక్షలపైగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ కౌన్సిలర్ షాహిదా సబీర్ ఖాన్, మేనేజర్ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ పాల్గొన్నారు.

కన్నాల విద్యార్థులకు టీషర్ట్స్,డ్రమ్స్ పంపిణీ



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

నవతెలంగాణ-మంథని
మంథని మండలం కన్నాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్, డ్రమ్స్ ను మంథని మున్సిపల్ చైర్మన్ పెంట్రి రమా-సురేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు నలమాసు హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమా-సురేష్ రెడ్డి పాల్గొని హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆమె ఆకాంక్షించారు. 60 మంది విద్యార్థులకు స్కూల్ పేరుతో ప్రింట్ అయిన టీషర్ట్స్ కావాటి భూమయ్య కూతురు బోయిని స్వరూప-సమ్మయ్య(సింగపూర్) డొనేట్ చేశారు. సుమంత్‌రెడ్డి, శ్రీనివాస్, సతీష్‌లు విద్యార్థులకు డ్రమ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోయిల రాజయ్య,పాఠశాల హెడ్మాస్టర్ మధు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ సదస్సును విజయవంతం చేయండి



నవతెలంగాణ-మంథని
20న పెద్దపల్లి ఎంపీ గార్డెన్‌లో నిర్వహించే బీసీ సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు బత్తుల సత్యనారాయణ కోరారు. బుధవారం మంతినిలోని మహాత్మా జ్యోతిభాపూలే విగ్రహం వద్ద బీసీ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా సమగ్ర కులగణన జరపాలన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, బత్తుల సత్యనారాయణ, పోతారవేణి క్రాంతి,పుట్ట రామన్న, పుప్పాల తిరుపతి, కండె రమేష్, పాల్గొన్నారు.

ఎస్‌టీపీలో ఇండ్లు కోల్పోయిన వారికి తక్షణమే స్థలాలు చూపించాలి

- బాధితులకు సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ అండగా ఉంటుంది : సీపీఐ (ఎం) నాయకులు



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎస్‌టీపీలో ఇండ్లు కోల్పోయిన వారికి తక్షణమే స్థలాలు చూపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఏ.మహేశ్వరి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరి ఖనిలోని మల్లు స్వరాజ్యం కాలనీలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత రెండు సంవత్సరాల క్రితం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన భూ పోరాటంలో భాగంగా 320 మంది నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని, ఈ క్రమంలో ఎండనక వాననక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఇక్కడే నివాసం ఉన్నారని అన్నారు. వారు అక్కడ ఉన్న పెద్ద పెద్ద తుమ్మ చెట్లను తొలగించడానికి భూమి చదును చేయడానికి రెండు బోర్లు వేయించుకొని నీళ్ల సదుపాయాన్ని కల్పించుకున్నారని, అదేవిధంగా మట్టితో రోడ్లు వేయించుకున్నారని, కరెంటు తీసుకున్నారని, వీటన్నింటికీ అక్కడ నివాసం ఉన్న ప్రజలందరూ తలా కొంత డబ్బులు వేసుకొనిపై సౌకర్యాలు కల్పించుకున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ ఎస్‌టీపీ నిర్మాణం చేయడానికి స్థలసేకరణ చేయగా అక్కడ 123 మంది పేదలు వేసుకున్న ఇండ్లు తొలగించాల్సి వస్తుందని, అందుకు సహకరించాలని, ఇండ్లు కోల్పోతున్న వారికి అక్కడే స్థలం చూపించి ఇల్లు కట్టుకోవడానికి సహకరిస్తామని, ప్రభుత్వ పథకాలు అమలు చేయిస్తామని మున్సిపల్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వానికి హామీ ఇచ్చి తొలగించడానికి సహకరించాలని కోరడం జరిగిందని, అందుకు సీపీఐ(ఎం) పార్టీ నాయకత్వం, ఇల్లు కోల్పోతున్న వారందరూ ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై పూర్తి నమ్మకంతో విశ్వాసంతో ఇండ్ల తొలగింపుజరిగిందని, అంతేకానీ కొంతమంది పనికట్టుకొని సీపీఐ(ఎం) నాయకత్వంపైన అవాకులు, చెవాకులు పేలుతున్నారని, నిజా నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరైన కాదని అన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు క్రాంతి, మహేందర్, భాగ్య, అనూష, భాస్కర్, భవానిలున్నారు.

నగరపాలక పారిశుధ్య వాహనాలకు చాలీచాలని డీజిల్ : మద్దెల దినేష్, ఏంఏ.గౌస్

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య విభాగం అంటేనే రోజు రోజు అవినీతికి నిలయంగా మారుతుందని, ఏదో ఒక కుంభకోణం చేయడంలో అధికారులకు నిద్ర పట్టదని అనే పేరు ఉందని, రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలోని వాహనాలకు చాలీచాలని డీజిల్ పోస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్



ఏం.ఏ గౌస్ ఆరోపించారు. మంగళవారం రోజున రోజు లాగానే పారిశుధ్య విభాగంలోని వాహనాలు, ట్రాక్టర్లు తమ విధుల్లోకి ఎప్పటిలాగానే వెళ్ళడం జరిగిందన్నారు. అయితే ఒక ట్రాక్టర్ తమ విధులు ముగించుకొని జీఎం ఆఫీస్ మూలమీదికి రాగానే డీజిల్ అయిపోయి అటు ట్రాక్టర్ నడిరోడ్డుపైన ఆగిపోవడం దురదృష్టకరమన్నారు. అక్కడ సంబంధించిన వారిని అడిగితే డీజిల్ అయిపోయిందని సమాచారం ఇవ్వడం జరిగిందని, సంబంధిం చిన ట్రాక్టర్ డ్రైవర్ డీజిల్ తెచ్చుకోనికి కాజిపల్లికి వెళ్లారని సమాచారం అందిందన్నారు. వారానికి 35 లీటర్లు డీజిల్, రోజుకు 7 లీటర్ల డీజిల్ పోస్తే కాని ట్రాక్టర్లకు సరిపోయే పరిస్థితి లేదని పేర్కొన్నారు.

అడవీ శ్రీరాంపూర్‌కు బస్సు పునరుద్ధరణ

నవతెలంగాణ-ముత్తారం:
గోదావరిఖని నుంచి ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్‌కు గతంలో నడిచిన గోదావరిఖని డిపో ఆర్టీసీ బస్సు గత కొన్ని రోజుల నుంచి అనివార్య కారణాల వల్ల నిలిచిపోయింది. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలపై అడవీ శ్రీరాంపూర్ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ దృష్టికి తీసుకు రాగా, సమస్యను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి వారు తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి గతంలో



లాగానే గోదావరిఖని డిపో ఆర్టీసీ బస్సును అడవీ శ్రీరాంపూర్‌కు నడిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి యథావిధిగా గతంలో లాగానే బస్సు ఆయా సమయాల్లో నడుస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ అన్నారు.

జాతీయ రహదారి భూసేకరణ పూర్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్

నవతెలంగాణ-మంథని
వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ మంథని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన, భూసేకరణ, పెండింగ్ ధరణి సమస్యలు, వివిధ



సర్టిఫికెట్ల జారీ మొదలగు అంశాలపై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్ తో కలిసి రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మంథని మండలం లో వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని మండల తహసీల్దార్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

జనావాసాల మధ్యనున్న కోళ్ల ఫారంను తరలించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన కాసర్లగడ్డ వాసులు



నవతెలంగాణ-ముత్తారం:
జనావాసాల మధ్యనున్న కోళ్ల ఫారంను ఇక్కడి నుంచి తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ముత్తారం మండలం కాసర్లగడ్డకు వాసులు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ముత్తారం మండలం పర్యటనకు వచ్చిన కలెక్టర్‌ను కాసర్లగడ్డ వాసులు కలిసి జనావాసాల మధ్యనున్న కోళ్ల ఫారంతో ఎదురవుతున్న ఇబ్బందులను కలెక్టర్‌కు విన్నవించారు. కోళ్ల ఫారం మూలంగా విపరీతంగా ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయని, దీంతో రోగాల పాలవుతున్నామని, కోళ్ల ఫారం నుంచి వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్‌కు వారి గోడు వెళ్లబోసుకున్నారు.

హర్యానా జాతీయ కరాటే పోటీల్లో

మంథని సిటోరియు కరాటే విద్యార్థులు

నవతెలంగాణ-మంథని
జులై 14న కరీంనగర్‌లో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జాతీయస్థాయి ఎంపిక పోటీల్లో నిలబడనున్నారు. హర్యానాలో జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు మంథని సిటోరియు కరాటే ఇన్స్ట్రక్టర్ కావాటి సమ్మయ్య ఆధ్వర్యంలో, విద్యార్థులు ఎంపికయ్యారు.



మహిళల భద్రత కోసమే షీటీమ్స్

షీ టీమ్స్ ఇన్‌చార్జీ ఏఎస్ఐ మల్లన్న



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్
మహిళల భద్రత కోసమే షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీటీమ్స్ ఇన్‌చార్జీ ఏఎస్ఐ మల్లన్న అన్నారు. పెద్దపల్లి రంగంపల్లిలోని మహాత్మా జ్యోతిబాపులే కళాశాలలో విద్యార్థులకు భద్రత ఆన్‌లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాల్లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందన్నారు ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత, సురేష్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.